ఆంధ్రసచిత్రవారపత్రిక



14-3-75
60 పైసలు





శివ శయనం

మహాశివరాత్రికి ఉత్సవాలు జరిగే

పల్లికొండేశ్వరాలయం ప్రశస్తి

విష్ణువుకు తెలిసింది శేషశయన సంప్రదాయమేకాని, శివశయన సంప్రదాయం ఉన్నట్టు తెలియదు. సురుటుపల్లెలో పల్లికొండేశ్వరాలయం వున్నది. శివశయనాన్ని అరవంలో పల్లికొండేశ్వరస్వామి అంటారు. సురుటుపల్లె మద్రాసు—తిరుపతి బస్సు మార్గంలో మద్రాసు నుండ 45 కిలోమీటర్ల దూరంలో ఊతుకోట దగ్గర వున్నది.

మధురకు 'ఆలవాయి క్షేత్ర' మని పేరు. సురుటుపల్లెకు ''హాలాహల క్షేత్ర'' మని పేరు. దీన్నే 'కాలకూటాసన క్షేత్ర' మని కూడా స్కంధ పురాణంలో ప్రస్తావించబడి వున్నది. మధురలోని ఈశ్వరునికి కళ్యాణ సుందరేశ్వరుడనీ, ఇక్కడ శివునికి పల్లికొండేశ్వరుడనీ పేర్లు. సాధారణంగా శివునికి అమ్మవారు వామపార్శ్వంలో వుండడం పరిపాటి. మధురలోనూ, ఇక్కడా అమ్మవారు దక్షిణ పార్శ్వంలో వున్నది. ఇది కళ్యాణ క్షేత్రాల ప్రత్యేకత.

హాలాహల భక్షణానంతరం శివుడు ఈ సురుటు పల్లెలో విశ్రాంతి తీసుకున్నాడనీ, సురలు ఆయన కటాక్షంకోసం వేచియుండగా, మహాశివరాత్రినాడు కళ్లుతెరిచి శివుడు వారిని అనుగ్రహించాడనీ స్కంధపురాణం — ఉత్తరభాగం — షష్టమ అధ్యాయంలో చెప్పబడి వున్నది. అందుకు సాక్ష్యంగా ఇక్కడి శయనేశ్వరుని కనులు ముకుళితాలై వున్నవి. సురలచేత చుట్టబడినది కనుక ఈ పల్లె 'సురుటు పల్లె' అయిందని ఒక ఐతిహ్యం. ధూర్జటి మహా కవికి ఈ గ్రామం దానంగా ఇవ్వబడింది (ఇనాం గ్రామం) కనుక 'ధూర్జటిపల్లె' వ్యవహారంలో 'సురుటుపల్లె' గా మారిందని మరొక గాథ.

కాలకూట విషాన్ని గర్భంలోకి పోనీక కంఠం లోనే ఆపి శివుని రక్షించింది కాబట్టి ఇచ్చట వెలసి వున్న పార్వతీదేవి 'సర్వమంగళ' అనే సార్థక నామ ధేయంతో పిలువబడుతున్నది.

మూలవిరాట్టుతో సహా విగ్రహాలన్నీ సుద్దతో నిర్మింపబడినవి కనుక సహజ కళాకాంతులతో విరాజిల్లుతున్నవి.

పల్లికొండేశ్వరాలయానికి అనుబంధంగా వాల్మీకేశ్వరాలయం, దాని కభిముఖంగా రామలింగేశ్వరాలయం వున్నవి. వాల్మీకిచేత ప్రతిష్ఠింపబడిన లింగం వాల్మీకేశ్వరాలయం అనీ, రాముడు బ్రహ్మహత్యా దోష నివారణకై వాల్మీకిమహర్షి ఆదేశానుసారం ప్రతిష్ఠచేసిన లింగం రామలింగేశ్వరాలయం అనీ — పిలువబడుతున్నవి.


ఈ ఆలయంలో ఏటేటా మహాశివరాత్రి, ఆరుద్ర దర్శనం, కార్తీకదీపం, వైశాఖ పంచమి నుండి పదిరోజుల బ్రహ్మోత్సవం మొదలైన వేడుకలు మహావైభవంగా జరుగుతాయి.


శ్రీ దూతలూరి జగన్నాధంగారిప్పుడు ఈ దేవాలయ ట్రస్టుబోర్డు అధ్యక్షులు.

— మూ. గం.

హైదరాబాదులో ఇటీవల జరిగిన సభలో సినీ గోయర్స్ సంఘంవారి ఫిలిం అవార్డులని 1972 మరియు 73 సంవత్సరాలకి రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖల మంత్రి శ్రీ రంగారెడ్డి అధ్యక్షతన కేంద్ర సమాచారమంత్రి శ్రీ గుజ్రాల్ విజేతలకి బహుమతులని పంచిపెట్టారు. ఉత్తమ నటుడుగా శోభన్‌బాబు, ఉత్తమ నటీమణులుగా శ్రీమతి జమున, కుమారి వాణిశ్రీలు అవార్డులని అందుకుంటున్న దృశ్యం.




బి.విఠల ఆచార్య సమర్పించు,
శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ & కో వారి
ఆడదాని అదృష్టం
నిర్మాత:
దర్శకత్వం:
బి.విఠల ఆచార్య... జి.వి.ఆర్.శేషగిరిరావు



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం : 14-3-'75
ఆనందనామ సం. ఫాల్గుణమాస శు. పాడ్యమి

సంపుటము : 68 సంచిక : 26

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు. 33-80 పై.
ఆరుమాసాల చందా – రు. 16-90 పై.
విడిప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
నటి వెన్నిరాడై నిర్మల
(ఫోటో : శ్రీ ఎస్. ఎన్. రావు)

కథలు :


తరాల అంతరాలు ... 8
ప్రోనోటు ... 34

సీరియల్ కథలు :

రంగుల వల ... 17
అహం-అనురాగం ... 26

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ — 4, విజయవాడలో రచయిత్రుల సభలు—6, ధర్మపథం—14, వారఫలం—16, సినిమా — 22, హైదరాబాద్ నోట్‌బుక్—32, ప్రశ్నావళి — 41, డాక్టర్ సలహాలు — 42, ఉత్తరాలు, అవీ—ఇవీ—అన్నీ—45.


వీనస్ మహీజా పిక్చర్స్
యశోద కృష్ణ
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: సి.హెచ్.ప్రకాశరావు దర్శకత్వం: సి.యస్.రావు B.A.(H)
రచన: ఆరుద్ర ,, సంగీతం: యస్.రాజేశ్వరరావు
కెమెరా: జి.కె.రాము
నవయుగ
VEEKAY

విజయవాడలో రచయిత్రుల సభలు

పదేళ్లయింది సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆడవాళ్లకో వేదిక యేర్పాటు చేసి. రచయిత్రుల ఏడవసారి సభలకుగాని విజయవాడ రాలేక పోయిందా వేదిక. ఎందుకు రాలేక పోయామా ? అన్న బాధనుకూడా, అకాడమీ అధిపతి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సహా చాల మంది వ్యక్తంచేశారు: సరే యీసారి వచ్చారు. మూడురోజులు సంబరంగా, కోలాహలంగా— బెజవాడలో ఏంజరిగినా బోలెడు హడావుడేగా— గొప్పగా సభలు జరిపారు. ఆహ్వాన సంఘం వాళ్లు; రచయిత్రులపై ఎనలేని అభిమానం వున్న యితరులు చక్కని స్వాగత సత్కారాలు చేశారు మొత్తం 3 రోజుల వ్యవధిలో 24 గంటల సభాసమయంలో వేర్వేరు అంశాలమీద చాలమంది పాపులర్ స్త్రీలువ్యాసాలనుచదివారు.

ఒకళ్లపై ఒకరు విసుర్లు విసురుకున్నారు. కనకదుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. సినిమాలకి, ప్రచురణ కర్తలకి, పత్రికలకి, రాజకీయాలకి, మూలపీఠమైన యీ వూళ్లో వీరికి ఊపిరి సలపని కార్యక్రమాలు కూడా వుండటం ఆశ్చర్యంలేని విషయం !

విశేషం మరోటి. జర్నలిస్టు, రచయిత్రి, వక్త కూడా అయిన. శ్రీమతి కె. రామలక్ష్మి, వెటరన్ శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి, పాపులర్ శ్రీమతిపోలాప్రగడ; కుమారి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీమతి పరిమళ మున్నగు రచయిత్రులు స్థానికప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు.



శ్రీమతి తుర్లపాటి కృష్ణకుమారి

స్త్రీలుంటేనే. అక్కడ కళ వుంటుంది. పైగా సంగీత, నాట్యాది కళలు వారి సొత్తు. యిప్పుడు రచనా వ్యాసంగానికికూడా వారితోనే ఎక్కువపోతు. శ్రీమతి భానుమతి పుస్తకాల ప్రదర్శన ప్రారంభించినతరువాత వాటి జోలికి ఒక్కరూ పోలేదు కాని పాటలుకూడా పాడితేనే గాని ప్రేక్షకులు ఆమెను వదలలేదు. ఆహ్వాన సంఘ కార్యదర్శినులలో ఒకరైన శ్రీమతి తుర్లపాటి కృష్ణకుమారి, తన బృందంతో నాట్యంచేయగా, సభలకు యింగ్లీష్‌లో అధ్యక్షత వహించిన కర్ణాటక శాసనసభాధ్యక్షురాలు శ్రీమతి నాగరత్నమ్మ కూడా పాడటం, సభల చివర అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారిచే "సాహిత్య రుద్రమదేవి" అంటూ ప్రశంసలందుకున్న శ్రీమతి ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ కూడా ప్రార్థనాగీతాన్ని ఆలాపించటం, చివర సీతా అనసూయల జానపదగానం యివన్నీ ప్రత్యేకాకర్షణలుగా భాసించాయి.

"మగ రచయిత్రులు"

నవలలమీద, రచనలో వాస్తవికత మీద జరిగిన గోష్ఠుల్లో ఆ వరుసలో వాటికి అధ్యక్షురాండ్రైన శ్రీమతి కె. రామలక్ష్మి, శ్రీమతి లత, వాటిని రక్తికట్టించిన తీరు బెజవాడ మహిళలనేగాక పురుష పుంగవులను కూడా, చాలీ చాలని ప్రాంగణం ప్రహరీ గోడలకున్న కిటికీల మీదకూడా వ్రేలాడేట్లు చేసింది. నూటికి 60 మంది మగాళ్ళు అంటే రచనా వ్యాసంగంలో వుంటున్నవాళ్లు ఆడ పేర్లతో చెలామణీ అయిపోతున్నారని "కె. రా." వెల్లడి చేస్తే శ్రీమతి పరిమళా సోమేశ్వర్‌గారు సుదీర్ఘమైన వ్యాసం చదువుతూ తోటి రచయిత్రులపై ఆరోపణలు విసుర్లు వేశారు. ఏ. శ్యామలారాణి, కావలిపాటి విజయలక్ష్మి, ఎస్. జాన్సీ, సరస్వతీబొబ్బారావు, కోటేశ్వరమ్మ ప్రభృతులు 'నవలని' వారి వారి అవగాహనతో వివరించారు.

వాస్తవిక దృక్పథంమీద గోష్ఠిలో పాల్గొన్న రచయిత్రులు తమ రచనల్లో వాస్తవికత లాంటిది లేకపోటానికి లేదా తక్కువ కావటానికి మొత్తంమీద ఎవరికి తోచిన కారణాలు వారు రాసుకుని చదివారు కాని సారంశం ఇది డి. కామేశ్వరిగారి దృష్టిలో "స్త్రీలకు పురుషునికి మల్లే సమాజంలో తిరిగి, సేకరించి, రచన చేయగల అవకాశాలు లేకపోవటమైతే వాసిరెడ్డి సీతాదేవి, సత్యవతీ ప్రభృతుల వుద్దేశంలో "పత్రికల వ్యాపార ధోరణి" రచయిత్రులను ఎదగకుండా పాడుచేస్తున్నది అన్నదే ! "పత్రికలు మేమేం రాస్తే అది వేయటం మానేస్తే తప్ప మా రచనలు యింకా యింకా పరిణతి నందవ"న్న మాటలు ఆరోజు చాలామంది రచయిత్రులనడం గమనించదగ్గదేనురి! శ్రీమతులు బీనాదేవి, వివేకానందదేవి, గోవిందరాజా సీతాదేవి, కోడూరి లీలావతి, హేమలతా లవణం ప్రభృతి రచయిత్రులు యీ సభను రక్తి కట్టించారు.

ఈ సభలలో లక్ష్మీకాంతమ్మగారి అధ్వర్యాన కవితాగోష్ఠి, జానపద సాహిత్యం మీద శ్రీమతి ఎన్. కృష్ణకుమారి ఆధ్వర్యాన జరిగిన గోష్ఠులు కూడా ప్రేక్షకులను విరివిగా ఆకర్షించాయి.

ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు శ్రీమతి కాట్రగడ్డ వెంకటలక్ష్మమ్మ, శ్రీమతి వి. కాశీరత్నం, పి. సత్యవతి, తుర్లపాటి కృష్ణకుమారి వారి యితర సహచరులు చేసిన కృషి రాణించింది. చివరి రోజున గ్రాంధికంలో వ్రాసుకు వచ్చిన జానపద సాహిత్యంపై వ్యాసాలను, వ్యాసకర్తలు రావి ప్రేమలత, వసుంధర, సరస్వతి సుమతిగారలు, ఎంతో మధురంగా చదివి వినిపించారు. సభల్లో, పాపులర్ రైటర్లు, చాలమంది వచ్చి వేదిక మీద వ్యాసాలు చదివారు కాని...రచయితలకు రచయిత్రులకు ఎంతో పేర్గాంచినదీ ప్రాంతం. పరిసరాల నుంచి వచ్చిన యువరచయిత్రులు గూడా పాల్గొనే ప్రతినిధుల పరిచయ గోష్ఠి పిచ్చాపాటీ లాంటిదేమీ లేకపోడం చాలామంది, వర్ధమాన రచయిత్రులకు కష్టమనిపించింది.

ఈ సభల్లో మొత్తంమీద రచయిత్రులలో యిప్పుడిప్పుడే ఆత్మస్తుతి పరనిందకి బదులు ఆత్మ విమర్శకికూడా అవసరమైన చైతన్యం వస్తున్న సూచనలు కొంచెంగా కనపడ్డాయి. ప్రత్యేక వేదికలు యింతకన్నా ఏం సాధించాలి?

[సిరాజ్]



నిన్నటి పాపాయి నిన్నటి పౌడరు
ఇదిగో ఈనాటి పాపాయి కోసం
కొత్త టెండర్ కేర్ -
మృదువైన చర్మానికి సరిపడే టట్టు బ్లెండ్ చేయబడింది.
NEW
COLGATE
tender care
BABY POWDER
For comfort & protection
మీ పాపాయికి అనురాగంతో పాటు అందజేయండి రక్షణ - టెండర్ కేర్
నిన్నటి బ్లెండ్ చెయ్యబడనటువంటి పౌడర్లు మీ పాపాయి యొక్క మృదువైన చర్మాన్ని చిరచిరలాడించవచ్చు. కొత్త టెండర్ కేర్ మీ పాపాయి చర్మాన్ని చిన్న చిన్న దురదలనుండి, చిరపరలనుండి రక్షించుటకై సరిగా బ్లెండ్ చెయ్యబడినది. టెండర్ కేర్ యొక్క అధిక తేమను పీల్చుకొనే గుణము ఏద్వే మీ పాపాయిని ఇట్టే నవ్వించగలదు. అతి మెత్తని పట్టువంటి మృదుత్వము నుండి పాపాయికి రుచించే సువాసన వరకు, టెండర్ కేర్‌లోని అన్ని అంశములు, అతి జాగ్రత్తగా ఎన్నిక చేయబడినవి. అందుకే దీని పేరు టెండర్ కేర్.
టెండర్ కేర్ అంటే "మృదువైన రక్ష." మీ పాపాయి కోసం వాడండి నేడే.
రూ.1 తగ్గింపు!
ఈ ప్రచురణను చదివే పాఠకులకోసం ప్రత్యేక సదుపాయం
ఈ కూపన్ కత్తిరించి మీ పేరు, చిరునామా ఇంగ్లీషులో వ్రాసి కూపన్‌లో ఉన్న చిరునామాకు పంపండి. అందుకు బదులుగా మీకు ఓ ప్రత్యేకమైన డిస్కౌంట్ కూపన్ లభిస్తుంది. ఆ కూపన్ ద్వారా మీరు కాల్గేట్ టెండర్ కేర్ బేబీ పౌడర్ యొక్క జెయింట్ సైజ్ ప్యాక్ ధరలో రూ. 1/- డిస్కౌంట్ లభింపజేసుకోవచ్చు.
COUPON
To:
ASVP
Colgate Tender Care Baby Powder D.O.
C/o Colgate-Palmolive (India) Pvt. Ltd.
12-A Ritchie Street, Madras 600 002
Dear Sirs:
I would like to have my Colgate Tender Care Discount Voucher sent to:
Name
Address
CTC.G.4 TL

తరాల అంతరాలు

పద్మశ్రీ

హోటల్లో తాపీగా కాఫీ త్రాగి కుర్చీలోంచి లేస్తున్న సారథి ఎదురుగా అప్పుడే హోటల్లో ప్రవేశిస్తున్న వ్యక్తిని చూసి ఆశ్చర్యంతో ఆగిపోయాడు.

కొద్దిగా మాసిన ధోతి, ఖద్దరు చొక్కా, మీద ఒక పాత జరీ కండువా, పాత చత్వారపు కళ్ళజోడు, నల్లగా, కొద్దిగా లావుగాఉన్న ఆ వ్యక్తిని చూడగానే సారథి మెదడులో పాత జ్ఞాపకాలు తళుక్కుమన్నవి. ఆ వస్తున్నది అతని చిన్ననాటి తెలుగు మాష్టారు రంగారావుగారు.

అతన్ని చూడగానే, తను చిన్నప్పుడు ప్రతి నెల పరీక్షలో ఆయన సబ్జెక్టులో ఫస్ట్ మార్కు తెచ్చుకోవటం, ఆయన ప్రతి విషయం తనతో సంప్రదించటం, ఆయనే అప్పటి క్లాస్ టీచర్‌కూడ కావటంవల్ల ప్రోగ్రెస్ రిపోర్టు యిచ్చేటప్పుడు, ఎప్పుడూ మొదటి మూడు రాంకులను దాటిపోవట మెరుగని తనను మెచ్చుకోవటం, ఏ ఫంక్షన్ జరిగినా తనకు 'క్లవర్ స్టూడెంటు' పేరుతో ప్రతిసారీ బహుమతి ఈయటం – అన్నీ గుర్తుకు వచ్చి ఒక్కసారి వళ్ళు పులకరించి పోయింది సారథికి.

కొన్ని సంవత్సరాల తరువాత తన చిన్ననాటి మేష్టారును చూసిన సారథి పట్టలేని సంతోషంతో గబగబా అతనికి ఎదురుగా వెళ్ళి ''నమస్కారం మేష్టారూ'' అంటూ చేతులెత్తి నమస్కరించాడు.

ఎవరూ తెలియని యీ భాగ్యనగరంలో 'తనకు నమస్కరించిన యీ వ్యక్తి ఎవరా?' అని ఆశ్చర్యంగా చూశారు రంగారావుగారు.

''నేనే మేష్టారూ! గుర్తు పట్టారా ?'' ఆనందంతో అన్నాడు సారథి.

కొద్దిగా కనుబొమలు చిట్లించి చూశారు రంగారావుగారు.

గబుక్కున తన పొరపాటు గుర్తుకు వచ్చింది సారథికి. 'తను పన్నెండవ తరగతి పాసై సుమారు ఆరేళ్లు కావస్తున్నది. తను చాలా మారాడు అయినా కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత ఒక విద్యార్థి తన మేష్టార్ని గుర్తించినంత సులభంగా, ఆ మేష్టారు ఆ విద్యార్థిని గుర్తించకపోవచ్చు. ఈ ఆరేళ్లలో మేష్టారు ఎంతోమంది విద్యార్థులను చూసి వుంటారు. ఇందరిలో నన్ను గుర్తించకపోవటం సహజం! అనుకున్నాడు.

''నేను మాష్టారూ! సారథిని. 1967వ సంవత్సరం 12వ తరగతి బ్యాచ్. మీరే మా క్లాస్ టీచర్‌గా ఉన్నారు అప్పుడు. మా గ్రూప్‌లో విజయ్, శ్యామ్, సుధాకర్‌లకు నాకు ఫస్ట్‌క్లాసులు వచ్చినవి. మా అందరికీ మీరు ప్రెజంటేషన్స్‌కూడ యిచ్చారు. గుర్తుకు వచ్చానా ?'' ఆత్రుతతో ప్రశ్నించాడు సారథి.

క్రమక్రమంగా కనుబొమలు విడివడ్డవి రంగారావుగారికి. చిన్నగా గుర్తుకు వచ్చినట్లుంది పలకరింపుగా నవ్వారు.

''అరె! నీవటోయ్! మొదట్లో గుర్తుపట్టలేదు. బావున్నావా ?'' అంటూ భుజం మీద చేయి వేశారు.

తొందరగానే తనను గుర్తు పట్టినందుకు పరమానందం కలిగింది సారథికి. ''రాండి మేష్టారూ! కాఫీ తీసుకుందురుగాని.'' లోనికి దారితీశాడు సారథి.

ఎదురెదురుగా రెండు కుర్చీల్లో కూర్చున్నారు యిద్దరూ.

''ఏమిటి మేష్టారూ! సంగతులు ? హైదరాబాద్ ఎప్పుడు వచ్చారు ? ఎక్కడ ఉంటున్నారు''గబగబా అడిగాడు సారథి.

''నిన్ననే వచ్చానోయ్. మా నాన్నగారి ఫించను విషయంలో కొద్ది గ పనుండి వచ్చాను. నేనూ, మా నాన్నగారూ కలిసి వచ్చాము. మా నాన్నగారికి ఆస్తమా కూడ వున్నది. అది ఎవరైనా మంచి డాక్టరుకు చూపించాలి. ప్రస్తుతం హోటల్లో గది తీసుకుని వుంటున్నాము.''

అప్పుడే అటుగావచ్చిన సర్వర్ని చూస్తూ ''మేష్టారూ! ఏంటిఫిన్ తీసుకుంటారు ?'' అడిగాడు సారథి.

''ఏదైనాసరే !''

''ఏక్‌ప్లేట్ ఇడ్లీ లావ్'' ఆర్డరిచ్చాడు సారథి.

''అరె! అదేమిటోయ్! నీవు తీసుకోవూ ?'' ప్రశ్నించారు రంగారావుగారు.

''లేదండీ ! నేను యిప్పుడే తీసుకున్నాను. మీరు తీసుకోండి. ఇంతకూ మీ నాన్నగార్ని హాస్పిటల్లో చూపించారా లేదా? '' ఎదురుగా వున్న నీళ్ల గ్లాసును చేతితో తిప్పుతూ ప్రశ్నించాడు సారథి.

''లేదోయ్. ఇంకా చూపించలేదు. ఇక చూపించాలి.'' టిఫిన్ తీసుకుంటూ అన్నారు రంగారావుగారు.

ఇంతలో గబుక్కున గుర్తుకు వచ్చింది రంగారావుగారికి తను సారథి వివరాలేమీ అడగలేదని. ''అవునూ! నువ్విక్కడ ఏం చేస్తున్నావు ?''

''యమ్. యస్‌సి. చేస్తున్నా మేష్టారూ! నిజామ్ కాలేజీలో. సబ్జెక్టు మ్యాథమెటిక్స్. ఫైనలియర్.'' తన వివరాలు గబగబా చెప్పాడు సారథి. అతని ముఖంలో తన చిన్నప్పటి మేష్టారికి, తను యీ గతించిన సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధిని గబగబా చెప్పి అతన్ని ఆనందపరచాలన్న ఆరాటం కనిపిస్తున్నది.

''ఆహా! అలానా? మరెక్కడ ఉంటున్నావు ?''

''కాలేజీ హాస్టల్లోనే ఉంటున్నాను మేష్టారూ!'' కాలేజీకి దగ్గరనే హాస్టల్. ఈ సెంటర్ దాటగానే కనపడుతుంది.''

ఇంతలో రంగారావుగారు టిఫిన్, కాఫీ తీసుకోవటం అయిపోయింది.

ఇద్దరూ లేచారు. బిల్లు చెల్లించటానికి జేబులో చేయి పెట్టబోతున్న రంగారావుగార్ని వారిస్తూ. ''మేరే అక్కౌంట్‌మే లిఖ్ లీజియే.'' అన్నాడు సారథి కౌంటర్ దగ్గరున్న వ్యక్తితో.

''అచ్చా సాబ్ '' అంటూ అతను పుస్తకం తీశాడు.

''అదేమిటోయ్! నీవిప్పుడమేమిటి ? నేనిస్తానాగు. '' మొహమాటంగా అన్నారు రంగారావుగారు.

''లేదు మేష్టారూ! మిమ్మల్ని ఆహ్వానించింది నేను. నేనివ్వటం న్యాయం.'' చిరునవ్వుతో అంటూ బయటికి అడుగులేశాడు సారథి.

''నేను వస్తుంటేనే కదా, నీవు పిలిచింది.

నీవు బిల్లివ్వటం ఏమీ బాగాలేదు'' చిన్నగా అంటూనే అతన్ని అనుసరించారు రంగారావు గారు. ''అవునూ! మీ హాస్టల్‌కు మెస్‌లేదా? హోటల్‌కు వచ్చావేం ?''

చిన్నగా నవ్వాడు సారథి. ''మా హాస్టల్లో యీ దేశంలోవున్నన్నిరాజకీయాలుమేష్టారూ! ఏవో గొడవలొచ్చినవి. వార్డెన్ మెస్‌క్లోజ్ చేశాడు. అసలు హాస్టలే ఖాళీ చేయమన్నాడు కాని, పరీక్షలు కాబట్టి మేం చేయమని మొండిపట్టు పడితే ఆగారు. ఇక మాకు కాఫీ, టిఫిన్‌లకు యీ హోటల్, భోజనానికి యన్. ఎల్. ఏ క్వార్టర్సు క్యాంటీనే శరణ్యమయింది.'' అంటూ పక్కనున్న కిళ్ళీషాపులో ఒక వక్కపొడిపొట్లం కొని రంగారావుగారికి అందించాడు సారథి.

వక్కపొడి తీసుకుని, పొట్లం విప్పి తను కొద్దిగ వేసుకుని మళ్ళీ సారథికిస్తూ. ''అరె! అట్లయితే చాలా యిబ్బంది కదటోయ్.'' అన్నారు రంగారావుగారు.

''అబ్బే, నాకు అలవాటు లేదండి.'' అంటూ వక్కపొడి తీసుకోకుండా చేయి అడ్డం పెట్టి, ''ఇబ్బంది అయితే మటుకు ఏం చేయగలం మాష్టారూ ! అవసరం కదా !'' అన్నాడు సారథి.

ఇంతలో యిద్దరూ సెంటర్‌కు చేరుకున్నారు. ''మా హాస్టల్‌చూద్దురుగాని పదండి మేష్టారూ !'' అంటూ సెంటర్ నుంచి కుడివైపుకు తిరిగాడు సారథి.

''అరె ! ఇప్పుడెందుకు లేవోయ్ !'' అంటున్న రంగారావుగార్ని బలవంతపెట్టి హాస్టల్‌వైపు తీసుకెళ్ళాడు సారథి.

గదిలోకి అడుగు పెడ్తూనే గదిని పరిశీలించి చూశారు రంగారావుగారు. అది నీట్‌గా సర్దిఉన్న చిన్న గది. రెండవఅంతస్థులో లాల్ బహదూర్ స్టేడియమ్ వైపు ఎలాంటి గందరగోళం వినిపించకుండా చక్కగా ఉన్నది. గదికి స్టేడియమ్‌వైపు పెద్ద కిటికీ, ఒక బీరువా, కుర్చీ, టేబుల్, మంచము, కప్ బోర్డు—ఒకరికి చాలా హాయిగా సరిపోయేట్లు ఉన్నది.

''ఇదే నా రూమ్ మేష్టారూ ! అన్నీ సింగిల్ రూమ్స్. చాలా కన్వీనియెంట్‌గా ఉంటుంది. రెండేళ్ళనుంచీ యిదే రూమ్‌లో వుంటున్నాను.'' అంటూ కిటికీ తలుపులు పూర్తిగా తెరిచాడు సారథి.

కప్‌బోర్డులో పై రాక్‌లో పెట్టిఉన్న వెంకటేశ్వరుని ఫోటో, దానిముందర ఒక ఊదుబత్తీల స్టాండ్. అందులో సగం కాలిపోయిన అగరుబత్తి, ఫోటో ముందు ఒక ఎర్రటి ముద్ద మందారపువ్వు చాల అందంగా, అలంకరించినట్లు ఉన్నవి. వాటివైపు చూస్తున్న రంగారావుగారిని చూసిన సారథి, గబగబా ఆ ఫోటో వద్దకు వెళ్ళి, దాన్ని తీసుకుని రంగారావుగారి చేతికి యిచ్చాడు.

''ఇది నేను వేసిన చిత్రమే మేష్టారూ,'' సారథి కళ్ళు గర్వంతో మెరిశాయి.


''అరె ! అట్లానా ? ఫ్రేములోచూస్తే ఫోటోలాగానే వుందోయ్. బాగుంది.''

''మేష్టారూ ! మీకు యింకొక విషయం చెప్పాలి.'' అంటూ సారథి బీరువా తలుపు తెరిచి రెండు ఆంధ్రపత్రిక వీక్లీలు తెచ్చి రంగారావుగారి చేతికి యిచ్చాడు.

''మేష్టారూ ! నే నీ మధ్య రెండుకథలు వ్రాసాను. అవి యీ వీక్లీలలో పబ్లిష్ అయినవి.'' అంటున్న సారథి ముఖం ఆనందంతో వెలిగిపోతున్నది.

''ఆహా ! వెరీగుడ్ !'' అన్నారు చిరునవ్వుతో రంగారావుగారు.

చిన్నప్పటి తన తెలుగు పాండిత్యం పెద్దయిన తరువాతకూడ చూపిస్తున్నానని తన



తరాల అంతరాలు

చిన్నప్పటి మేష్టారుకు తెలుపుతున్నప్పుడు సారధి ముఖం కాంతివంతమైంది. తన విద్యార్థి యింత గొప్పవాడైనందుకు తన మేష్టారు ఎంత ఊహిస్తున్నా సారధి మనసు రెట్టింపు ఆనందంతో ఎగిసిపడుతున్నది.

"మరి గెస్టులు ఎవరైనా వస్తే..." ప్రశ్నించారు రంగారావుగారు.

"ఆ! నిరభ్యంతరంగా ఉండవచ్చు... అవును మేష్టారూ! మీరు హోటల్లో ఉండట మెందుకు? ఇక్కడికి వచ్చేయండి. మా ఫ్రెండొకడు మెడిసిన్ ఫైనలియర్. అతనికి తెలిసిన డాక్టర్ ఉంటారు. మీ నాన్నగార్ని ఎవరైనా మంచి డాక్టరుకు చూపిద్దాం ఏమంటారు?" ఆతృతగా అడిగాడు సారధి.

"ఇంత చిన్న రూమ్‌లో ఎలాగోయ్?" సందేహించారు రంగారావుగారు.

"మరేం ఫరవాలేదు మేష్టారూ! హాస్టల్లో అందరూ మా ఫ్రెండ్సేనాయె. నేను పక్కరూమ్‌లో పడుకుంటాను. మీరిక్కడ ఉందురుగాని. ఇద్దరయితే ఒకరు క్రింద, మరొకరు మంచంపైన – యిబ్బంది లేకుండానే పడుకోవచ్చు. మీరెక్కడ దిగారో చెప్పండి. మధ్యాహ్నం నేను వస్తాను. మీ సామాను తీసుకుని యిక్కడకు వచ్చేద్దాం" 'ఏమంటార'న్నట్లు చూశాడు సారధి.

మొదలు మొహమాటపడ్డా చివరకు ఒప్పుకున్నారు రంగారావుగారు. వెళ్ళేముందు బాత్ రూమ్,అవీ చూసి బాగున్నవని మెచ్చుకుంటూ తనుంటున్న హోటల్ రూమ్ నంబర్ యిచ్చి వెళ్లిపోయారు రంగారావుగారు.

గేటువరకు సాగనంపి వచ్చిన సారధి మనసు తన చిన్ననాటి మేష్టార్ని కలుసుకున్న సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బు కాసాగింది. పుస్తకం చదువుదామనుకున్నా. తన చిన్నప్పటి సంగతులన్నీ ఒకటి వెంబడి ఒకటి సినిమా రీళ్లలా కళ్లముందు మెదులుతున్నని. మనసు పుస్తకంమీద లగ్నం కాలేదు. 'తను యింతటి స్థితిలోకి వచ్చినందుకు మేష్టారు ఎంత సంతోషపడ్డారో పాపం! ఏమైనా మధ్యాహ్నం వెళ్లి మేష్టార్ని తీసుకువచ్చి తన రూమ్‌లో ఉంచుకోవాలి. తన చేతనయిన సాయం చేయాలి. తన మనసెందుకో చాలా ఉల్లాసంగా వున్నది. చిన్నప్పటి స్నేహితులు, చిన్నప్పటి టీచర్ను కనపడితే ప్రతివాళ్లకు యిట్లాగే వుంటుందేమో అనందంగా. మేష్టారి మనసుకూడ బహుశ యిలాగే వుండవచ్చు.' ఆలోచనల్లో మునిగిపోయాడు సారధి.

* * *

ఆఫీసులోకి అడుగుపెట్టిన పరంధామయ్యగారు ఎదురుగా కుర్చీలో కూర్చునివున్న సూపరింటెండెంట్ దగ్గరగా వెళ్లి చిన్నగా నమస్కారంచేసి నిలబడ్డారు.

ఒకసారి తలపూపి తిరిగి తన వ్రాతపనిలో మునిగిపోయాడు ఆ సూపరింటెండెంట్, తల కూడ ఎత్తకుండా.

అటూ యిటూ చూస్తూ 'అతను ఎప్పుడు తలెత్తుతాడా?' అని ఎదురు చూస్తూ నిల్చున్నారు పరంధామయ్యగారు.

అర్ధగంట గడిచిన తరువాత తలెత్తిన సూపరింటెండెంట్ ఒక క్షణం ముఖం చిట్లించి 'ఏమిటి' అన్నట్లు ప్రశ్నార్ధకంగా చూశాడు.

కాళ్లు పీక్కోబోతున్నా, సుమారు డెబ్బయ్యేళ్ల వయసులో అలా నిలబడటం కష్టమైనా, అలాగే వళ్లు బిసువున నిల్చున్న పరంధామయ్యగారికి తలెత్తిన ఆ వ్యక్తిని చూడగానే అతన్నిదివరకెప్పుడో చూసినట్లనిపించింది.

"ఏమిటో చెప్పండి" విసుగ్గా అన్నాడు ఆ సూపరింటెండెంట్.

అరనిమిషం ఆలోచించిన పరంధామయ్యగారికి గబుక్కున గుర్తుకు వచ్చింది అతను తను చదువుచెప్పిన రాజారావేనని.

ఒక్కక్షణం ఎవరో ఆత్మీయుల్ని చూసినంత సంతోషం కలిగింది పరంధామయ్యగారికి. చిన్నప్పుడు అతను బడికి రానని మారాం చెయ్యటం, వీపు విరేస్తానని బెదిరిస్తూ తను ప్రతిరోజూ అతన్ని బడికి తీసుకువెళ్లటం, అతను తన కన్నుగప్పి తిరిగి పారిపోయి కోతికొమ్మచ్చులాడటం, అప్పుడు తను అతన్ని బుజ్జగించి తిరిగి బడికి తీసుకెళ్లటం, స్కూల్‌ఫైనల్ ఫేలయినప్పుడు అతను చచ్చిపోతానని ఏటి ఒడ్డుకు పోగా అతనికి నచ్చజెప్పి తిరిగి అతనితో పరీక్ష కట్టించటం అన్నీ గుర్తుకువచ్చి వళ్ళు పులకరించిపోయింది.

అంతసేపు ఎవరో అనుకుని మొహమాటంగా నిల్చున్న పరంధామయ్యగారు అతను తన పాత శిష్యుడేనని తెలుసుకున్న

మరుక్షణం, అక్కడే ఉన్న కుర్చీ లాక్కొని కూర్చున్నారు. "ఏమోయి రాజారావ్! బాగున్నావా? ఇక్కడే పని చేస్తున్నావా?" అని అడుగుతూ.

వింతగా చూశాడతను పరంధామయ్యగారి వైపు.

అది గమనించలేదు పరంధామయ్యగారు. "అబ్బ! ఈ పట్నంలో నిన్ను చూసిన తరువాత చాల ఆనందంగా ఉందోయ్. అవునూ! మనం కలుసుకుని చాలరోజులు అయింది కదూ! అప్పుడు స్కూల్ ఫైనల్ పాసయిన తరువాత నీవు మీ మేనమామ గారింటికి వచ్చావు కదూ! తరువాత ఏం చేశావు? ఇంతకూ పెళ్ళయిందా? పిల్లలా?" హడావుడిగా తన ధోరణిలో తను అడుగుతూ పోసాగారు పరంధామయ్యగారు.

ఏమీ అర్థంకానట్లు చూశాడు ఆ సూపరింటెండెంట్. అది చూశారు పరంధామయ్యగారు. "ఏమోయ్! గుర్తుపట్టలేదా నన్ను? అవునులే! మనం కలుసుకుని చాలా సంవత్సరాలయ్యె. నేనేనయ్యా, నీ చిన్నప్పటి మేష్టార్ని, పరంధామయ్యను. ఇప్పుడు గుర్తుపట్టుంటావు. అప్పటి సంగతులు గుర్తుకు వస్తే భలే ఆనందంగా ఉంటుందోయ్. మన వాళ్ళందరూ ఏం చేస్తున్నట్లు? శేఖర్ స్కూల్ ఫైనల్ పాసయినాడా? రామం వ్యవసాయం చేసుకుంటున్నట్లు తెలిసిందిలే! అవునూ! ఈ మధ్యేదో పింఛన్లు మనియార్డర్ ద్వారా పంపిస్తారని తెలిసింది. నేను రిటైరయ్యానులే! ఆ విషయం కనుక్కోవాలనే వచ్చాను. ఇంతకూ నీ విషయాలేమీ చెప్పవేం?" గబగబా మాట్లాడుతూ అతని ముఖంలోకి చూశారు పరంధామయ్యగారు.

అతని ముఖం చిరాకుతో నిండిపోయింది. "సారీ! నేను మిమ్మల్ని గుర్తుపట్టలేదు. మీ పనికోసం మీరు—అదుగో ఆ కనపడే క్లర్కు దగ్గరకు వెళ్ళి కనుక్కోండి. నాకు పని ఉంది. నేను వెళ్తున్నాను" అంటూ అతను అంతవరకూ తనుచూసిన ఫైలు డెస్క్‌లో పడవేసి అక్కడనుంచి కదిలాడు.

పోతున్న అతనివేపు తెల్లబోతూ అలానే చూస్తుండిపోయారు పరంధామయ్యగారు ఒక రెండు నిమిషాలు. అతను వేసుకున్న దుస్తులు, అతని వేషం ఒకసారి చూసి, తన చిరిగిపోయిన చొక్కా, పాతకోటు, మాసికలు వేసిన ధోవతి చూసుకొని నిట్టూర్చారు పరంధామయ్యగారు. 'అవును అతని హోదాకు తను తూగలేదు. అతను రాజారావు కాదన్నది అబద్ధం. అతని నుదుటి మీద చిన్నప్పుడు కోతి కొమ్మచ్చు లాడుకుని క్రింద పడ్డప్పుడు అయినమచ్చ కొట్టొచ్చినట్లు కనపడుతున్నది. అతను గుర్తుపట్టలేదన్నది కూడ అబద్ధమే మొదటిసారి తన ముఖంలోకి చూసినప్పుడు అతనిముఖంలోని భావాలు తను పసిగట్టాడు. అతను తనను గుర్తుపట్టాడు. కాని తను తెలుసుననటానికి బహుశః అతనికి హోదాఅడ్డం వచ్చిందేమో! ఒక్కక్షణం బాధపడ్డారు పరంధామయ్యగారు. 'ప్చ్! ఏమిటో! ఈమమతాను బంధాలు మనకు తెలియకుండానే పెరిగిపోతాయి. ఎదుటివారు దాన్ని గుర్తించకపోతే మనసు బాధపడుతుంది. అంతా భ్రమ! చిన్నగా లేచారు పరంధామయ్యగారు.

అతను చూపెట్టిన క్లర్కుదగ్గరికి వెళ్ళి, అతను చెప్పినట్లు తన అడ్రసుతో ఒక అప్లికేషన్ యిచ్చి బయటికి వచ్చారు.

*　　*　　*

"నేను వచ్చిన దాకా ఆగలేకపోయావా నాన్నా! అసలే వంట్లో బాగాలేదాయె! ఎందుకు వెళ్ళావు ఒక్కడివీ?" గదిలోకి అడుగు పెడుతున్న పరంధామయ్యగార్ని చూస్తూ అన్నారు రంగారావు గారు.

ఒకసారి అతనివేపు నిర్లిప్తంగా చూసి మంచంమీద కూర్చున్నారుపరంధామయ్యగారు.


"వెళ్ళిన పనేమయింది?"

"అయినట్లే" చిన్నగా నిట్టూర్చారు పరంధామయ్యగారు. "అదిసరే! హాస్పిటల్ కెప్పుడు వెళ్దాము? పొద్దున్నే ఎటు పోయావు? నీకోసం కొద్దిసేపుచూసి చిన్నగా పోయొద్దామని ఆఫీసుకు పోయాను. నువ్వొచ్చి ఎంతసేపయింది?' రంగారావు గార్ని చూస్తూ అన్నారు.

"నేను వచ్చి గంట సేపయింది. మనం రూమ్ ఖాళీచేయాలి. అక్కడ క్యారియర్‌లో మీల్స్ ఉన్నది, భోంచేయి. నేను సామాను సదురుతాను." అంటూ లేచారు రంగారావుగారు.

ఆశ్చర్యంగా చూశారు పరంధామయ్యగారు రంగారావుగారి వైపు.

అది గమనించి చిన్నగా నవ్వారు రంగారావుగారు. బ్యాగులో సామాను సదురుతూ "మనకొక రూమ్ దొరికింది. అక్కడికి పోవాలి" అన్నారు.



ప్రశ్నార్థకంగా చూస్తున్న పరంధామయ్యగారివైపు తిరిగారు రంగారావుగారు. "ఈ రోజు ఉదయం బలే గమ్మత్తు జరిగింది. నేను కాఫీకి పోయినప్పుడు ఆ హోటల్లో ఒకతను కనపడ్డాడు. ఇక్కణ్ణే నిజామ్ కాలేజీలో యమ్. యస్‌సి. చేస్తున్నాడట. అతని చిన్నప్పుడు నేను అతనికి టీచర్నుట..."

"ట! అంటే నీవతన్ని గుర్తుపట్టలేదా?" ఆశ్చర్యంగా అడిగారు పరంధామయ్యగారు.

పకపకా నవ్వారు రంగారావుగారు. "నిజానికంతే. కాని గుర్తుపట్టినట్లు మాట్లాడాను, ఎందుకైనా పనికి వస్తాడని. నేననుకున్నట్లే అయింది. తన రూమ్ చూపెట్టాడు. బొమ్మలు గీస్తానని, కథలు వ్రాస్తాననీ ఏవో సోది చెప్పాడు. అన్నిటికీ నవ్వుతూ మాట్లాడేసరికి తన రూమ్‌లో వచ్చి ఉండమన్నాడు. తన ఫ్రెండుకు తెలిసిన డాక్టరుకు నిన్ను చూపెట్టవచ్చునన్నాడు. మన అడ్రసు యిచ్చాను. ఇప్పుడు వస్తాడు. మనం త్వరగా బయలుదేరాలి." తిరిగి బ్యాగు సదరటం మొదలు పెట్టారు రంగారావుగారు.

నిర్ఘాంతపోయారు పరంధామయ్యగారు. "అంటే... అంటే అతని అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని..."

తీవ్రంగా చూశారు రంగారావుగారు. "అమాయకత్వమేముంది? చిన్నప్పటి మేష్టార్ని కాబట్టి అతనే రమ్మన్నాడు. పోవటం తప్పా? ఉండటం తప్పా?"

"తప్పులేదు, అది నీవుకూడా అతన్ని గుర్తుపట్టినప్పుడు. నీవతన్ని గుర్తుపట్టకుండా.."

నిర్లక్ష్యంగా నవ్వారు రంగారావు

తరాల అంతరాలు

గారు. "గుర్తుపట్టేదేముంది ? అయినా మన అవసరానికి అతను పనికివచ్చాడు. మనకు కావలసింది అది. అతను కథలు వ్రాస్తే మనకెందుకు ? బొమ్మలు గీస్తే మనకెందుకు ? గుర్తుపట్టినట్లు మాట్లాడినందువల్ల ఎంత లాభమయిందో తెలుసా ? ఈరోజు టిఫిన్ ఖర్చు తగ్గింది. ఇవ్వాళి నుంచి, మనమొక రెండు రోజులున్నా రూమ్అద్దె ఉండదు. అతని స్నేహితుడికి తెలిసిన డాక్టరే కాబట్టి బహుశ మనకు కన్సల్టేషన్ ఫీజుకూడ ఉండదు. ఈ కరువు రోజుల్లో యింతకన్నా కావలసినదేముంది ?"

"ఛీ!" అతనివేపు అసహ్యంగా చూశారు పరంధామయ్యగారు. "నువ్వతన్ని గుర్తుపట్టావనుకుని అతనెంత ఆనందపడ్డాడో! అతని మనస్సు ఎంత సంతోషపడిందో! అది నిజంకాదని తెలిస్తే అతనెంత బాధపడతాడు ?"

నిర్లక్ష్యంగా చూశారు రంగారావుగారు. "ఆ, సింగినాదం. అసలు అతను ఏ పనిమీద నన్ను మాట్లాడిచ్చాడో! లేకపోతే చిన్నప్పుడెప్పుడో చదువు చెప్పినంత మాత్రాన అంత వినయం చూపించాలా ? ఆఖరికి వక్కపొడి యిస్తే కూడా తీసుకోలేదు. అతనికి నేనే మొదలు బ్రేకువేశాను. కాబట్టి సరిపోయింది. ఈ నక్క వినయాలన్నీ నా ముందర్నా ? ఈ రోజుల్లో ఏ స్టూడెంట్ తన చిన్నప్పటి మేష్టార్ని చూసినప్పుడు గౌరవంగామాట్లాడుతున్నాడు ? అతనికి నాతో పనేమీ లేకపోతే..."

ఒక్కసారిగా ఉద్రేకపడ్డాడు పరంధామయ్యగారు. 'ఛీ ఛీ! సుమారు పదిహేనేళ్లు టీచర్‌గా పనిచేసిన నువ్విలా మాట్లాడుతున్నావంటే...అవును. నీలాంటి వాళ్ల వల్లనే గురుశిష్యుల బంధం అపవిత్రమై పోయింది. అతను ఎంతో ఆనందంతో నిన్ను మాట్లాడిస్తే నీవతన్ని మోసం చేస్తావా ? ఒక గురువు తన పాత శిష్యుణ్ణి చూసినప్పుడు, ఒక శిష్యుడు తన చిన్నప్పటి గురువుగార్ని చూసినప్పుడు పొందే ఆనందం చెప్తే తెలిసేదికాదు. అది అనుభవించాల్సిందే. ఒకవేళ అందులో ఏ ఒకరైనా యింకొకర్ని గుర్తుపట్టనప్పుడు రెండోవాళ్ల మనస్సు ఎంత బాధ పడుతుందో తెలుసా ? అంతెందుకు ? ఈరోజు నేను పోయిన ఆఫీసులో సూపరింటెండెంట్ నా పాత విద్యార్థి 'రాజారావని' ఒకతను. నాకెంతో సంతోషమయింది అతన్నిచూసి. నన్ను గుర్తుపట్టనట్లు చూశాడు. నేను పరంధామయ్యను. నీ చిన్నప్పటి మేష్టార్ని అని కూడ చెప్పాను. నిజానికి అతనూ నన్ను గుర్తుపట్టాడు. కాని ఆ మాట చెప్పటానికి, నా వేషం చూసిన అతనికి తన అంతస్థు అడ్డం వచ్చింది. అప్పుడు నా మనసెంత బాధ పడ్డదో తెలుసా ? అతను మాత్రమేం చేస్తాడులే! పరిస్థితులు..."

మధ్యలో అడ్డగించారు రంగారావుగారు. "నీ విద్యార్థి నిన్ను గుర్తుపట్టలేదనే కద, నాన్నా నీవు బాధపడ్డది. అందుకే అతను బాధ పడతాడనే నేను అతన్ని గుర్తుపట్టినట్లు మాట్లాడానని అనుకోరాదూ !"

"అది తప్పు! నా విద్యార్థి నన్ను గుర్తించి కూడా గుర్తించనట్లు ప్రవర్తించి ఎంత తప్పు చేశాడో, నీవు నీ విద్యార్థిని గుర్తించకనే గుర్తించినట్లు మాట్లాడి అంతే తప్పు చేశావు. అతవలా ప్రవర్తించడంలో ఎంత స్వార్థముందో, నీవిలా ప్రవర్తించటంలో కూడ అంతే స్వార్థముంది. నీవు స్వార్థరహితంగా అలా చేసినప్పుడు నిన్ను మెచ్చుకునేవాణ్ణి. కాని ..." ఆవేశంగా అంటున్న పరంధామయ్యగార్ని మధ్యలోనే ఆపారు రంగారావుగారు కోపంగా. "సరేలే! నీదంతా చాదస్తం. నీవలాగే చెప్తావు. స్వార్థంలేదు. తప్పులేదు' ఈ రోజుల్లో యింత సహాయం ఉచితంగా లభిస్తున్నదంటే ఎంత లాభం!అయినా ఖర్చుపెట్టేది నేనాయె! నీకేం తెలుస్తుంది ఆ బాధ! అతను వచ్చే టైమయింది. ఇక అంతటితో ఆపు." బ్యాగు గబగబా సర్ది "అతను వస్తాడేమో! క్రిందికి పోయి వస్తా!" అంటూ తలుపుతీసిన రంగారావుగారు మరుక్షణంలో నిర్ఘాంతపోయారు.

ఎదురుగా సారథి!

అంతలోనే తెచ్చిపెట్టుకున్న నవ్వుతో, "రావోయ్, రా! నీకోసమే వస్తున్నాను. రూమ్ తొందరగా కనుక్కోగలిగావా ? వచ్చి ఎంతసేపయింది ?" అంటూ తిరిగి రూమ్‌లోకి దారి తీశారు రంగారావుగారు.

ఒక్క క్షణం అతనివైపు భావగర్భితంగా చూసి తనూ లోపలికి అడుగు వేశాడు సారథి. "సారీ, మేష్టారూ! నేనదైతే వినకూడదో అదంతా విన్నాను. నేవచ్చి అర్ధగంట పైగానే అయింది." అంటూ.

మరుక్షణంలో రంగారావుగారి ముఖం నల్లబడ్డది. అచేతనంగా అలాగే నిలబడిపోయారు.

చిన్నగా పరంధామయ్యగారి వైపునడిచాడు సారథి. అతనివైపే చూస్తూ కూర్చుండిపోయారాయన.

"నమస్కారమండీ! మీరే మా మేష్టారి తండ్రి అని మీ మాటలవల్ల తెలిసింది. గురువుగారు అన్నపదానికి సరియైన నిర్వచనంగా నిలిచిన మిమ్మల్ని చూస్తున్నందుకు నాకు చాల సంతోషంగా ఉన్నది. మీ పాత విద్యార్థి మిమ్మల్ని గుర్తించనట్లు ప్రవర్తించినందుకు మీ మనసెంత బాధపడిందో నేను అర్థం చేసుకున్నాను. ఎందుకంటే ఒకరకంగా ప్రస్తుతం నేనూ అదే బాధలో వున్నాను." ఒక్కక్షణం ఆగి రంగారావుగారి వైపు చూసాడు సారథి "మేష్టారూ! మీరు నన్ను గుర్తుపట్టలేదన్నా నేనింత బాధపడేవాణ్ణి కాను. కాని మీరు ప్రవర్తించిన తీరుకు నాకు చాల బాధకలుగుతున్నది. కాని యిది తెలుసుకోండి. నేను మిమ్మల్ని మాట్లాడించింది మీ వల్ల నాకేదో పనివుండి కాదు. చిన్నప్పటి మేష్టారన్న అభిమానంతో, ఆ సంతోషంతోనే నేను వ్రాసిన కథలు. గీసిన చిత్రాలు చూపెట్టాను. మీరూ సంతోషిస్తారనుకున్నాను కాని అది మీకు సోదిలాగా అవుతుందనుకోలేదు. నేను వక్కపొడి తీసుకోనిది నక్కవినయాలు ఒలకబోయటానికి కాదు

నీ గుండెకాయ ఏమవుతుంది?

పరీక్షలో కాపీ కొట్టినవాడు పాసై...
మీ వాడు తప్పాడని తెలిసినప్పుడు ...
నీకే ఫస్టు ప్రైజు వచ్చిందని నువ్వనగానే
మీ ఆవిడ ఆ లాటరీ టిక్కెట్ తగలేసిందని తెలిసినప్పుడు ...
నీ "గర్ల్ ఫ్రెండు" తో సినిమాకి వెడితే
ఆ ప్రక్క సీట్లోనే వున్నది నీ 'భార్యే'నని తెలిసినప్పుడు ...
నిన్ను మీ ఆవిడ తన స్నేహితు లందరికీ
"మా వంట మనిషి" గా పరిచయం చేసినప్పుడు ... ... ? ? ?

— ఎం. రవీంద్ర కుమార్.

నాకు నిజంగానే అలవాటు లేదు. మీరింత సంకుచిత స్వభావంతో ఆలోచిస్తారనుకోలేదు.

"బాబూ!..." ఏదో చెప్పబోయారు పరంధామయ్యగారు.

పరంధామయ్యగారి వైపు తిరిగాడు సారథి. "క్షమించండి మీరేమీ చెప్పవద్దు. నా మనసు ఏదో తెలియని బాధతో నిండిపోయింది. కాని మీరన్నది నిజమే, మీ విద్యార్థి మిమ్మల్ని గుర్తించనట్లు ప్రవర్తించటానికి అతని హోదాయే కారణం. అయితే బహుశః యింకొక కారణంకూడా ఉండి ఉండవచ్చు. అతనివల్ల మీరు ఆ ఆఫీసులో ఏమైనా పని కావాలంటారేమోనని అల్లా ప్రవర్తించి వుంటాడు. కాని ఒకటి మాత్రం నిజం. మీది పాతతరం. మా మేష్టారు, మీ రాజారావు – వీరందరూ యీ తరంవాళ్లు. మేము భావితరం వాళ్ళం. తాతకు వారసుడు మనుమడే అన్నట్లు మీకు నిజమైన వారసులం మేమే. మీ రోజులలో యింత స్వార్థం, మోసం, అన్యాయం లేవు. అది మీకు తెలుసు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం మీరే. ఈ రోజుల్లో – కాలాన్ని వీళ్లు మార్చారో, కాలాన్నిబట్టి వీళ్లు మారారో కాని మీ రోజుల్లోలేని ఆ శక్తులు పెచ్చు మీరిపోయినవి. అందుకు – నన్ను క్షమించండి – అందుకు మీ రాజారావు, మా మేష్టారు వీళ్లే నిదర్శనాలు. ఈ రోజులలో కుర్రవాళ్లమీద వీళ్లకెవరికీ సదభిప్రాయం లేదు. ఎందుకంటే యీ పెద్దల అభిప్రాయాలు అటు మీతో కలవవు. ఇటు మాతో కలవవు. దేశం పాడైపోయిందనీ, ఈ రోజుల్లో కుర్రవాళ్లకు భయం, భక్తి లేవని ఉపన్యాసాలిచ్చే యీ పెద్దలవల్లనే నిజానికి దేశం పాడైపోయింది. అన్యాయం, వంచన, స్వార్థం పెరిగిపోయినవి. కాని ఒక విషయం మాత్రం నేను గట్టిగా చెప్పగలను. మళ్లీ మా రోజులు వచ్చేసరికి యివన్నీ మేము నిర్మూలిస్తాం. మళ్లీ కొత్తరోజులు అంటే వీళ్లకు కొత్త – మీ పాత రోజులు జ్ఞప్తికి తెస్తాం. నిస్వార్థం, న్యాయం, ధర్మం, మంచితనం–వీటితో నిర్మిస్తాం మా కొత్త లోకాన్ని. "ఈ రోజుల్లో పిల్లవాండ్లకు" అంటూ ఏవేవో అన్నారే మా మేష్టారు వారి అభిప్రాయాలు తప్పని నిరూపిస్తాం." ఆవేశంగా అంటూ ఒక్క క్షణం ఆగాడు సారథి. "క్షమించండి పెద్దవారు. మీ ముందర ఏవేవో అన్నాను. ఇవన్నీ కోపంతో, ద్వేషంతో అన్నవికావు. పట్టరాని బాధతో అన్నవి. మీరు అనుభవజ్ఞులు కాబట్టి మీకు మీ విద్యార్థి చేసిన అవమానాన్ని సహించి ఊరుకున్నారు. ఉడుకురక్తం కాబట్టి నేను ఆగలేకపోయాను." బాధగా నిట్టూర్చాడు సారథి.

"బాబూ!" సారథి భుజంమీద ఆప్యాయంగా చేయివేశారు పరంధామయ్యగారు.

"యీ ఆ లోకాన్నిచూసి, నా పాతరోజులు జ్ఞప్తికి తెచ్చుకుని సంతోషపడటానికీ, అంతవరకూ బ్రతికే వరమీయుమని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను." అన్నారు చెమ్మగిల్లిన కళ్లతో.

నిశ్చేష్టుడై నిల్చుండిపోయిన రంగారావు గారివైపు బాధగా చూశాడు సారథి.

"మేష్టారూ! నన్ను క్షమించండి. మీమీద నాకేం కోపంలేదు. అసలు మా ఫ్రెండుకు యాక్సిడెంటై హాస్పిటల్లో ఉన్నాడని తెలిసి అక్కడికి పోవాల్సివచ్చి, మీకు చెప్పి పోదామని రాకపోతే మీ సంభాషణ నేను విని ఉండక పోయేవాణ్ణి. నాకీ బాధ తప్పేది. మీరు నన్ను గుర్తుపట్టకపోయినా, నేనుమిమ్మల్ని గుర్తుపట్టానుకదా! మీకిష్టమైతే నారూమ్‌లో ఉండవచ్చు. నేను తిరిగి సాయంత్రం వస్తాను. ఈలోపల–మీకు ఒక అడ్రసు వ్రాసిస్తాను – మీరు ఆ అడ్రసుకువెళ్ళి, ఆ డాక్టరును కలుసుకోండి. అతను గుండెజబ్బుల స్పెషలిస్ట్. కాని ... కన్సల్టేషన్ ఫీజు తప్పకపోవచ్చు." అంటూ జేబులోంచి పెన్, పేపర్ తీసి, గబగబా అడ్రసు వాసి అక్కడ టేబుల్‌మీద పెట్టి, "వస్తాను, మేష్టారూ! సాయంత్రం వస్తాను. వస్తానండీ!" అంటూ పరంధామయ్యగారికి నమస్కారం పెట్టి బయటికి కదిలాడు సారథి, వ్యథాభరిత హృదయంతో.

జాలిగా అతనివేపే చూస్తూ నిల్చున్న పరంధామయ్యగారు, రంగారావుగారు గబగబా టేబుల్ దగ్గరకు వెళ్ళి, సారథి వ్రాసి యిచ్చిన అడ్రసును ఉక్రోషంగా చింపి ముక్కలు చేయటం చూడనేలేదు.

దుర్గుణ చతుష్టయం

మానవులలో మంచి గుణాలతోపాటు కొన్ని చెడ్డగుణాలు కూడా వుంటాయి. అవి ఆ యా వ్యక్తులకు తెలియకుండా నిగూఢంగా ఉండి సమయం వచ్చినప్పుడు బయలుపడతాయి. వాటిలో ప్రధానమైనవి నాలుగు. అవి — కామము, క్రోధము, లోభము, భయము అనేవి. వీటిని లొంగదీసుకుంటే జీవితంలో విజయాన్ని పొందినట్లే భావించవచ్చును.

కామానికి అంటే కోరికకు—"ఇది లభిస్తే బాగుండును. ఇది యిలా జరిగితే మంచిది" అనే అభిప్రాయం మనస్సులో పుట్టడం సంకల్పం. ఆ సంకల్పం కలిగిన తర్వాత అది నెరవేరవలెననే కోరిక కలుగుతుంది. అట్టి సంకల్పమే లేకపోతే కామమే కలగదు. ఈ రీతిని కామాన్ని జయించవచ్చును. కోరిక నెరవేరకపోతే క్రోధం కలగడం సహజం. ఆ కోరిక అనేదాన్ని విడిచిపెడితే క్రోధాన్ని సులువుగా జయించవచ్చును.

ప్రపంచంలోని వస్తువులపైని ఆసక్తి వుండేటప్పుడు లోభగుణం కలుగుతుంది. ఆ లోభగుణాన్ని అనాసక్తివల్ల సులభంగా జయించవచ్చును.


మానవునికి దౌర్బల్యాన్ని కలిగించేది భయం. "రోగం వస్తుందేమో, ప్రాణం పోతుందేమో" అనే రీతి ఆలోచనలతో మనుష్యుణ్ణి క్షీణింపజేసేదే భయం. తత్త్వ విచారణ చేసి, అస్థిరత్వాన్ని తెలుసుకున్న మీదట భయం నశిస్తుంది. ఈ విధంగా భయాన్ని జయించడానికి ఆత్మతత్త్వచర్చ మిక్కిలి అవసరమైనది.

ఈ విషయాలనే ఈ శ్లోకం తెలియజేస్తున్నది.

"అసంకల్పాజ్జయేత్ కామం
క్రోధం కామవివర్జనాత్,
అర్థానర్థేక్షయా లోభం
భయం తత్త్వవిమర్శనాత్."

సంకల్పాన్ని విడిచిపెట్టడం ద్వారా కామాన్నీ, దాన్ని త్యజించుటమూలంగా క్రోధాన్నీ, ప్రాపంచికవస్తువులయెడ అనపేక్షవల్ల లోభాన్నీ, తత్త్వాన్ని చర్చించడంవల్ల భయాన్నీ విడిచిపెట్టవచ్చునని శ్లోకాభిప్రాయం.

—బులుసు వేంకటరమణయ్య


మీ పసిపాప
గట్టిపళ్ళు, పటిష్టమైన
ఎముకల కోసం
మీరు కాల్షియం-శాండోజ్ తీసుకోండి
పసిపాప పెరుగుదలకు తల్లే ఆధారం. కేవలం కాల్షియం మాత్రమే పసిపాప యొక్క ఎదిగే పళ్ళు, ఎముకలను వృద్ధి చెయ్యగలదు. మీ పసిపాపకు కావలసిన కీలకమైన పాళ్ళలో కాల్షియం ఉండటం కోసం మీరు తప్పని సరిగా 3-4 కాల్షియం శాండోజ్ బిళ్ళలను రోజుకు 3 సార్లు చొప్పున చప్పరించాలి. కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం-శాండోజ్ విటమిన్లు సి, డి మరియు బి12తో పుష్టివంతం చేయబడింది.
శాండోజ్‌ను విశ్వసించండి—వారు ప్రపంచంలో శుద్ధమైన కాల్షియం తయారీలో ముందంజ వేసారు.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
పాలిచ్చే తల్లికి మిగతావారి కన్నా 3 రెట్లు ఎక్కువగా కాల్షియం అవసరం. మీకు అవసరమైనంతగా లభిస్తోందా?
dCP/CS/8d Te

వారఫలం

14-3-1975 శుక్రవారంమొదలు
20-3-1975 గురువారం వరకు

మేషం :— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. వారం మధ్యలో అనుకూలత లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

వృషభం :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు బాగుంటాయి. వారం మధ్యలో శ్రమకలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిధునం :— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు.

కర్కాటకం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. భవిష్యత్తులో లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం :— ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో ఎవరినీ విశేషంగా నమ్మడంతగదు. వ్యాపారంలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

తుల :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. వారం ఆఖరులో అనవసరమైన శ్రమకు గురి కాగలరు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

వృశ్చికం :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం ఆఖరులో భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

ధనుస్సు :— మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలో బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లో సు ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు— కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం :— మీ కార్యక్రమాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో సాటివారితో పోటీ తగ్గుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

— మహేష్

సీరియల్

రంగులవల

పాలడుగు వెంకటేశ్వరరావు

[గత సంచిక తరువాయి]

కాంతమ్మది భారీ చెయ్యి. ఈ గొణుగుళ్ళు సణుగుళ్ళు లెక్కచెయ్యని తత్వం ఆమెది. తను తినాలి. పదిమందికి పెట్టాలి అన్నతత్వం ఆమెది. ఒకడికి తను చెయ్యినిండా తిండి పెట్టి వాడు కడుపునిండా తృప్తిగా తింటుంటే చూసి ఆనందించాలనే తత్వం కాంతమ్మది. ఆ తత్వం ఆమె పుట్టింటివారి కుందనీ అందు కనే వాళ్ళు అలా దివాలా తీసారని దెప్పుతాడు కాంతమ్మని భూషయ్య. 'ఆ పోన్లెద్దూ రూ, వెధవది. ఇంత వున్నది ఎందుకు? తృప్తిగా తిన టానికి, నలుగురికీ పెట్టటాన్కి కాకపోతే?' అంటుంది కాంతమ్మ.

పరస్పర విరుద్ధమయిన ఈ స్వభావాలు నిత్యమూ ఆ ఇంట్లో ఒక సంఘర్షణని కొని తెచ్చినా సహజీవనం సాగిపోతూనే వుంది. ఏనాడయినా పొరపాటున సర్వశాంతిమయమే అయి సంఘర్షణ అలభ్యమైన క్షణాన ఏదో వంకన చిటపట మని వాళ్ళు మాటలనుకుని మొగుడు పెళ్ళాలు అరవదెబ్బలాటలాడతారు. దెబ్బలాడాక అలసిపోయి శాంతించి మరల మామూలు మనుషులవుతారు.

భోజనాలయినాక రాజారావుకి వీధి వాకిట్లో ప్రక్క వేసారు.

పడుకుని సిగరెట్టు వెలిగించి ఆలోచనలో పడ్డాడు రాజారావు. లోపల ఏదో గుడగుడ జరుగుతూంది. ఇంతలో లోపలినుంచి దూకుడుగా వచ్చాడు భూషయ్య.

వచ్చి ప్రక్కన కూర్చున్నాడు.

కూర్చుని సకిలించాడు.

సకిలించి, "చూడు రాజారావు. నువ్వు చదువుకున్నవాడివి. మీ అక్కకి అది అబ్బ లేదు. అందుకే దానికేవో ఆపేక్షలున్నట్లున్నాయి. నేను నిర్మొహమాటంగా చెప్పేసాను. వ్యవహారం దగ్గర నాన్నుడు పనికిరాదు. అందుకే మొన్న బోసు బాబు దగ్గర కూడ నిష్కర్షగా చెప్పేసాను. ఆ కుర్రాడుకోపగించు కొని వచ్చేసాడు. నేను లక్షాధికారిని. నీకూ మాకూ నక్కకీ నాగలోకానికీ వున్నంత తేడా వుంది. కనక మంజుల మీ యింటి కోడలుగా రావడం పగటికల. మరేంఅనుకోకు. నేను చెప్పానుగదా. కావాలంటే మరేవిధమైన సాయం కావాలన్నా నువ్వు వచ్చి అడుగు. చూస్తాను. కాని ఇదిమాత్రం జరిగేది కాదు" అన్నాడు ఖండితంగా.

రాజారావుకి పుండుమీద కారం చల్లినట్లయింది.

పళ్ళు పటపట కొరికాడు.

అయినా అది అణచుకొని పకపక నవ్వాడు.

"ఏంటి బావా! నీవూ పిచ్చిలో పడుత్నావు. ఇదంతా నాకు తెలీదుగనకనా? పోన్లె. అయితే ఇప్పుడు నేను ఎందుకు వచ్చానంటావు?" అన్నాడు.

భూషయ్య తెల్లమొహం వేసాడు.

విషయం యింత తేలిగ్గా పరిష్కారమయినందుకు గుండెల్నిండా గాలి పీల్చుకొన్నాడు. రాజారావు భూషయ్య చెయ్యి పట్టుకొని సవరదీసాడు కాసేపు. అప్పుడే నోరు పెగల్చుకొని, "బావా! నా ఎరికలో మంచి సంబంధం వుంది. కుర్రాడు డాక్టరు. గవర్నమెంటు వుద్యోగం. పైగా తీరికలేని ప్రాక్టీసు. రెండు చేతులా సంపాదిస్తున్నాడు. బాగా ఆస్తి వుంది. తలిదండ్రులు లేరు. ఒక అన్నే వున్నాడు. వాళ్ళూ విడిపోయేరు. ఒక మేనమామయితే వున్నాడు. కుర్రాడు అందగాడు. ఖమ్మంలోనే అతని హాస్పటలు. నా కళ్ళతో నేను చూస్తూ వున్నానుగా. మన మంజులకి ఆ సంబంధం గురించి మాట్లాడదామనే నేను యిప్పుడు వస్తు." అన్నాడు రాజారావు, నవ్వి, వొంకరగా.

భూషయ్య తృప్తిగా సకిలించాడు. చుట్ట వెలిగించాడు. బుగ్గల్నిండా పొగ పీల్చాడు.

రాజారావే మరల అందుకున్నాడు.

"అయితే కుర్రాడికి అమ్మాయి, అమ్మాయికి కుర్రాడూ నచ్చాలిగదా. అది ముఖ్యమాయె. అన్నీ మనమే నిర్ణయించుకోవటాన్కి మన రోజులు కావుగదా. కనుక రేపు నాతో మంజులనీ, అక్కాయినీ పంపు. రెండో వాడికి తెలీకండా ఆ పెళ్ళి చూపుల తతంగం ముగించి మరల పంపిస్తాను. నువ్వూవస్తే బాగుంటుందిగాని ఇక్కడ ప్రత్తివేసి వున్నావాయె!"

"అవునవును." తృప్తిగా అన్నాడు భూషయ్య.

"కుర్రాడు దీపంలావుంటాడు. ఎగరేసుకుపోవాలని ఎందరో ప్రయత్నిస్తు వున్నారు. కనుక మనం ఆలస్యంచేస్తే అవకాశం జారిపోవచ్చును. నీ ఇష్టం మరి."

"అవును. రేపే తీసుకువెళ్ళు. ఉండు వాళ్ళకి చెప్పివస్తాను" అంటు సంతోషంతో లోపలికి వెళ్ళేడు భూషయ్య.

మనసు నిండా ముసిరిన ఆలోచనల్ని ఒక దారికి తేవటాన్కి సతమత మయ్యాడురాజారావు. పెదాలు పదేపదే కొరుక్కున్నాడు. సిగరెట్ వెలిగించి గుప్పు గుప్పున పొగ వదిలాడు.

లోపల్నుంచి ఇంట్లో వాళ్ళ గుంపు చింపులు పడటం వినిపిస్తూనే వుంది.

చాలాసేపు గొడవ పడ్డాక అంతా సెటిల్ చేసి భూషయ్య ఇవతలికి వచ్చేసరికి రాజారావు గుర్రు కొట్టి నిద్రపోతు వున్నాడు.

> **జరిగిన కథ 1** మంజులను పెండ్లాడే ప్రయత్నంలో వచ్చిన బోసు బాబును భూషయ్యబావ అవమానించి పంపగా అక్క కాంతమ్మను సంప్రదించటానికి తానేవస్తాడు రాజారావు.

4

అనుకోకుండా వచ్చిన చుట్టాల్ని చూసి నీలమ్మ సంతోషించింది.

కాంతమ్మతో కులాసాగా కబుర్లు చెప్పింది. మంజులని చూసి పొంగిపోయింది. వచ్చిన వాళ్ళకి రెండురోజులు వూరు చూడటంతోనే సరిపోయింది. ఒకరోజు కిల్లా ఎక్కారు. నరసింహస్వామి గుడికి వెళ్ళి పూజలు చేసారు. ఆంజనేయస్వామి గుడికి వెళ్ళి కొబ్బరికాయ కొట్టారు. మూడోనాడు నేలకొండపల్లి వెళ్ళి

అక్కడ రామదాసు పుట్టిన చోటూ, వెంక టేశ్వరస్వామిగుడీ,హనుమంతుల వారు తపస్సు చేసిన చోటూ చూసి వచ్చారు.

మంజులకి వాతావరణం బాగానచ్చింది.

నీలమ్మతో వెళ్లి ఒక సినిమా కూడ చూసింది.

ఆరోజు ఆదివారం. మంజుల తలంటు కొని జుట్టు ఆరపెట్టుకొంటూ వుంది. నీలమ్మ వంటప్రయత్నంలో వుంది. కాంతమ్మ ప్రక్కనే కూర్చుని కబుర్లు చెప్తూ వుంది, నీలమ్మకి.

రాజారావు హడావుడిగా బయట్నుంచి వచ్చాడు.

'మంజూ! మంజూ! త్వరగా తయారవు' అన్నాడు.

'ఏమిటి మామయ్యా' అంటూ ఆశ్చర్య పోయింది మంజుల.

'అబ్బ. ఏంతెలియదు. ఇంకా పసిపిల్ల!'

''అబ్బ ఫో మామయ్యా!'' అంటు సిగ్గు పడింది.



"అవన్నీ తరువాత గాని ముందు త్వరగా తయారవు. మంచిబట్టలు వేసుకో. నగలుపెట్టుకో. ఫాషన్‌బుల్‌గా వుండాలి. చూసి చూడగానె డాక్టరు డంగయిపోయి నీ పాదదాసుడు కావాలి, మరి."

మంజుల సిగ్గుపడి లోపలికి తుర్రుమంది.

అయిదు నిముషాల్లో తయారయి పోయింది.

వంకీలజుట్టు నున్నగా దువ్వి జడవేసింది. గులాబీపూవు తురిమింది. మొహానికి స్నోరాసి పౌడరు పులిమింది. కాటుక తీర్చిన కనులు ఇంకా పెద్దవిగా తెల్లని 'జాతిచేపల్లా' వున్నాయి. గులాబీరంగు కాశీ సింథ్‌టిక్ చీరా, అదేరంగుజాకెట్టూ వేసుకుంది. ఎర్ర రంగుజోళ్ళు వేసుకుని చేతిలో వానిటీబ్యాగ్ వుంచుకొని వచ్చింది.

నీలమ్మ కళ్ళు ఇంత చేసుకొని చూసి, ఆనక దిష్టి తీసింది మంజులకి.

కాంతమ్మ మెటికలు విరిచింది.

రిక్షాలో రాజారావు అనేక హెచ్చరికలుచేసేడు.

"ఇప్పుడు మనం హాస్పటలుకి వెళ్తాము. అబ్బాయిని చూడు. ఈ సంగతి అతనికి తెలీదు అందుకే అతను అడిగితే 'కాళ్ళునొప్పి' అని చెప్పు. మందు రాసిస్తాడు. తీసుకో. అబ్బాయిని మాత్రం జాగర్తగా చూసి నవ్వాడో లేదో చెప్పు. అంతె. మిగతా విషయాలు నేను చూసుకొంటాను. ఓ. కే. ?"

అతను చెప్పిందంతా శ్రద్ధగావింది మంజుల.

అన్నిటికీ తలవూపింది.

రిక్షా ఖమ్మంరోడ్డువెంట పరుగులు తీసింది.

బిజీగావున్న ప్రకాశం రోడ్డుదాటి,రైలుస్టేషను కూడలిదగ్గర కుడివయిపుకి తిరిగింది. ఫర్లాంగు దూరం వెళ్ళేక ఎడమవైపుకి తిరిగింది. నాలుగడుగులు సాగాక ఆగింది.

"వచ్చేశాం. దిగు. ఏం కంగారుపడకు. ఏం లేనట్లు మామూలుగా వుండు." అంటు హెచ్చరికలు చేస్తూ రిక్షాదిగి డబ్బులు ఇచ్చేడు రాజారావు.

5

రిక్షాదిగి విలాసంగా తలెత్తి చూసిందిమంజుల. ఎదురుగా పెద్దబోర్డు గోడని వ్రేలాడ్తూ కన్పించింది.

"డాక్టర్ సుంద్రరావు. ఎం. ఎస్., గవర్నమెంటు సివిల్ అసిస్టెంట్ సర్జన్. పరీక్షించు వేళలు. సాయంత్రం 5 గం. నుండి రాత్రి 9 గం. వరకు' అన్న బోర్డుని అక్షరంకూడ విడిచిపెట్టకుండా పూర్తిగా చదివి తృప్తిగా నిట్టూర్చింది.

హాస్పటల్ బాగా రష్‌గా వుంది. పేషంట్సు వరసగా బెంచీలమీద కూర్చున్నారు.

వాళ్ళనందర్నీ దాటి స్ప్రింగుడోరు తీసుకుని లోపలికి దూసుకుపోయేడు రాజారావు. 'రా. రా' అంటు. అతన్ని అనుసరించి చెంగు చెంగున వయ్యారంగా వెళ్ళింది మంజుల.

"హలో డాక్టర్ ! గుడ్‌మార్నింగ్."

తల వంచుకొని ప్రిస్క్రిప్షన్ రాస్తున్న డాక్టర్ తలెత్తి, నవ్వాడు. నవ్వి 'మార్నింగ్. కూర్చోండి." అన్నాడు. 'కూర్చో కూర్చో.' అంటు మంజుల్ని కూర్చోపెట్టి 'మా మేనగోడలు.మంజుల. బి. ఏ. చదువుతోంది. లక్షలకు వారసురాలు.' అంటు పరిచయం చేసాడు.

డాక్టర్ నమస్కారం చేసాడు, నవ్వుతూ.

మంజుల ప్రతినమస్కారం చేసి సిగ్గుతో కళ్ళు వాల్చుకుంది. ఒకక్షణంపాటు వాళ్ళకళ్ళూ కలుసుకొన్నాక లజ్జకి లోనయిన రెండుకళ్ళు వాలిపోయేయి. ఆ కళ్ళ సొంతదారు మొహాన చిరుచెమట్లు పట్టాయి. పెదాలు వణికాయి. రక్తం నాళాల్లో శరవేగంతో ప్రవహించింది.

"ఊc. ఏంటి విశేషాలు ? కనపడటంలేదు. వూళ్ళో లేరా ?" అన్నాడు డాక్టర్.

"లేను డాక్టర్. ఈమధ్య రెండురోజులు వూరి కెళ్ళాను."

"ఐ సీ. టెన్నిసుకి రావటంలేదేమా అనుకొన్నాను. ఇదన్నమాట కారణం" అంటు నవ్వాడు డాక్టర్.

"వూళ్ళో రాంమోహన్ వున్నారా ?"

"ఏ రాంమోహన్ ?"

"ఆదేనండి. మీ కొలీగు. ఎసిస్టెన్ను."

"ఓ ! ఆయనా ! వున్నారు. వూ. ఏం విశేషాలు ? చెప్పండి."

"ఇదుగో. ఈ పాపని తీసుకువచ్చాను. ఈవూరి నీళ్ళు పడలేదనుకుంటాను. కాళ్ళు నొప్పులు అంటుంది. మీరుచూసి మందులు రాయండి. ఎంత ఖరీదయినా ఫర్లేదు. బాగా పరీక్ష చేయండి. ఫీజు అడిగినంత ఇస్తాం."

డాక్టర్ నవ్వాడు. 'పేషంట్ లక్షాధికారయినా, భిక్షపతి అయినా మా ఫీజులు స్టాండర్డుగానె వుంటాయి." అంటూ, 'రండి' అన్నాడు సుందరావ్. లేచి తలుపుతీసి మరోగదిలోకి నడిచాడు. అతని వెనుకే ముగ్ధలా నడిచింది మంజుల.

డాక్టర్ ఏవో పరీక్షలు చేసాడు.

ఆమె మంత్రముగ్ధలా అతనికి వశమయి అతను చెప్పినట్లు చేసింది. ఆమెమనసు మధురోహలతో నిండిపోయింది. గుండెలు ఆనందంతో ఎగిరిపడుతున్నాయి. పెదాలు అదురుతున్నాయ్. వాట్ని దానిమ్మ గింజలవంటి పళ్ళమధ్య అదిమిపట్టి గుండెల్లోని వుద్వేగాన్ని అణచుకుందికి ప్రయత్నించింది, మంజుల.

ఎర్రటి శరీరచ్ఛాయ. ఆకర్షణీయమైన విగ్రహం. అందగాడు అని నిస్సంశయంగా చెప్పవచ్చు. వంకీలు తిరిగిన నొక్కుల జుట్టు. దొండపండురంగు గల అందమయిన నోరు. మూతిమీద సన్నగా కత్తిరించిన మీసకట్టు. తెల్లని దుస్తుల్లో సమ్మోహనకరంగా వున్నాడు, అతను !

వాష్ బేసిన్‌లో చేతులు కడుక్కువచ్చి చిరునవ్వు నవ్వాడు సుంద్రరావు.

"ట్రబుల్ ఏం కనపట్టంలేదు. యువార్ ఆల్‌రైట్. అయినా కొన్ని 'టేబ్లెట్స్' రాసిస్తాను. పదండి" అన్నాడు.

చిర్నవ్వు నవ్వి ఇవతలకి వచ్చింది మంజుల.

రాజారావు కళ్ళెగరేసి పల్కరించాడు, ఆమెని.

సిగ్గుపడి అతని ప్రక్కన కుర్చీలో కూలబడింది మంజుల. కర్చీఫుతో నుదుటిమీది, పెదాలమీది ముత్యాల్ని అద్దుకుంది.

డాక్టర్ వచ్చాడు. "పరీక్ష చేసానండి. ఏం



శృంగేరీ శ్రీ శారదా చంద్రమౌళీశ్వర పీఠాధిపతులు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు శృంగేరీ క్షేత్రంలో సన్యాసాశ్రమం యిస్తున్న దృశ్యం.

భయంలేదు. షి ఈజ్ ఆల్రయిట్. బలానికి టాబ్లెట్స్ రాసిస్తాను. వాడమనండి." అంటు చీటీ మీద రాసాడు. ఫర్రున చింపి రాజారావుకి అందించాడు, ఆ చీటీని.

"జాగ్రత్తగా పరీక్ష చేసారా డాక్టర్? పాప అసలే వాళ్ళ నాన్నకి గారాల పుత్రిక. ఏమయినా కంప్లయింటు చేస్తే ఆయన నామీద విరుచుకు పడ్తాడు." అన్నాడు రాజారావు నవ్వి.

"డోంట్ వర్రీ. ఆ హామీ నేను వుంటానుగా."

"థాంక్సు. రేపుకూడా తీసుకురమ్మంటారా?"

"అవసరమయితే తీసుకురండి. పెద్ద అవసరం వుండకపోవచ్చును."

"అలాగే. వస్తామండి" రాజారావు లేచాడు, నవ్వుతూ.

మంజుల లేచింది.

చూపులతోనె వీడ్కోలు చెప్పటాన్కి ప్రయత్నించింది, డాక్టర్‌కి.

డాక్టరు వెంటనె మరో పేషంటుతో సంభాషణలో పడ్డాడు, తల తిప్పకొని.

మంజుల చిన్నపుచ్చుకుంది. మొహం కందగడ్డ వలె ఎర్రగా అయింది. చంపలు అరుణవర్ణం పులుముకొన్నాయి. పెదాలు బిగపట్టి పువ్వెత్తున పొంగిన కోపాన్ని అణచుకొంటూ రాజారావుని అనుసరించింది.

ఇద్దరూ బయటికి వచ్చారు.

రిక్షాని పిల్చి, మంజులని అందులో ఎక్కించాడు రాజారావు.

"నువ్వు ఇంటికి వెళ్ళు, పాపా. నేను చిన్న పని చూసుకుని తర్వాత వస్తాను. వెళ్ళగలవుగా?"

మంజుల తల వూపింది.

రిక్షా సాగింది.

మంజుల ఆలోచనలో పడింది.

ఏమిటె ఇతని నిర్లక్ష్యం?

సిగ్గా? బిడియమా? గర్వమా? అతిశయమా? ఏమనుకోవాలి? మర్యాదగానె మాట్లాడాడు. చిర్నవ్వు నవ్వి నవ్వించాడు. శ్రద్ధగా పరీక్ష చేసాడు. ఆదర పూర్వకంగానె ప్రవర్తించాడు. ఎక్కడా తప్పు పట్టటాన్కి లేదు. బాగానె వుంది. తనకి ఇష్టమయాడు. వచ్చాడు. ఎవరు అడిగినా ఆ మాటె చెప్తుంది. తప్పకుండా తనూ అతన్కి నచ్చి తీరుతుంది. కాని,

ఏదో అనిర్వచనీయమయిన అగాధం —

అంతు తెలిని అవివేకం —

ముడివిడని చిక్కు —

గుప్పెటలో వున్న రహస్యం — ఇందులో వుందనిపిస్తుంది. అనుమానానికి ఆధారం లేదు. కేవలము అనుమానమె పెనుభూతంవంటి అనుమానము.

అతని మాటలో — తీరులో — ప్రవర్తనలో ఒక రకమయిన ఎడం, ప్రివసీ వున్నాయనిపిస్తుంది. ఏవో ఇదంతా కేవలం తన అనుమానమేనేమో!

ఇటువంటి అనుమానాల్ని పెంచుకొని అనవసరంగా మనసుని చెడగొట్టుకోవటం అవివేకమే అవుతుందేమో! అందుకే అనుమానాల్ని తీసి తుంగలో తొక్కి వీరనాగు సెంటరువద్ద రిక్షా ఆపించి కూల్

రంగులవల

డ్రింకు తాగింది మంజుల. అక్కడే పాన్ షాప్‌లో వార పత్రిక తీసుకొని ఇల్లు చేరింది. రిక్షాకి డబ్బులు ఇచ్చి ఇంట్లోకి వెళ్ళేటప్పుడు మంజులని నాల్గు కళ్ళు నిశితంగా పరీక్షించాయి. అవి నీలమ్మవీ, కాంతమ్మవీను!

6

మంజులని తీసుకుని రాజారావు హాస్పటలుకి వెళ్ళిన సమయంలో నీలమ్మకి, కాంతమ్మకి మధ్య కొంత సంభాషణ జరిగింది.

"దసరా సెలవులేగద! బోసుబాబు రాలేదేమని?" అడిగింది కాంతమ్మ. అడిగి ముళ్ళకంపని కదిల్చింది. నీలమ్మ ముక్కు చీదుకుంది. కళ్ళు ఎర్రగా చేసుకుంది. రోషంగా చూసింది.

"ఏం చెప్పమంటావు వదినా! అదొక కథ. తల్చుకుంటే నాకయితే మైండు చెదిరిపోతుంది. సెలవులని వుంటానికే వచ్చాడు. ఆ వచ్చినవాడ్ని వుండనీకుండా పోరి పోరి మీ ఇంటికి తోలాము. ఏదో మేనరికమని ఆపేక్ష తప్పితే మా కెవరికీ మీ ఆస్తిపాస్తుల మీద అసలు మనసే లేదు సుమీ — పట్టు బలవంతాన పోరితే సర్లెమ్మని వచ్చాడు. అట్లా వచ్చిన కుర్రాడ్ని మంచి మర్యాద లేకుండా వెంటనే పిచ్చికుక్కని తరిమినట్టు తరిమారు. ఏం?

త్వరలో

కాన్ఫరెన్సుల తిరునాళ్ళు

మాకు అంత గతి లేదనుకున్నారా? దిక్కుమొక్కు లేదనుకున్నారా? మొహంవాచి మీ మోచేతిక్రింది నీళ్ళు తాగుదామని వచ్చామనుకున్నారా? మీకు వుంటే ఇంత వుండవచ్చుగాక, అప్పు! వుంటే ఎవరికయినా పెడతారా? అటువంటప్పుడు కళ్ళు అంత నెత్తిమీదకి ఎక్కటం ఎందుకు? ఎంత వుంటే మాత్రం మంచీ మర్యాదా వుండనవసరం లేదా? పురుగుల్ని తీసేసినట్లు తీసేస్తారా? ఇదుగోనమ్మా ఏనాటికయినా మిగిలేది మంచే. ఒక మనిషి ఎట్లా బతికాడు? ఎట్లాంటి పేరు ప్రతిష్టలు సంపాదించుకొన్నాడు — అనేదే చూస్తారు? అంతేగాని ఇంత సంపాదన వుందని ఎగిరెగిరిపడితే ఎవరూ లక్ష్యపెట్టరు. వచ్చేటప్పుడు ఏం పట్టుకువచ్చాము? పోయేటప్పుడుకూడా ఏం తీసుకుని వెళ్ళగలము? అనేది ఆలోచిస్తే మనుషులు అట్లా ప్రవర్తించరు?! అంత అనాగరికంగా నడవరు. దాంతో మనసు విరిగి వాడు పారిపోయాడు. మంచి మర్యాద అన్నది మనిషి సంస్కారాన్నిబట్టి, జీవన పద్ధతుల్నిపట్టి వుంటవి. నా బిడ్డ ఎం. ఏ చదువుతున్నాడు. బుద్ధిమంతుడు. వాడికేం తక్కువని? ఏ పిల్ల తండ్రయినా కాళ్ళు కడిగి నీళ్ళు నెత్తిని చల్లుకోవటాన్కి వురకలు వేస్తాడు.

అటువంటి వజ్రపు తున్క మా బోసుబాబు.

"ఆ మనిషి"కి పొట్టకోస్తే అక్షరం ముక్క లేదు. చిన్నప్పట్నుంచి మట్టి పిసుక్కుంటూ పొలాల గట్ల వెంటా, చేలల్లోను తిరిగిన మనిషి. కడుపు కట్టుకొని, నోరు కట్టుకొని ఇంత వెనకేస్తే వెయ్యి వచ్చుగాక! అయితే ఏం? తినే ప్రాప్తం వుండవద్దూ. అనుభవించే రాత రాసివుండద్దూ. ఎవరి కోసమో ప్రయాసపడ్తూ చమట్లు కారుస్తూ బరువు మోసేవాడికీ తనకీ ఏమిటి భేదం?

అటువంటి మనిషి, నిరక్షరాస్యుడు, సరస్వతిని నాలుకపై నిల్పుకున్న నా కొడుకుని అనరాని మాటలంటాడా? ఏమి మనిషి?" అంటు గర్జించింది నీలమ్మ.

బిక్కమొహం వేసి నెత్తురుచుక్క లేకుండా పాలిపోయిన మొహంతో వింటూ కూర్చుంది కాంతమ్మ. నీలమ్మ వాగ్ధార సాగిపోయింది. నీలమ్మ నోరు పెద్దది. ఆ నోటికి రాజారావు కూడ అవసరమయినపుడు తగ్గుతాడు. నోరు పెద్దదిగాని నీలమ్మ మనసు మాత్రం మంచిది.

అందుకే కోపంతో గర్జించినా.

ఉద్వేగంతో వూగిపోయినా.

ఆవేశంతో అరిచినా.

నిర్వేదంతో నీల్గినా.

"ఇదుగో వదినా! ఇదే చెప్తున్నాను. మాకు నీ సంబంధమూ వద్దు. ఏం వద్దు. ఒకవేళ భ్రమ వదులుకోలేక నీ తమ్ముడు సరేనన్నా నేనూ నాకొడుకూ చచ్చినా వప్పుకోము. నీకు, నీ కూతురికి, నీ ఆస్తికి అన్నిటికి ఒక నమస్కారం. మాకు మీవలె 'ఇంత' లేకపోయినా సంస్కారం వుంది. అభిమానం వుంది. విద్య వుంది. వున్నదానినే తృప్తిగా అనుభవించే నేర్పు వుంది. కనుక నువ్వు గాని నీవాళ్ళు ఎవరూగాని యికమీదట బోసుబాబు పేరు ప్రస్తావించరాదు. అదే అయితే వాడు మైల పడిపోతాడు. అందుకే హెచ్చరిస్తున్నాను—" అంటు తీవ్రమయిన హెచ్చరికలు చేసింది.

అయినా, తాను చదువుకున్నదిగనుక అన్ని మాటలు పేర్చి వదలగలిగిందనీ—

కాంతమ్మ వదిన చదువు లేకపోయినా, తనలాగ మాట్లాడలేకపోయినా—మంచిమనసు గల మనిషనీ— నోరులేని మనిషయినా సంస్కారం నిండిన గుండె గలిగినదనీ — ఈ అన్నిటికీ అసలు కారణం భూషయ్యనీ — నీలమ్మకి తెలుసు.

అందుకే ఎన్ని ఎగుర్లు ఎగిరినా, భూషయ్య మూలకంగా కాంతమ్మని, సాధించినా, తిండించినా తిట్టినా తిమ్మకున్నా—నవ్వినా మొత్తుకున్నా చాలాసేపు ఏడ్చి చివరికి మొహాలు కడుక్కుని, కాఫీ పానంచేసి, ఆ సంగతి మర్చిపోయి తీరిగ్గా కూర్చుని లోకాభిరామాయణంలో పడ్డారు, నీలమ్మా, కాంతమ్మా.

ఆ సమయంలో చెంగు చెంగున లేడిపిల్లలా ఎగుర్తూ లోపల్కి వచ్చింది మంజుల.

సరిగా అప్పుడే డ్రాయింగ్ రూములోని ఫోను మ్రోగింది.

"హలో." మంజుల ఫోనుతీసి మాట్లాడింది.

"హలో! రాజారావుగారిల్లేనా?"

"అవునండి."

"నేను డాక్టర్ సుందర్రావుని మాటాడుతున్నాను. మంజులగారున్నారా?"

మంజుల సిగ్గుపడింది.

"హలో. మంజులనె మాట్లాడుతున్నాను"

అంది; గురుడు దారిలోకి వచ్చినట్టున్నాడు అనుకుంటూ. అవతల—తొట్రుపాటు పడినట్టు సూచన అయింది.

"మంజులాదేవిగారు. నన్ను మీరు క్షమించాలి. ఇది హాస్పటలు. తీరికలేని సమయం. పైగా 'ఆ సంగతి' నాకు మీ మామయ్య చెప్పారు. అందువలన సిగ్గుపడి మీతో నేను మనసువిప్పి మాట్లాడలేకపోయాను. పైగా మీ మామయ్య ఎదురుగా వున్నారాయె. ఇంతకీ నేను మీకు నచ్చానా! ఆ ఒక్కమాట చెప్పి నాకు సంతోషం కలిగించగలరా?" ఆ అభ్యర్థనకి మంజుల సిగ్గుపడింది. మౌనంగానే వుండిపోయింది, తొట్రుపాటుతో.

"మీకు నామీద కోపం వచ్చినట్లుంది. క్షమించమంటున్నాగా. ఇంకా నామీద జాలి కలగలేదా? నేనంత దురదృష్టవంతుణ్ణా? మిస్ మంజులా."

"అదేం కాదులెండి."

"ఇంతకీ నా తప్పు మన్నించినట్లేనా? అయితే నేను అదృష్టవంతుడ్నేనన్నమాట. అన్నట్లు రేపు వస్తున్నారా?"

"ఎందుకండి? అవసరం లేదన్నారుగా?!" మంజుల నవ్వుకుంది.

"అవుననుకో. మరి దేవిగారి దర్శనంకోసం ఈ భక్తుడు నిరీక్షిస్తూవుంటాడు. తప్పక వస్తారుగదూ. ప్లీజ్."

"అలాగేలెండి. మరి వుంటాను. అత్తయ్యావాళ్లు వినగలరు."

"అబ్బా! మరీ అంత కఠినంగా వుంటం బాగులేదు డియర్. సరె. ఏంచెయ్యను? నన్ను క్షమించారుగదా! అదే పదివేలు. ఇంతకీ అమ్మాయిగార్కి నేను నచ్చానా?"

"అబ్బ! పోండి. మీరు మరీను."

"థాంక్స్. వుంటాను డియర్. ఇవతల పేషంట్లు ప్రవాహంలా వున్నారు. నన్ను మర్చిపోరుగా." అని ఫోను పెట్టేసాడు.

మంజుల మనసులోని అనుమానాలన్నీ పటాపంచలయిపోయాయి.

కుర్రవాడు ప్రేమలో పడినట్టున్నాడు అనుకుని నవ్వుకుంది.

తను నిజంగా అదృష్టవంతురాలు. అన్నీ అనుకున్నట్లే జరుగుతున్నాయి. మామయ్య ఎంత మంచివాడు! వయసులో వున్న అందగాడు. మంచి ప్రాక్టీసువున్న డాక్టరు. కావాలని తన ప్రేమకోసం అర్రులుచాస్తున్నాడు. ఈ ప్రేమలో ఇంత 'థ్రిల్' వుంటుందా? నిజంగా!

గుండెలు ఎగిరిపడుతున్నాయి.

రక్తం పొంగుకువస్తూంది.

పెదాలు అదుర్తున్నాయి.

ఎవరూ చూడకుండా 'బెడ్‌రూం' లోకి వెళ్లి పడుకుని గుండెలమీద వారపత్రికని పెట్టుకొని చదవటాన్కి ప్రయత్నించింది. కాని మనసు చదువుమీద లేదు. డాక్టర్ సుందర్రావుని గురించిన ఆలోచనలు ముసిరేయి, గుండెలనిండా. వులికిపడింది మంజుల. ఆమెకి బోసుబాబు జ్ఞాపకం వచ్చాడు. ఆ జ్ఞాపకాన్ని అవలీలగా తీసిపారేసింది!

7

సుడిగాలిలా వచ్చాడు రాజారావు.

రావటం రావటం మంజుల దగ్గరకి వచ్చి, "ఏవమ్మా? ఏం చేస్తున్నావు? మీ నాన్న గుర్తుకి వచ్చేడా ఏం?" అంటూ పలకరించేడు.

మంజుల సిగ్గుపడింది.

రాజారావు మొహం కడుక్కుని తువాలుతో తుడుచుకుంటూ వచ్చి "వూఁ. ఏం చేశావింతకీ? డాక్టర్ నీకు నచ్చేడా? ఇంతకీ యిద్దరూ గదిలో ఏం మాట్లాడుకున్నారు?" అని అడిగాడు.

"అబ్బ! మరీ అంత యిదిగా అడుగుతావేంటి మామయ్యా?" అంటు సిగ్గుపడింది మంజుల.

"పోనీ ఇది చెప్పు. ఇంతకూ ఆ డాక్టరు అదృష్టవంతుడా? దురదృష్టవంతుడా?"

"ఆయనకేం మామయ్యా? ఆయన అదృష్టవంతులే!"

"అమ్మయ్య! రక్షించావ్ తల్లీ. అయితే నా ప్రయత్నం వృథా కాలేదన్నమాట."

"ఫో. మామయ్యా." అంటూ లోపలికి తుర్రుమంది మంజుల.

ఆ మధ్యాహ్నం అందర్నీ మాట్నీకి తీసికెళ్లేడు రాజారావు. ఐస్‌క్రీంలు యిప్పించేడు. వస్తూవస్తూ 'శాంతి'లో బాగా టిఫిన్ తిని కాఫీ తాగేరు. ఉషారుగా కబుర్లు చెప్పుకుంటూ ఇంటికి వచ్చేరు.

ఆ సమయంలో కాంతమ్మ చెవిలో వూదేడు రాజారావు జరుగుతూన్న సంగతిని.

కాంతమ్మ అమాయకురాలు. అందువలన వెంటనే ఆ విషయం నీలమ్మకి బట్వాడా చేసింది.

ఆ సాయంత్రం నుంచి పళ్ళు నూరుతూవుండి, రాత్రి అవకాశం దొరకగానె, రాజారావు పిల్లిలా వచ్చి వెనకాల్నించి, వాటేసుకోగానె (అదే యువకులయితే కావిలించుకున్నారని చెప్పాల్సివచ్చేది) పులిలాగ చూసి "మీకు బుద్ధి ఏమన్నా వుందా?" అని అడిగింది నీలమ్మ.

రాజారావు తెల్లపోయేడు.

ఆ వెంటనె చిరునవ్వు నవ్వాడు.

"ఏం ఎందుకుని అలాగ అంటున్నావు?" అని అడిగేడు, తాపీగా.

"ఇంట్లో చెట్టంత కొడుకుని పెట్టుకొన్నావు. వెళ్ళను మొర్రో అంటే వాడ్ని వూపిరాడకుండా చేసి ఆ వూరికి తరిమేవు. ఆ చదువు సంధ్యలు లేని మనిషి వెనక ముందు చూడకుండా వాడ్ని అవమానించి పంపేడు. వెంటనే తగుదునమ్మా అని నీవూ వెళ్ళేవు. అక్కడ నీకూ ఏ సత్కారాలు జరిగేయో నేను గ్రహించలేని మొద్దుని కానులే. అయినా ఆ అమ్మా కూతుళ్ళని తీసుకువచ్చి నెత్తిమీద పెట్టుకొని పెళ్ళి సంబంధాలు కుదుర్చుతున్నావు. ఇటువంటి మనిషిని ఏమనుకోవాలి? బోసుబాబు అలా మనసు చెడగొట్టుకొని వెళ్ళిపోయేడు గదా! వాడిని గురించి మీకు ఏమాత్రమయినా. బాధ్యత వుందా అని. ఇప్పుడు చెప్పండి. మీకు బుద్ధివుందా అని?" అని నిలదీసింది నీలమ్మ.

రాజారావు చిరునవ్వు నవ్వాడు.

నవ్వి అన్నాడు. "నీ ప్రశ్నకి సమాధానం అంత సులభమయింది కాదు. అయినా చెపుతాను. ఒక రకంగా చూస్తే నా బుద్ధి పాదరసంలా పనిచేస్తు వుందని చెప్పాలి. మరో రకంగా చూస్తే నా బుద్ధి వక్రమార్గాల వెంట పరుగులెత్తుతో వుందని చెప్పాలి. నువ్వు ఎలా అనుకుంటే అలా అనుకోవచ్చును." అన్నాడు రాజారావు.

నీలమ్మ ఆశ్చర్యపడి "అదేమిటి?" అంది.

"అదంతేలే. నీకు తరవాత తెలుస్తుంది. రాగద్వేషమయమయిన బుద్ధి ప్రకోపంవల్లనే నేను ఈ ప్రయత్నం చేస్తున్నాను. అయితే తాత్కాలికమయిన ఈ ఆవేశాన్కి లోనయి మనసు చేయిస్తున్న ఈ పనుల ఫలితాలు తల్చుకుంటే నిజంగా నాకు బుద్ధి లేదేమో అనీ అన్పిస్తుంది. పోనీ. ఎలా జరిగితే అలా జరుగుతుంది. అయితే ఒక సంగతి. బోసుబాబు నీకేకాదు నాకూ కొడుకేనని నీవు జ్ఞాపకం పెట్టుకోవాలి."

"ఏమిటో నాకు ఏమీ అర్థం కావటంలేదు" అంటు తెల్లమొహం వేసింది నీలమ్మ.

"నీకెందుకు? నువ్వు నిశ్చింతగా వుండు. అన్నీ నాకు వదిలెయ్యి." అన్నాడు రాజారావు.

ఆ మాటా నిజమే అనుకుని ప్రక్కకి తిరిగి గురకపెట్టి నిద్రపోయింది నీలమ్మ.

[ఇంకా ఉంది]



"మా వూరి గంగ"

స్టంటు చిత్రాల దర్శకుడు అని బ్రాండ్ వేయబడ్డ కె. యస్. ఆర్. దాస్ ప్రస్తుతం స్టంటేకాదు, సెంటిమెంటుగల సాంఘిక చిత్రాన్ని గూడా ఎంత బాగా తియ్యగలడు అనే నిజం ఇటీవల రాధికా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న "మావూరి గంగ" చిత్రం చూచినపుడు అర్థమైంది. కలిమి, లేములకు గల వ్యత్యాసాన్ని పాత్రల స్వరూపంలో డి. వి. నరస రాజు సృష్టిస్తే, ఆ స్వరూప స్వభావాలకు నిండు దనాన్ని చేకూర్చాడు కె. యస్. ఆర్. దాస్ అంటే అతిశయోక్తి కాదు. మంచి మనసుండడమే మనిషి చేసుకున్న మహాపాపం అనే నిజాన్ని అడుగడుగునా నిరూపిస్తూ నిర్మింపబడుతున్న చిత్రమే "మావూరి గంగ."

"మావూరి గంగ" పాత్రను లక్ష్మి పోషిస్తోంది. ఇటీవల ఈ చిత్రం రషస్‌ను నిర్మాత రామచంద్రరావు చూపించారు. గంగ పాత్రకు లక్ష్మి సరిపోవడమేకాదు, మరొకరు సరితూగరు అనిపించేంత గొప్పగా చేసింది లక్ష్మి. చిత్రంలోని తదితర ముఖ్యపాత్రలను జగ్గయ్య, సత్యనారాయణ, పద్మనాభం, ధూళిపాళ, యం. వెంకటేశ్వరరావు, పొట్టి ప్రసాద్, సూర్యకాంతం, శుభ, పి. ఆర్. వరలక్ష్మి పోషిస్తున్నారు. వై. సరోజినీదేవి కథను సమకూర్చిన ఈ చిత్రానికి సుఖదేవ్ ఛాయను, తోట కళను, నిర్వహిస్తున్నారు.

యార్లగడ్డ ప్రతిభ

ఈ యార్లగడ్డ ఎవరో కాదు, ఈ చిత్రాన్ని నిర్మిస్తూ, సంగీత దర్శకత్వం వహిస్తున్న వ్యక్తే. ఇతడు లక్నో మారిస్ మ్యూజికల్ కాలేజిలో డిప్లమా పొంది, యల్. వి. ప్రసాద్‌గారి సహకారంతో శంకర్, జైకిషన్ల వద్ద శిష్యరికంచేసి, సంగీతంలోని చిట్కాలను తెలుసుకున్నాడు. శిష్యరికం చేయడంకాదు, ఆ ఫలితాన్ని తన పనిలో చూపెట్టాడు. "మావూరి గంగ" లోని ఏడు పాటలకు అతను సమకూర్చిన బాణీలు మధురంగా మనోజ్ఞంగా వున్నాయి. సంగీత దర్శకుడిగా స్థిరపడ్డ అయ్యే సూచనలున్నాయి.



సినిమా విశేషాలు

విలన్ కొడుకు హీరోగా నటిస్తూన్న చిత్రం

ఒకనాడు ఆర్. నాగేశ్వరరావు ఎంత గొప్పగా వెలిగాడో అందరికీ తెలిసిన విషయమే. కానీ ప్రయోజనం? విధి అతన్ని మింగేసింది. నాగేశ్వరరావుకు వారసుడు లేడే అనుకునేవాళ్లకు ఒక శుభవార్త. ఆతని కుమారుడు రంగ ప్రవేశం చేసాడు. కానీ విలన్‌గా కాదు. హీరోగా. వజ్జె సుబ్బారావు నిర్మిస్తున్న "ఆదిమానవులు" వర్ణ చిత్రంలో నాయకుడి పాత్రను పోషిస్తున్నాడు చిరంజీవి మోహన్ (నాగేశ్వరరావు కొడుకు)

"ఆది మానవులు" చిత్రం ఆద్యంతం అడవుల్లో చిత్రీకరించబడుతోంది. ఇటీవల "తడ" అడవుల్లో ఎలుగుబంటి, కొండ చిలువ మున్నగు వాటితో పోరాటం సాగించి, తమ వునికిని కాపాడుకోవడానికి ఆదిమానవు లెలా సంఘర్షణలకు లోనయ్యారో చిత్రీకరించబడింది. అతిత్వరలో "నల్లమల" అడవుల్లో ఇంకొన్ని ముఖ్య సన్నివేశాలను తీస్తారట.

"నెల్లు" (మళయాళం) చిత్రంలో నాయికగా నటించిన కనకదుర్గ పై చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. బసవరాజు అనే కొత్త యువకుడు మరో ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు.

పి. యస్. ప్రకాష్ ఛాయాగ్రహణం, సత్యం సంగీతం, వాలి కళ, మోహన్ కూర్పును సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సంచలన చిత్రంగా రూపొందించడానికి సర్వవిధాలా కృషి చేస్తున్నారు దర్శకుడు జి. కె. మూర్తి.

వాణిశ్రీ ద్విపాత్రాభినయం

ప్రముఖ నిర్మాత డి. వి. యస్. రాజు రంగుల్లో నిర్మించిన "జీవనజ్యోతి" చిత్రంపై ప్రేక్షకులు ఎక్కువ ఆశలు పెట్టుకొని యున్నారు. వారి ఆశలు ఫలప్రదం అయ్యేవిధంగా యీ చిత్రం తయారైంది. దర్శకుడు కె. విశ్వనాథ్ విశిష్టత చిత్రం అంతటా అగుపిస్తుంది.

ఆంధ్రుల అగ్రనటి వాణిశ్రీ తల్లిగా, కుమార్తెగా పోటీపడి నటించింది. అందాల నటుడు శోభన్‌బాబు అందంగా నటించారు. ముఖ్యపాత్రలను సత్యనారాయణ, శుభ, అల్లు రామలింగయ్య, నిర్మల, బేబి వరలక్ష్మి పోషించారు. రాజబాబు–రమాప్రభల హాస్యంలో థ్రిల్ వున్నది. సముద్రాల రచనలో సారస్యం, రాము ఛాయాగ్రహణంలో చక్కదనం వున్నాయి.

"జీవనజ్యోతి" చిత్రం యొక్క పాటలన్నీ మార్కెట్టులో హాట్ కేకుల్లాగా అమ్ముడవుతున్నాయి. విన్న వారందరూ అన్ని పాటలు బాగున్నాయి అంటున్నారు. ఈ చిత్రానికి మహదేవన్ తన మహత్తును చూపెట్టారు.

ఉత్తమాభిరుచి వున్న డి. వి. ఎస్. రాజు, వుత్తమ అంశాలుగొన్న "జీవనజ్యోతి" చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి రామలక్ష్మి రాసిన "ఆడది" నవల ఆధారం, విజయాపిక్చర్స్ విడుదల చేసే యీ చిత్రానికి విజయం చేకూరగలదు.

"బాబు"లో ఒక దృశ్యం



''పుట్టింటి గౌరవం''లో ఒక దృశ్యం

పాప తెచ్చిన పరిణామం

ఈ లోక మెంత విడ్డూరమైంది. కళ్లతో చూచిన ప్రతిదానికి ఒక కథ నల్లుతుంది. ఆ కథలో లేనిపోని కల్పితాలు సృష్టిస్తుంది. నిజాన్ని తెల్సుకోకుండానే, నిందలువేసి, వేడుక చూస్తుంది. ఇలాంటి పాపిష్టి లోకంలో ''మనస్సాక్షి''కి అనుగుణంగా నడచుకుంటే చాలు. ఎవరేమనుకున్నా ఫరవాలేదు అనే వ్యక్తికి తావెక్కడుంటుంది ?

రవి దిక్కూమొక్కూలేని ఓ పసిపాపను చేరదీసి, తన రక్షణలో వుంచుకుంటాడు. ఈ సంఘటన రవి తండ్రిని, రవి ప్రియురాలిని కలవరపెట్టింది. నిజాన్ని విచారించకనే రవిని అపార్థం చేసుకున్నారు. అపోహపడ్డారు. తత్ఫలితంగా అతని జీవితం కలతల పాలైంది. కానీ ''మనస్సాక్షి'' అతన్ని వూరడించింది. ఏ నాటికైనా నిజం తెలుస్తుంది అని ఓదార్చింది. ఇలా న్యాయా న్యాయ సంఘటనల మధ్య జరిగే సంఘర్షణల సారాంశమే సీతారామాంజనేయ మూవీస్ వారు నిర్మిస్తున్న ''మనస్సాక్షి'' చిత్రం. అమరా రామసుబ్బారావు నిర్మిస్తున్న ఈ చిత్రం దాదాపు పూర్తికావచ్చింది.

పి. సాంబశివరావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి జె. వి. రాఘవులు సంగీతాన్ని, ఆదుర్తి నరసింహమూర్తి రచన్ను, గోపీకృష్ణ ఛాయను, అంకిరెడ్డి కూర్పును, నిర్వహిస్తున్నారు.

జానకి, కృష్ణ, జగ్గయ్య, భారతి, గిరిబాబు, ఉష, మిక్కిలినేని, కాంతారావు, త్యాగరాజు, పుష్పకుమారి, నాగేష్, అనిత ప్రధాన పాత్రలను ధరిస్తున్న ఈ చిత్రానికి బాబురావు, కొలిసెట్టి శివప్రసాదరావు సహ నిర్మాతలు.

చెవిటిమాలోకం

నవ్వించే పాత్రలను పోషించి, ప్రేక్షకులను మెప్పించగల ప్రజ్ఞ రమాప్రభకు వున్నది. నవ్వించే పాత్రలను మాత్రమే కాక, కవ్వించేవాటిని, ఏడిపించే వాటిని కూడా అంతే ప్రతిభతో రమాప్రభ పోషించగలదు.

లలితా మూవీస్ వారి ''చల్లనితల్లి'' చిత్రంలో రమాప్రభ చెవిటిమాలోకం పాత్రను పోషించింది. ఈమె భర్తగా రాజబాబు నటించారు. భర్త చెప్పేది ఏదీ యీమెకు వినపడదు. తనకు తోచింది చెప్పి సంతృప్తిపడే రకం.

''చల్లనితల్లి'' గా అంజలీదేవి అపూర్వంగా నటించిన యీ చిత్రంలో కొత్త జంట సుమిత్ర — విజయకాంత్ హుషారుగా అగుపించారు. ఇద్దరి నటనలో ''నాచురాలిటి'' కనిపిస్తుంది. ఇందులో యశస్వి రంగారావు, సూర్యకాంతం, అల్లురామలింగయ్య, ధూళిపాళ, జయంతి, పుష్పకుమారి మరియు కాంతారావు చేపట్టిన పాత్రలకు న్యాయం చేశారు.

బలమైన కథ, బిగువైన కథ, అందరినీ ఆకట్టుకునే కథగా దీనిని ముక్కపాటి మధుసూదనరావు రాశారు. పదునైన సంభాషణలను గొల్లపూడి సమకూర్చారు.

''చల్లనితల్లి'' చిత్రానికి రాజేశ్వరరావు యస్సెట్ అని చెప్పాలి. సెల్వరాజ్ ఛాయాగ్రహణం, చలం కళా దర్శకత్వం, గురుదేవ్ సహాయ దర్శకత్వం బాగా సహకరించిన యీ చక్కటి చిత్రానికి కె. ఎస్. రామిరెడ్డి నిర్దేశకుడు. జగదీష్‌చంద్రప్రసాద్ నిర్మించిన యీ చిత్రానికి అన్నపూర్ణా పంపిణీదారులు.

సుమిత్ర భవిష్యత్తు

''చల్లనితల్లి'' చిత్రంలో సుమిత్ర నటన అందరినీ ఆకర్షించగలదు. అన్నిరసాలను సమర్థవంతంగా పోషించగలదు. మోతాదు మించకుండా, మితంగా నటించి నటనలో సహజత్వాన్ని చూపెట్టగలదు.సంభాషణలనుకరెక్టుగా మింగుతోపలుకగలదు.

ఇన్ని యోగ్యతలను బడసిన సుమిత్రకు భవిష్యత్తు బలే జోరుగా వుండగలదు. విషయంలేని వ్యక్తులకు యీమె ప్రవేశం భయభ్రాంతులను కలిగించినా ఆశ్చర్యపడనక్కరలేదు.

ఈమెకు ప్రస్తుతానికి అయిదు చిత్రాలలో నాయిక ఆఫర్లు వున్నాయి. మంచివి మాత్రమే అంగీకరించడానికి సుముఖంగా వున్నట్లు తెలిసింది. (సముచిత నిర్ణయం.)



''జీవనజ్యోతి''లో సత్యనారాయణ, శుభ

అందరూ మంచివారే

జెమినీ సంస్థ నిర్మించిన యీ వర్ణ చిత్రం తెలుగునాట సంవత్సరాదినాడు విజయయాత్ర సాగించబోతున్నది.

కన్నడంలో అఖండ విజయాన్ని సాధించిన "భూతయ్య మగ అయ్యు" యొక్క తెలుగురూపమే "అందరూ మంచివారే."

ఈ చిత్రంలో శోభన్, మంజుల, జయంతి, ధూళిపాళ, లోకేష్, కె. వి. చలం ముఖ్య తారా గణం. ఇందులో త్యాగరాజు బహు కష్టమైన భూమికను ధరించారు. ఇంతవరకు ఆయన ధరించిన పాత్రలన్నీ "భూతయ్య" ముందు బలాదూర్. రషస్ చూపినవాళ్ళు బలేగా వుందని త్యాగరాజును మెచ్చుకొన్నారు.

నవ్యతకోసం నిరీక్షించే ప్రేక్షకులకు ఈ చిత్రం ఆశను, ఆనందాన్ని యివ్వగలదు. ఈ చిత్రానికి మాటలను రచించిన డి. ఆర్. రెడ్డిది దొడ్డ కలమని చెపుతున్నారు. కుమార్ సంగీతం మధుర మధురంగా వున్నదట.

ఈ చిత్రంకోసం మైసూరు సమీపాన ఒక గ్రామాన్ని నిర్మించారు నిర్మాత బాలన్. ఈ చిత్రానికి దర్శకుడు బాలన్‌గారే. నవయుగ విడుదల.

అపజయం ఎరుగని జంట

నటసామ్రాట్, విక్టరీ కలిసి పనిచేసిన చిత్రాలకు ప్రజాదరణ, ప్రజామోదం అధికంగా లభించియున్నది. నాగేశ్వరరావు నటించిన పదకొండు చిత్రాలకు మధుసూదనరావు దర్శకుడిగా పని చేశారు. ఒక్క చిత్రం తప్ప మిగతావన్నీ నిర్మాతలకు లాభాలను ఆర్జించిపెట్టాయి.



"బలిపీఠం"లో

వైకుంఠపాళి

సాత్విక ప్రధానమైన పాత్రలకు శారద పెట్టిందిపేరు. కరుణరస పోషణలో ఊర్వశి అందె వేసిన చేయి. ఇది ముమ్మాటికీ నిజము అని నిరూపించే విధంగా "వైకుంఠపాళి" చిత్రంలో శారద గొప్పగా నటించింది. రామకృష్ణా ఆర్ట్స్ వారు నిర్మిస్తున్న యీ కుటుంబగాథా చిత్రానికి కె. బాపయ్య దర్శకుడు. రంగనాథ్ కథానాయకుడు.

ఈ చిత్రానికి పద్మరాజు కథను, మాటలను రాశారు. మహదేవన్ సంగీత దర్శకుడు గాబట్టి, మూడు పాటలు హిట్ అయ్యే అవకాశం వున్నది.

"వైకుంఠపాళి" చిత్రంలో నాగభూషణం ధరిస్తున్న పాత్రలో ప్రత్యేకత వున్నది. ఇతర పాత్రలను గుమ్మడి, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, సాక్షిరంగారావు, కె. విజయ, పుష్పలత, శాంత పోషించారు.

అందరినీ ఆకర్షించే అంశాలు ఎన్నోవున్న "వైకుంఠపాళి" చిత్రాన్ని రామకృష్ణారెడ్డి నిర్మిస్తున్నారు. లక్ష్మి విడుదల.

నాగభూషణంకు ఓమ్‌జీ ప్రశంస

ప్రముఖ హిందీ నటుడు ఓమ్‌ప్రకాష్ గత వారం మదరాసులో వున్న సమయాన, రవి ఆర్ట్ థియేటర్స్‌వారి "భాగస్తులు" చిత్రాన్ని చూడడం జరిగింది.

చిత్రాన్ని ఆద్యంతం ఎంతో ఆసక్తితో ఆయన చూశారు. ఒక్క నిమిషం కూడా విసుగును ప్రదర్శించలేదు.

చిత్రం చూచొచ్చి నాగభూషణంను కౌగిలించుకొని, బ్రహ్మాండంగా నటించినట్లు ప్రశంసించారు. "ఇట్ యీజ్ ఎ ఫ్లెలెస్ పిక్చర్" అని మెచ్చుకొన్నారు.

భీమ్‌సింగ్‌గారి దర్శకత్వం "ఏ వన్" అన్నారాయన. కోదండపాణి సంగీతాన్ని మరీ మరీ మెచ్చారు. జయంతి నటనకు మంచి మార్కు లిచ్చారు.

ఒక మంచి చిత్రాన్ని చూచిన సంతృప్తిని ఓమ్‌జీ వెల్లడించారు.

అందరినీ సంతృప్తి పరచగల కథాబలం వున్న "భాగస్తులు" చిత్రానికి ప్రేక్షక బలం లభించ గలదు.



"వయసు మనసులు"లో అనిల్ కుమార్, అమృత

లలితని మరపించిన జయసుధ

ఈ మధ్య ఒక విచిత్ర సంఘటన జరిగింది.

ఏ. వి. కె. ప్రొడక్షన్స్‌వారి "లక్ష్మణ రేఖ"ను ఆయినంతవరకు చూశాను. ఎంతో సంతృప్తిని యిచ్చింది కథలో నీతిపాలు ఎక్కువగా వుంది.

హీరోయిన్ పాత్రను జయసుధ పోషించింది. ఆనాటి "దేవదాసు"లోని లలితను యీనాటి "లక్ష్మణ రేఖ"లో జయసుధ మరిపించింది.

సముద్రాల రామానుజుని రచనలో పదును, సత్యం సంగీతంలో తీపి చిత్రానికి అలంకారాలనక తప్పదు.

ఈ చిత్రంలో చంద్రమోహన్‌ది విలన్ వేషం. మురళీమోహన్‌ది హీరో వేషం.

జడ్జిగా గుమ్మడి, యీ చిత్రానికి జీవనాడిగా నటించారు. సుమ పర్వాలేదనిపించింది. ఛాయాదేవిది కరెక్ట్ వేషం.

ఆడది అదుపు అజ్ఞాత అధిగమిస్తే, వాటిల్లే కష్ట నష్టాలు ఎలా వుంటాయో ననెడి నిజాన్ని చెప్పే చిత్రం "లక్ష్మణ రేఖ". ఇట్టి కథను ఎన్నుకున్న నిర్మాతలు కృష్ణారావు, షణ్ముగం అభినందనీయులు. ఈ చిత్ర దర్శకుడు గోపాలకృష్ణ, గట్టివాడే. గౌతమీ వెంకటరత్నం నిర్వహణలో నిర్మితమయ్యే యీ చిత్రానికి ప్రేక్షక ఆదరణ లభించ గలదు.

ఊటీలో పూజ షూటింగు

ఏ. వి. ఎమ్. చెట్టియార్‌గారి తనయులు మురుగన్ -కుమరన్ దర్శకత్వం నెరపుతున్న మొదటి తెలుగు చిత్రం "పూజ" షూటింగు ఊటీలో పది రోజులపాటు జరిగింది.

సుందరతర ప్రదేశాలతో, ప్రకృతి రామణీయకతతో శోభిల్లే ఊటీలో మూడు పాటలు చిత్రీకరించబడ్డాయి, ఈ షెడ్యూలులో రామకృష్ణ, కుమారి మంజుల పాల్గొన్నారు.

వాణిశ్రీతో రామకృష్ణ

హీరోగా నటిస్తున్న మొదటి చిత్రం యిది. ఈ చిత్రంలో వాణిశ్రీ విశిష్టమైన పాత్రను పోషిస్తున్నది. మిగతా పాత్రలను సావిత్రి, కాంతారావు, మిక్కిలినేని, కె. వి. చలం పోషిస్తున్నారు.

కన్నడంలో అఖండ విజయాన్ని సాధించిన "ఎరడు కనసు" యొక్క తెలుగు రూపమే "పూజ." ఈ చిత్రానికి ఎస్. ఆర్ నంది మాటల రచయిత.

ప్రప్రథమంగా దర్శకత్వం చేపట్టిన సోదర ద్వయానికి ప్రజాదరణ లభించుగాక!

ఎవరు పెట్టిన పేరో!

రామకృష్ణ అన్న పేరు తల్లిదండ్రులు పెట్టారో, లేక స్నేహితులు వుంచారో తెలియదుగాని, ఎవరు పెట్టినా, వాళ్ల దూరదృష్టి కానవస్తుంది. ఎందుకన.

ఆ పేరులో రాముడు మరియు కృష్ణుడు కలిసివుండడం, ఆ రెండు పురాణ పాత్రలకు సరిపడే సరుకు, అతనిలో వుండడం విశేషం కాదా?

రాముడుగా, కృష్ణుడుగా ఎంత ముద్దుగా, ఎంతముచ్చటగా వుంటాడో మహీజా ప్రకాశరావు తన "యశోదా కృష్ణ" ద్వారా చూపించారు.

ఇప్పుడు రామకృష్ణను కృష్ణుడుగా యిద్దరు పెట్టుకొన్నారు. ఒకతను రాముడు పాత్రను వెయ్యమని కోరుతున్నాడు.

"నటరత్న" తరువాత "రామ – కృష్ణ" పాత్రలను వెయ్యదగిన నటుడు రామకృష్ణ అని జనం చెపుతున్నారు.

నూజివీడు గాథకు సినిమారూపం

ఆంధ్రదేశంలో "నూజివీడు" పేరు వినని వారుండరు. సాహసానికి, సానుభూతికి వాసికెక్కింది ఆ గడ్డ. అక్కడి మేకలుసైతం తోడేళ్ళను ఎదిరించేవట. ఒకానొక సమయంలో నువ్వుల చేనులో ఒక మేక తోడేలును ఎదిరించి పోట్లాడిందట. ఇది గమనించిన ఆ సంస్థాన స్థాపకుడు అక్కడే కోటను కట్టి, ఆ మేక పేరునే తమ ఇంటిపేరుగా పెట్టుకున్నారట. ఆ నువ్వుల చేనే క్రమంగా నూజేడు — నూజివీడుగా మారింది.

సామాన్య జంతువుకే అంతటి పౌరుష, పరాక్రమము లుంటే ఇక అక్కడి పద్మనాయక వీరుల సంగతి వేరే చెప్పాలా! వాణిజ్యానికని వచ్చి, రాజ్యాన్ని దోచుకున్న తెల్లవారిని తెగువతో ఎదిరించి పోరాడమే కాదు, వారికి సింహస్వప్న మయ్యారు. ఆనాటి నూజివీడు ప్రభువు నారయ అప్పారావు ఆనాడే మన్యంలోని గిరిజనుల సాయంతో గెరిల్లా యుద్ధం (దాడులు, పితూరీలు) కావించారట. తెల్లవారి ఆటలు ఏమీ సాగలేదు అప్పారావు ముందు. తుదకు నారయ అప్పారావుగారికి, వారి తనయుడు ధర్మాప్పారావుగారికి మధ్య చీలిక తేర్పరచడానికి ప్రయత్నించింది బ్రిటిష్ ప్రభుత్వం. ఇలా ఎన్నో విధాలుగా భారతీయులను హింస పెట్టదలంచిన ఆంగ్లేయులను గజ గజ లాడించింది నూజివీడు సంస్థానం. అట్టి నూజివీడు సంస్థాన గాథను శ్రీ రాజరాజేశ్వరీ మూవీస్, సెన్ట్రల్ బాబ్ వారు చిత్రంగా రూపొందిస్తున్నారు.

సత్యనారాయణ, జగ్గయ్య, కాంతారావు, త్యాగరాజు, ముక్కామల, రావి కొండలరావు, చిత్రంలోని ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఓ. యస్. ఆర్. ఆంజనేయులు దర్శకత్వం వహిస్తూ, ఆరుద్ర రచన సాగిస్తూ, బి. కొండలరావు నిర్వహణలో నిర్మింపబడుతున్న ఈ చిత్రానికి టి. యం. కె. మూర్తి, జె. పి. రావు నిర్మాతలు.



"వైకుంఠపాళి"లో శారద, రంగనాథ్

సినిమా వైభవం

హాస్యనటుడు పద్మనాభం తలపెట్టిన చిత్రం పేరు యిది. ఈ పేరు పెట్టడానికి గల కారణాన్ని ఆయన వివరించారు.

తెలుగు సినిమా తారలు ఆంధ్రదేశంలో వినోద ప్రదర్శనలిచ్చారు. వేలమంది వాటిని వీక్షించారు.

ఆ ప్రదర్శన లన్నిటిని మదరాసు స్టుడియోలో ఏర్పాటుచేసి, వాటిని చిత్రంగా నిర్మించడానికి పద్మనాభం పూనుకొన్నారు.

ప్రేక్షకులు అభిమానించే తారలు పాల్గొన్న వినోద ప్రదర్శనలను అందరికీ చూపగల సాధనం సినిమా అవడంచేత, యీ కార్యాన్ని తలపెట్టినట్టు రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ అధినేత మురళి చెప్పారు.

ప్రదర్శనలో పాల్గొనని తారలు

తెలుగు సినిమా నటీనటుల సంఘం వారి వినోద ప్రదర్శనల కార్యక్రమంలో పాల్గొనని ప్రముఖులు కొందరున్నారు.

ఆంధ్రులు అధికంగా అభిమానించే అందాల శోభన్‌బాబు, చిత్ర చిత్ర ప్రవర్ధమానుడవుతున్న కృష్ణంరాజు, ఎదుగుతున్న రామకృష్ణ, బహుముఖ ప్రజ్ఞావంతుడగు, జగ్గయ్య, గ్లామర్ క్వీన్ మంజుల, గృహిణుల తార చంద్రకళ, క్యారెక్టర్ నటి జయంతి, వర్ధమాన తార రోజారమణి. మున్నగు ముందడుగు తారలు షూటింగుల వత్తిడివల్ల మొన్నటి ప్రపంచ తెలుగు మహాసభల సహాయ కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు.

— శ్రీనివాస్



సీరియల్

అహం - అనురాగం

జి. పరిమళా సోమేశ్వర్

(గత సంచిక తరువాయి)

రఘు ఆటెండరు ఉద్యోగంలోనే ఉన్నాడు. కాని ఒకరోజు హఠాత్తుగా వచ్చి ‘‘వదినా! నేను ఎమ్మే ఫస్టుక్లాసులో ప్యాసయ్యేను’’ అని చెప్పగానే శ్యామల ఆశ్చర్యానికి అవధులు లేవు.

‘‘నేను ఉద్యోగంలో చేరినా చదువు మానుకో లేదు వదినా! నైట్ కాలేజీలో బియ్యే మూడవ సంవత్సరం పూర్తి చేసి తరువాత ఎమ్మేకూడా ప్రైవేటుగా చదివేను. కాని ఎమ్మే ప్యాసయ్యేవరకు నీకీ సంగతి తెలియకూడదని అంతా రహస్యంగా ఉంచేను. ఏమీ అనుకోకు’’ అన్నాడు రఘు క్షమాపణ వేడుకుంటున్నట్లు.

శ్యామల కళ్లు నీళ్లతో నిండినయ్. ‘‘ఇందులో అనుకోవటానికి ఏముంది రఘూ! ఇంత గొప్ప పని చేసినందుకు నిజంగా నేను గర్వపడుతున్నాను. నీలోని పట్టుదల, నిగ్రహం చిన్న ఉద్యోగం చేస్తూకూడా పెద్ద చదువులు చదవటానికి కావలసిన ఓర్పు, ఆసక్తి ఉండటం – యివన్నీ నన్ను సంతోష పెడుతున్నయ్. తప్పక నీకు మంచి ఉద్యోగం దొరుకుతుంది. నీ కృషికి తగిన ఫలితం తప్పక లభిస్తుంది’’ అన్నది.

‘‘నాకు ఐ. యే. ఎస్. పరీక్షకు కట్టాలని ఉంది వదినా! వచ్చే జులైలోనే పరీక్షలు. నేనూ, మా ఫ్రెండు ఒకతనూ కలసి ఆ రెండు నెలలూ కష్టపడి చదవాలని, దానికోసం వేరే రూములో ఉందామని అనుకుంటున్నాం. ఎప్పుడో అవసరమైతే తప్ప యింటికి రాను. నా గురించి గాభరాపడకు’’ అన్నాడు రఘు.

‘‘ఇంతటి ప్రయోజకుడిని గురించి యింక గాభరాపడేదేముంది రఘూ! అలాగే వెళ్ళు. నీకు నా సహకారం, ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటయ్’’ అన్నది శ్యామల.

రఘు వెళ్లిపోయేక శ్యామల చాలాసేపు అతనిని గురించే ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. రఘులో యీమధ్య యేదో మార్పు వస్తున్నట్లు ఆమెకు తెలియకపోలేదు. కాని ఆ మార్పుకి కారణా లిదమిద మని తేలలేదు. నెలలు గడుస్తున్నకొలదీ రఘుకి శ్యామలమీద గల ద్వేషం అంతరించసాగింది.

లోతుకుపోయిన కళ్లతో, దైన్యం ఉట్టిపడే ముఖంతో, నిరాడంబరమైన దుస్తులతో వున్న శ్యామలను చూసినప్పుడల్లా రఘు మనసు కలుక్కుమనేది. వదిన తనూహించుకున్నంత దుర్మార్గురాలేం కాదని అతనికి తెలియవచ్చింది.

అంతేకాదు. భర్తకోసం ఆమె పరితపించటం, అతని ఫొటోను ఆమె నిత్యం పూజించటం, అతనిని గూర్చిన తలపులలోనే జీవిస్తూ మామూలు జీవితం యెడల విముఖత చూపటం యివన్నీ చూసేక తనని యింతగా ప్రేమించే భార్యని వదిలి కోపంలో యిల్లు వదిలిపోవటంలో అన్నయ్యే పొరపాటు చేసేడేమో ననిపించేది అతనికి.

ఆమె చేసినది తప్పే కావచ్చు. కాని ఆమె అనుభవిస్తున్న శిక్ష మాత్రం ఆమె నేరానికి పదింతలుంది. ఇది చాలా అన్యాయం అనుకునేవాడు రఘు.

రాము బియ్యే ప్యాసయ్యేడు. ఎమ్మే చదివిస్తానన్నది శ్యామల. కాని అతను ఒప్పుకోలేదు. ‘‘ఇంత వరకు నువ్వు నాకు చేసిన సహాయం చాలు. ఇకనుండైనా నన్ను ఋణవిముక్తుణ్ణి చెయ్యి. ఏదో ఉద్యోగం చేసుకుంటాను.’’ అన్నాడు వినయంగా రాము.

అతని మాటలలో కృతజ్ఞతతోపాటు ఏదో పట్టుదలకూడా వుంది. అది గమనించిన శ్యామల యింక అతనిని బలవంతపెట్టదల్చుకోలేదు.

రాము ఉద్యోగంకోసం చాలా ప్రయత్నాలు చేసేడు. కాని ఎక్కడా దొరకలేదు. వదినమీద ఆధారపడి వూరికే తినటానికి అతనికి ఎంతో బాధగా వుండేది. ఏదో ఒక వుద్యోగం కనీసం ప్యూన్ వుద్యోగమైనా సంపాదించి నెలనెలా తను కష్టపడి సంపాదించిన జీతం డబ్బులను వదిన చేతిలో పెట్టాలని అతనికెంతో కోరికగా వుండేది. కాని అతని చిన్న కోరిక తీరటం ఎంత కష్టమో తెలిసిరావటానికి ఎంతోకాలం పట్టలేదు.

చదువుకుంటున్న రోజుల్లో అంతగా తను వదినమీద ఆధారపడుతున్నానన్న బాధ అతనికి వుండేదికాదు. డిగ్రీ చేతికి వచ్చేక, మేజరు అయిన తను ఒక ఆడదాని సంపాదనమీద బ్రతకవలసి వస్తోందే అని ఎంతగానో అభిమానపడేవాడు రాము.

రాము మనసులో జరుగుతున్న ఘర్షణను శ్యామల గ్రహించకపోలేదు. అతని మనసు ఎంత సున్నితమైనదో ఆమె ఈ మూడు సంవత్సరాలలోనూ బాగా గ్రహించింది. రాములో చాలావరకు రవి పోలికలున్నయ్. రవిలాగానే చాలా తక్కువగామాట్లాడతాడు: ప్రతి విషయాన్నీ ఎక్కువగా ఫీలవుతాడు.

రఘు అలాకాదు. మనసు మంచిదే అయినా చాలా మొరటుగా మాట్లాడతాడు. తను మనసులో అనుకునే ప్రతి విషయాన్నీ నిర్మొహమాటంగా పైకి చెప్పేస్తాడు.

అందుకే శ్యామలకు రఘుతో మాట్లాడటమంటే అంత బాధనిపించదు. అతని ఉద్దేశ్యమేమిటో అతని ప్రవర్తనలో, మాటల్లో స్పష్టంగానే తెలిసిపోతుంది.

రాములాటి వ్యక్తులతో చాలా సున్నితంగా ప్రవర్తించాలి. తను అనే ప్రతిమాట అతనిమీద ఎప్పుడు ఎలాటి ప్రభావాన్ని చూపుతుందోనని అనుక్షణం భయపడుతుంటుంది శ్యామల.

ఇలాగే మరికొన్ని నెలలపాటు నిరుద్యోగిగా వున్నాడంటే రాము పిచ్చివాడవటమో లేదా అన్నలాగా యింట్లోనుండి పరారీ అవటమో భయం అనుకునేది శ్యామల. అందుకే అతని వుద్యోగం కోసం అతనికంటె ఆమే ఎక్కువ ప్రయత్నాలు చెయ్యసాగింది.

తనకు తెలిసిన వాళ్లందరితోనూ ‘‘మా అబ్బాయికి వుద్యోగం యిప్పించండి’’ అంటూ బ్రతిమాలే ధోరణిలో చెప్పేది. చివరికెలాగో తండ్రికి స్నేహితుడైన ఒక పెద్దమనిషి ద్వారా సెక్రటేరియట్‌లో ఉద్యోగం యిప్పించింది రాముకి.

అతను వుద్యోగంలో జాయినవటానికి వెళ్ళబోయే ముందు వంగుని వదిన పాదాలను స్పృశిస్తుంటే ఆమె కళ్లలో నీళ్లు నిండినయ్. ఆ కన్నీళ్లలో ఆనందం వుంది. తృప్తి వుంది. వాత్సల్యం వుంది. అన్నిటికన్న మిన్నగా ఒక పెద్ద బరువు గుండెమీద నుండి దిగిపోయిందన్న భావం వుంది.

లక్ష్మి ఎమ్మెస్సీ బోటనీ సబ్జక్టుతో చదువుతోంది. బియస్సీ వరకు ఆమె శ్రద్ధగానే చదివేది. వదిన మాటలను అక్షరాలా నిర్వహిస్తున్నట్లు కనపడేది. కాని ఎమ్మెస్సీలో చేరినదగ్గర నుండి ఆమెలో కొంత అహంకారం, ఆడంబరత చోటు చేసుకోసాగినయ్.

ఆమె సహజ సౌందర్యం వయసుతోపాటు యినుమడించటం, ఆమె నేర్చిన విద్య, ఆమె వ్యక్తిత్వానికి కొంత ఆకర్షణని చేకూర్చటం ఆమె అహంకారానికి కారణాలైనయ్. కాలేజి వాతావరణానికి, యూనివర్శిటీ వాతావరణానికి ఎంతో తేడా వుంది. కాలేజీలో ఎన్ని అలంకరణలు చేసుకున్నా, ఎలాటి ప్రవర్తనగలవారైనా లెక్చరర్ల ముందు విద్యార్థినులు తప్పనిసరిగా కొంత వినయ విధేయతలను కనబరచవలసి వుండేది. లెక్చరర్లు కూడా విద్యార్థినులను వయసులో, అనుభవంలో,

జరిగిన కథ 14: స్త్రీల కళాశాల లెక్చరర్ శ్యామల, విద్యార్థినులతో నెహ్రూ జూలాజికల్ పార్కుకు వెళ్లివచ్చి, అక్కడ తనను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తి బి. ఎ. తప్పిన పేద నిరుద్యోగని అతనిద్వారా తెలుసుకుంటుంది. చంద్రను పెళ్లి చేసుకోవటానికి కూతురు శ్యామల నిరాకరించగా దిగులుతో ఆరోగ్యం చెడి మరణిస్తారు వెంకటేశ్వరరావుగారు. చంద్ర హెచ్చరిక లెక్కచేయక రవినే వివాహం చేసుకుంటుంది శ్యామల. ఇతరుల సూటిపోటి మాటలవల్ల మనస్తాపం చెందిన శ్యామల వత్తిడితో అయిష్టంగా బి. ఏ. పరీక్షకు కట్టి తప్పుతాడు రవి. వుద్యోగం పోయి మానసికంగా దిగజారిపోయిన రవి– శ్యామల తొందరపాటుతనంవల్ల ఇల్లు విడిచి వెళ్లిపోతాడు. తన తొందరపాటుకు పశ్చాత్తాపపడ్డ శ్యామల బాబులో రవిని చూసుకుంటూ, రవి కుటుంబాన్ని ఆదరిస్తుంది. ఇంట్లోంచి వచ్చేసి మద్రాసు బయల్దేరిన రవికి రైల్లో సినీ రచయిత అశ్వనిబాబుతో పరిచయ మవుతుంది. రవిని తనతోపాటు తీసుకు వెళతాడు అశ్వని.

విజ్ఞానంలో వారు తమకంటె చాలా చిన్నవారు అన్న భావాన్ని వ్యక్తపరుస్తారు.

కాని యూనివర్శిటీలో అలాకాదు. ప్రొఫెసర్లు తనక్రింద చదువుకునే పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్టూడెంట్లను పిల్లలుగాకాక స్నేహితులుగా చూస్తారు. వాళ్ళ మానసికంగా, శారీరకంగా ఎదిగినవారు అన్న భావాన్ని తమ ప్రవర్తనలో కనబరచి, వారిని గౌరవిస్తారు. అది చూసేక చాలామంది విద్యార్ధులు తాము చాలా గొప్పవారమనీ, రెండేళ్ళ గడచేక తాము కూడా అంతటివారు కాబోతున్నామనీ భావిస్తూ తమకు తాము లేనిపోని వ్యక్తిత్వాన్ని ఆపాదించుకుంటారు.


లక్ష్మికూడా అలాటి తరగతికి చెందిన విద్యార్ధినే! యూనివర్శిటీలో చేరుతూనే తాను చాలా పెద్దదాన్నైపోయేనని, తనకి పూర్తి స్వేచ్ఛ లభించిందనీ భావించసాగింది.

అందునా యూనివర్శిటీలో ఆడ, మగ అన్న భేదం లేకుండా అందరూ కలివిడిగా తిరగటం

అహం – అనురాగం

చిన్నతనంనుండి ఆడపిల్లల పాఠశాలలలో చదివిన లక్ష్మికి వింతగా అనిపించేది.

ఎమ్మెస్సీ మొదటి సంవత్సరం పూర్తయేసరికి ఆమెకు చాలా కొత్త కొత్త విషయాలు తెలిసినయ్. కాస్త కంటికింపుగా కనపడే ప్రతి అమ్మాయివెంటా ఒక బోయ్‌ఫ్రెండు వుంటాడనీ, అలా వుండటం ఆ అమ్మాయికి, అబ్బాయికీ యిద్దరికీ గౌరవప్రదమైన విషయమనీ ఆమెకు తెలిసింది. అంతేకాదు. ఇంట్లో నాలుగుగోడలమధ్యా కూర్చున్నవాళ్ళకే కులాలు, మతాలు పట్టింపు లుంటాయికాని యిలా విద్యాధికులైన యువతీ యువకులు కలసిమెలసి తిరిగే సమాజంలో అవన్నీ చాలా అర్ధహీనమైన విషయాలని ఆమె గ్రహించింది. క్రిష్టియన్ అబ్బాయి హిందువుల పిల్లతో స్నేహం చెయ్యటం, మహమ్మదీయ యువతితో హిందూ యువకుడు ప్రేమ సంభాషణలు జరపటం ఏమాత్రం విడ్డూరకరంగా కనపడవు అక్కడ.



అదంతా చూసేక యిరవై సంవత్సరాలుగా తాను ఎంతటి అజ్ఞానంలో వుండిపోయిందో అర్ధమయింది లక్ష్మికి.

అక్కడి విద్యార్ధులలో ఎవరి కులమేదో ఎవ్వరూ అడిగి తెలుసుకోరు. అదంత ముఖ్యమైన విషయంగా ఎవరికీ కనపడదు. ఎంతసేపూ ఎవరు ఎక్కువ మార్కులను సంపాదిస్తారు, ఎవరు ఆటలలో ప్రవీణులు, ఎవరు ఎక్కువ అందంగా వుంటారు? ఎవరు బాగా పాడతారు – యిలా ప్రతిభా విశేషాలను గురించి మాట్లాడుకున్నంతగా కుల మతాలలోని హెచ్చుతగ్గులను గురించి మాట్లాడుకోకపోవటం ఆమె గ్రహించింది.

ఫైనలియర్‌లోకి వచ్చేసరికి ఆమెకుకూడా ఒక బోయ్‌ఫ్రెండు దొరికేడు. అతని పేరు రాజు. చాలా చక్కగా పాటలు పాడుతూండేవాడు. తరచు రేడియో ప్రోగ్రాంలు కూడా యిస్తుండేవాడు. అతని కమ్మని కంఠం విని చాలామంది తప్పక అతనికి సినిమాలో ఛాన్సు వస్తుందనేవారు.

వాళ్ళు అలా అంటుంటే రాజుకన్న ఎక్కువగా లక్ష్మి గర్వపడేది. రాజు గొప్ప సినీ నేపథ్య గాయకుడైనట్లు, అతని భార్యగా తను అతనితో కలసి ఎన్నో సన్మానాలు పొందుతున్నట్లు కలలుకనేది.

కాని తన కలలను అతనికి చెప్పే చనువు మాత్రం యింకా ఏర్పడలేదు. రాజు లక్ష్మితో కాంటీనులో కూర్చుని ఎన్నో కబుర్లు చెప్పేవాడు. బొటానికల్ గార్డెన్సులో కూర్చుని కమ్మని పాటలు వినిపించేవాడు. రెండు మూడుసార్లు లక్ష్మి ఇంటికి వెళ్ళి ఆమె నోట్సులుకూడా తీసుకున్నాడు.

శ్యామల రాజును తమ యింటికి వచ్చినప్పుడు చూసింది. ఎందుకో ఆమెకు అతనిమీద సదభిప్రాయం కలగలేదు. అతనితోటి స్నేహం లక్ష్మిని ఎక్కడకు తీసుకుపోతుందోనని ఆమె భయపడసాగింది. ఆలస్యంచేస్తే పరిస్థితులు ఎలా పరిణమిస్తాయోనని ఒకసారి లక్ష్మిని దగ్గరకు పిల్చి మెల్లగా అడిగింది. "లక్ష్మి! రాజా ఎవరు?" అని.

"ఎవరేమిటి? అతను నా క్లాస్‌మేట్" అంది లక్ష్మి.

"అంతేనా? యింకా యేంకాదా?"

"రాజు నా ఫ్రెండ్."

"ఫ్రెండ్! ఏరకం ఫ్రెండ్?"


"ఫ్రెండ్సులోకూడా రకాలుంటారేమిటి?"

"ఎందుకుండరు? స్నేహాల్లో చాలా రకాలుంటాయి. అందులో మీది ఏ రకమైన స్నేహమని అడుగుతున్నాను."

"నీ మనసులో వున్నదేమిటో నా కర్ధమయింది. రాజు మామూలు స్నేహితుడు కాదు. అతనంటె నాకు చాలా అభిమానం. అతనంగీకరిస్తే అతనిని పెళ్ళి చేసుకుంటాను."

"అంగీకరిస్తే పెళ్ళి చేసికొంటావు. సరే. ఒకవేళ అంగీకరించకపోతే?"

ఆ ప్రశ్న లక్ష్మి అభిమానం మీదనే దెబ్బ తీసింది. నిజానికి తనని భార్యగా రాజు అంగీకరిస్తాడా లేదా అన్న విషయాన్ని తనెప్పుడూ ఆలోచించనేలేదు. ఒకవేళ అంగీకరించకపోతే యేమవుతుందోనన్న ఆలోచన ఇంతవరకు రానేలేదు.



CMGF-42-175 TL

అందుకే వదిన అలా సూటిగా ప్రశ్నించేసరికి ఆమె మనసుకి కష్టం తోచింది.

కాని వెంటనే లేని ధైర్యాన్ని తెచ్చుకుని "అతను అంగీకరించకపోవటమనే సమస్యే లేదు." అంది బింకంగా.

"సరే. ఐతే పెళ్లెప్పుడు?" శ్యామల కొంచెం కఠినంగానే అడిగింది.

"ఎప్పుడో ఎందుకు? నువ్వు ఊఁ అంటే రేపే చేసుకుంటాను." తెగించి చెప్పింది లక్ష్మి.

శ్యామల బిత్తరపోయింది.

"రేపేనా? చదువు పూర్తికాకుండానే పెళ్లి చేసుకుంటారా? ఆ అబ్బాయికి వుద్యోగం అదీ ఏమీ అక్కర్లేదా?" అనడిగింది.

"ఏం, వుద్యోగం లేకపోతే పెళ్లి చేసుకోకూడదా? అందరూ నీలాగానే వుంటారనుకోకు. నా భర్తకి వుద్యోగం లేకపోయినా నేనాయనను గౌరవించగలను." మాటమీద మాటగా యేదో అనేసిందికాని; కాని వెంటనే వదిన ముఖంలోని భావాలను చూసి గతుక్కుమంది లక్ష్మి.

రాబోతున్న దుఃఖాన్ని బలవంతాన ఆపి చిరునవ్వును తెచ్చిపెట్టుకుంటూ అన్నది శ్యామల "పోనీలే లక్ష్మీ! నన్ను చూసి చెడిపోకుండా కనీసం నువ్వైనా గొప్పదానివయ్యావు. నాకు చాలా సంతోషంగా వుంది. ఎలాటి పరిస్థితులలోనైనా నీ భర్తని గౌరవించి, ప్రేమించగల సంస్కారం నీలో వుండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను. కాని నీ భవిష్యత్తును గురించే నాకు బెంగగా వుందమ్మా! ఆ రాజును చూస్తే మామూలు అల్లరిచిల్లరి పిల్లవాడిలా వున్నాడేతప్ప నిన్ను వివాహం చేసుకునే వుద్దేశ్యం అతనికున్నట్లు నాకేం అనిపించటంలేదు. ఫైనలియర్ అయిపోయినాక ఎవరిదారిన వాళ్లు పోతారు. నువ్వే అనవసరంగా అతనిమీద ఆశలు పెంచుకుంటున్నావేమోననిపిస్తోంది నాకు. నీకంటె పెద్దదాన్ని. జీవితంలోని ఢక్కామొక్కీలన్నీ తిని వున్నదానిని. ఎందుకింతగా చెప్తున్నానో కాస్త ఆలోచించు. నిజంగా అతనికి నీమీద ప్రేమ ఉండి నిన్ను వివాహమాడే వుద్దేశ్యం అతని నోటి ద్వారా విన్నానంటే అంతకంటె నాకింకేం కావాలి? అతని వుద్దేశ్యం తెలుసుకున్న తరువాత తప్పకుండా నా చేతులతోనే నీ పెళ్లి జరిపిస్తాను" అంది శ్యామల.

ఆ మాటలకు సిగ్గుతో లక్ష్మి తల వంగిపోయింది. "వదినా! నన్ను క్షమించు. నిన్ననవసరంగా బాధపెట్టేను." అని ఆమెను క్షమాపణ వేడుకుందామనుకుంది. కాని మరీ సినిమా డైలాగులాగా వుంటుందని వూరుకుంది.

ఆ సంభాషణ జరిగిన తరువాత లక్ష్మి రాజును గురించి సీరియస్‌గా ఆలోచించటం ప్రారంభించింది. నిజంగా రాజుకి తనని వివాహమాడే వుద్దేశ్యం వున్నదా, లేదా? ఒకవేళ లేనట్లయితే వదిన ముందు తన పరువుకాస్తా పోతుందికదా! వదిన అన్నట్లు ఎమ్మెస్సీ పూర్తవగానే ఎవరిదారిన వాళ్లు పోతారు. ఇప్పుడే అతని మనసులోని సంగతి తెలుసుకోవటం మంచిది అనుకుంది లక్ష్మి.

మర్నాడు రాజును తమ యింటికి 'టీ'కి పిలిచింది.

అహం – అనురాగం

"వదినా! అతనిని పెళ్లి సంగతి అడగాలంటే నాకేమిటో భయంగా వుంది. నువ్వే అడుగు" అంది శ్యామలతో.

"నువ్వు భయపడే మగవాడితో జీవితాంతం ఏం కాపురం చేస్తావమ్మా?" అని మనసులోనే అనుకుని పైకిమాత్రం 'సరే'నంది శ్యామల.

ఫలహారం, టీ పూర్తయిన తరువాత శ్యామల రాజును వాళ్ల యింటి సంగతులన్నీ అడిగింది. అతను యింటికి పెద్దకొడుకనీ, అతనికి యిద్దరు తమ్ముళ్లు, యిద్దరు చెల్లెళ్లు వున్నారనీ తెలుసుకున్న తరువాత "మీ నాన్నగారికేం పని?" అనడిగింది శ్యామల.

"స్టేట్ బ్యాంకులో కాషియర్‌గా పనిచేస్తున్నారు" అని చెప్పేడు.

"మరి మీ నాన్నగారికీ అమ్మగారికీ అందరికీ సమ్మతమేనా?" అనడిగింది.

కైలాసవాస!

శ్రుతివేద్యా! జగదాద్యా!
శితికంఠా! సర్పహార! శ్రీకర! హర! ఆ
శ్రితవత్సల! శివ! భవ! జగ
పతి! మా గతి కనవదేల పాపవినాశా?

పాప పంకిలమయ్యెఁ ప్రపంచమెల్ల
ఋతువులన్నియుఁ దమ తమ గతులఁ దప్పె
మరుగు పడె మానవత్వమే నరులలోన
జీవితమె దుర్భరంబాయె నవనిపైన

దుష్టజనులఁ జంప, శిష్టుల రక్షింప
ఉర్విపైన ధర్మముద్ధరింపఁ
గదలిరమ్ము వడిగ కైలాసవాస! హే
శూలపాణి! రుద్ర! ఫాలనేత్ర!

— మహాభాష్యం నరసింహ శ్రీహరేష్

"ఏమిటి సమ్మతమయ్యేది?" ఆశ్చర్యంగా అడిగేడు రాజు.

"అదే ... మా లక్ష్మిని ... నువ్వు పెళ్లిచేసుకోవటం..." సందేహిస్తూనే అన్నది శ్యామల.

ఆ మాటలు వింటూనే చటుక్కున లేచి నిలబడ్డాడు రాజు.

"ఏమిటి మీరనేది? నేను — లక్ష్మిని పెళ్లి చేసుకోవటమా? మీకేమైనా మతిపోయిందా? లేక నన్ను అవమానపరచాలని చూస్తున్నారా?" అన్నాడు కోపంగా.

"ఇందులో నిన్ను అవమానపరచటానికేముంది బాబూ? మీయిద్దరూ కలసిమెలసి తిరుగుతున్నారు. లక్ష్మికి నీ మీద ప్రేమ వుంది. నీక్కూడా..."

"ఇంక ఆపండి అంతటితో. ప్రేమట ప్రేమ! ఏదో క్లాసుమేట్సుంకదా అని కాస్త చనువుగా తిరిగినంత మాత్రాన, మా స్నేహాన్ని ప్రేమగా మార్చి మా యిద్దరికీ ముడివెయ్యాలని చూస్తున్నారా? ఇప్పుడర్థమయింది మీ పన్నాగం. ప్రేమ పేరుతో నన్ను మోసగించి దమ్మిడీ కట్నంలేకుండా మీ అమ్మాయిని నా కంటగట్టటానికి మీరు నాకు వల వన్నుతున్నారు. ఏమండోయ్. నేను మీరనుకున్నంత అమాయకుణ్ణేం కాదు. ఇంతోటి రంభలు నాకు మా కులంలో దొరకరా? ఈమెను చేసుకునే ఖర్మ నాకేంపట్టింది? రేపు ఎమ్మెస్సీ పూర్తికానీయండి. ఉద్యోగం యిప్పించి, పాతికవేల కట్నంతోసహా పిల్లనివ్వటానికి పెద్దమనుషులు నాకోసం క్యూలో నిలబడివున్నారు. ఏమనుకుంటున్నారో" అంటూ ఆగకుండా బయటకు వెళ్లిపోయేడు రాజు.

లక్ష్మి ఎదురుచూడని ఆ సంఘటనకు తట్టుకోలేక మూర్ఛపోయింది.

శ్యామల ఆమె ముఖంమీద నీళ్లు చల్లి ఉపచారాలు చేసేక కొంతసేపటికి తేరుకుంది.


కళ్లు తెరుస్తూనే ఎదురుగా వున్న శ్యామలను కౌగలించుకుని "వదినా!" అంటూ బావురుమని ఏడ్చింది లక్ష్మి.

"ఊరుకో లక్ష్మీ! ఎందుకలా బాధ పడతావు? సంతోషించవలసిన సమయం యిది. మీ స్నేహం దారుణ ఫలితాలకు దారితీయకముందే నీకు అతని నిజ స్వరూపం తెలిసింది. అందుకు సంతోషించు" అన్నది శ్యామల.

"రాజు యింత సంకుచితుడని నేనూహించుకోలేదు వదినా! అతని కంఠం విని అతని హృదయం కూడా అంత మధురమైనదే ననుకున్నాను. అతనికి భార్యమీదకన్న ఆమె తీసుకువచ్చే కట్నం మీదనే గౌరవం ఎక్కువనీ, ప్రేమకన్న ఎక్కువగా అతనికి కులంమీదనే నమ్మకమనీ తెలియదు నాకు. నాతో చనువుగా ఉంటే నా కులంతో నిమిత్తం లేకుండా కేవలం నా రూపాన్ని గుణాలని చూసి నన్ను అభిమానిస్తున్నా డనుకుని భ్రమపడ్డాను" అంది లక్ష్మి.

"నువ్వలా భ్రమపడటమూ అసహజం కాదు. అతనలా మాట్లాడటమూ అసహజం కాదు. పిచ్చిపిల్లా! నీకు లోకాన్ని గురించి తెలిసినది చాలా తక్కువ. దేశంలో నూటికి తొంభైతొమ్మిదిమంది యువకులు రాజులానే ఉంటారు. వాళ్లకు పాశ్చాత్య విద్యవల్ల వంటబట్టిన వేష భాషలు, సంస్కారం కేవలం కుల మత వివక్షత లేకుండా అమ్మాయి లందరితోనూ కలసి మెలసి ఉండటానికి మాత్రమే పనికి వస్తున్నయ్. కాని వివాహ మనేసరికి అందరికీ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలమీదనే మక్కువ ఎక్కువ. స్నేహం చెయ్యటానికి ఎలాటి అమ్మాయైనా ఫరవాలేదు. వీలైతే శీలాన్నికూడా అప్పగించే అమ్మాయి కావాలనుకుంటారు. కాని భార్య అనగానే అందం ఉండాలి. ఐశ్వర్యం ఉండాలి. కట్నకానుకలు తీసుకురావాలి. అన్నిటికన్న మిన్నగా తమ కులం అమ్మాయి అవాలి. పుస్తకాల్లో, సినిమాల్లో ఎన్ని కబుర్లు చెప్పినా ఆచరణలోకి వచ్చేసరికి భారతీయు లందరివీ యింకా త్రేతాయుగం నాటి ఆలోచనలే! "కులంలో ఏముంది?" అని కబుర్లు చెప్తూనే తమ కులాన్ని దాటి పిల్లను వెతుక్కునే ధైర్యం లేని పిరికిపందలు నేటి యువకులు. అమ్మాయి తనతో కలసి జీవించగలదా లేదా అన్న ఆలోచన కంటె ఆమె తన జీవితమంతా సరిపడ ఆస్తి తీసుకువస్తుందా రాదా అన్న ఆలోచనే

(47వ పేజీ చూడండి)


తారకరామా పిక్చర్స్ వారి
కథానాయకుని కథ
దర్శకత్వం: డి. యోగానంద్
నిర్మాత: కె. డి. వి. ప్రసాద్, బి.ఎ
విజయా కంబైన్స్
VIJAYA

హైదరాబాద్ నోట్ బుక్

—తిరుమల రామచంద్ర

పుస్తకోత్సవం :

నేషనల్ బుక్‌ట్రస్ట్‌వారు ఫిబ్రవరి 7వ తేది నుంచి 10 రోజులపాటు అశోక్‌నగర్‌లోని నగర కేంద్ర గ్రంథాలయ భవనంలో జరిపిన సప్తమ పుస్తకోత్సవం నగరవాసులకు పండుగ అయిందంటే ఆశ్చర్యమేమీలేదు.

ఈ పుస్తకోత్సవంలో దాదాపు ఐదువేల పుస్తకాలు, వివిధ విషయాలకు సంబంధించినవి ప్రదర్శించబడినాయి. ఇవన్నీ 1973 జనవరి నుండి 1974 జనవరి వరకు ప్రచురితమైనట్టివి. కొన్ని శాలలు పూర్తిగా పిల్లల పుస్తకాల కోసమే ప్రత్యేకించబడ్డాయి. ఇలాటి అపూర్వ పుస్తకోత్సవం నగరంలో జరగడం ఇదే మొదటిసారి. ఈ ఉత్సవంలో మరి కొన్ని ఆకర్షణలుగా కవిసమ్మేళాలు "నాకిష్టమైన పుస్తకం"పై ప్రసంగాలు, అఖిల భారత పుస్తక ప్రచురణల సమావేశం, పుస్తక విక్రయ శిక్షణ, అనువాద పద్ధతిపై గోష్ఠి, మనం చూడని పుస్తకాలు—అనే విషయంపై ప్రసంగాలు మొదలయినవి. అనువాద పద్ధతిపై గోష్ఠిని శ్రీ నార్ల వేంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ ఉత్సవం వేలాది గ్రంథ పఠనాభిలాషులను ఆకర్షించింది. 7వ తేదీన ఉత్సవాన్ని ప్రారంభించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ పింగళి జగన్మోహన్‌రెడ్డి, అధ్యక్షత వహించినవిద్యాశాఖామాత్యులు శ్రీ ఎం. వి. కృష్ణరావు అన్నట్టు ప్రచురణకర్తలు పుస్తకాల మూల్యం సామాన్యులకు అందుబాటులో ఉండేట్టు, సంస్కృతి ప్రచార గ్రంథాలు విశేషంగా ప్రచురించేట్టు చూడడం అవసరం. చివరి దినం విద్యాశాఖా కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ ఉత్తమ శాలలకు బహుమతులు పంచిపెట్టారు. ఇండియా బుక్‌హవుస్‌శాల (న్యూఢిల్లీ), తెలుగు అకాడెమీ, ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాల ముద్రాలయం సమిష్టిగా ఏర్పాటు చేసిన శాల బహుమతులు పొందాయి. పుస్తకోత్సవం ఇంత ఘనంగా జరిగిన కీర్తి నేషనల్ బుక్ ట్రస్టు అధికారులు శ్రీయుతులు శామ్యూల్ ఇజ్రాయిల్, లోక్‌నాద్ భట్టాచార్య, సుబ్బారావు, మున్షి, శ్రీమతి మోహినీరావు, మొదలయిన వారికి, వారితో సహకరించిన గ్రంథాలయ సంస్థ అధికారులు శ్రీ ఎం. భోజరెడ్డి, శ్రీ పి. జనార్దనరెడ్డి, మొదలైనవారికీ దక్కుతుంది.

"మహావీరునినుంచి మహాత్మునివరకు" :

భగవాన్ మహావీర పంచవింశశత వార్షికోత్సవ నిర్వాహక సంఘం ఫిబ్రవరి 16న గాంధి జ్ఞాన మందిర్‌లో ఏర్పాటు చేసిన "భగవాన్ మహావీరుని నుండి మహాత్మా గాంధి వరకు" అనే గోష్ఠిని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభిస్తూ మహావీరుడు ఆ నాడు ఎన్నో దురాచారాలను ఎదుర్కొని అహింసాసత్యాల స్థాపనకు కృషి చేసిన మహావీరుడని, గాంధిజీ ఆ సత్యాహింసలను రాజకీయాలలోను ప్రవేశ పెట్టి, రాజకీయాలను క్షాళనం చేశారని అన్నారు. అధ్యక్షత వహించిన శ్రీ ఎన్. రమేశన్ (రెవిన్యూబోర్డు సభ్యుడు) తమ ప్రసంగంలో మహావీరుని బోధనలు నేటికీ ఉపాదేయాలన్నారు. 15 మంది ఈ గోష్ఠిలో పాల్గొన్నారు. డాక్టర్ హెచ్. ఎన్. ఎల్. శాస్త్రి (కేంద్ర ఆంగ్లబోధన సంస్థ) జైనమత సిద్ధాంతాలను, సంప్రదాయాన్ని వివరించారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని మహావీరుని అవతార విశేషాలు తెలిపారు. పారసీల గురువు శ్రీ మోనిచెర్‌హూవ్ జీ దస్తూర్జీ మహావీరుని బోధనలకు జరదుష్ట్రుని బోధనలకు గల సాదృశ్యం వివరించారు. డాక్టర్ వోంప్రకాశ్ గుప్త (కస్తూర్బా నిధి) శ్రీ చర్ల గణపతిశాస్త్రి మహావీరుని ఉపదేశామృతం వినిపించారు. ప్రారంభంలో గోష్ఠి సమావేశకర్త శ్రీ కె. వైద్యనాథన్ స్వాగతం చెప్పారు. మహావీర జయంతి నిర్వాహక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పారస్‌జైన్ సభ్యులకు విందు చేశారు. గోష్ఠి ఉదయం సాయంకాలం జరిగింది.

చేనేత కార్పొరేషన్ :

చేనేత వస్తువుల ఉత్పత్తి, సేకరణ, అమ్మకం క్రమంగా కొనసాగించడానికి మూడు నెలలలో చేనేత కార్పొరేషన్ నెలకొల్ప బడుతుందని మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఫిబ్రవరి 14న శాసనసభలో ప్రకటించడం చేనేత కార్మికులందరికీ సంతోషం కలిగించింది. చేనేత వస్త్రాలకు మూల స్థానాలలో ఒక్కటయిన తెలుగునాడులోనే నూలు సేకరించుకోడం, వస్త్రాలు తయారు చేయడం, వాటిని రక్షించడం, అమ్మడం మహాధ్వర మవుతున్నప్పుడు లక్షలాది చేనేత వారి కడగండ్లను గురించి చెప్పనక్కరలేదు. ఈ కార్పొరేషన్ ఆ కడగండ్లను తొలగించి మన చేనేత పరిశ్రమ కీర్తిని దిగంతాలకు చాటగలదని ఆశించవచ్చు.

"కథారంజని" ఆవిష్కరణ :

అకౌంటెంట్ జనరల్ ఆఫీసు తెలుగు సాంస్కృతిక సంఘంవారు ప్రచురించిన పది కథల సంపుటి "కథారంజని"ని డాక్టర్ దివాకర్ల వెంకటావధాని జనవరి 31న ఆ కార్యాలయం ఆడిటోరియంలో ఆవిష్కరించి కథల బాగోగులను ముచ్చటించారు.

ఉపశ్రుతి :

"మాచారా బుక్‌ట్రస్ట్‌వారి పుస్తక ప్రదర్శనోత్సవాన్ని 60 వేల మంది చూచారట. ఒక్క చివరి నాడే 11 వేల మంది చూచారట !" అన్నాను, పక్కన ఉన్న పెద్దమనిషితో. ఆయన మందహాసం చేస్తూ "జంట నగరాల జనాభా ఎంత ?" అని ప్రశ్నించాడు. కొంతసేపు ఆగి "దానిలో ఈ 60 వేలు ఎంతశాతం ? ఎంత మందికి శ్రద్ధ ఉన్నట్టు పుస్తకాలంటేమూ ?" అని నోటి లెక్కలు అడిగినట్టు ప్రశ్నలు వేశాడు.



ఈ చుక్కల వెంబడి కత్తిరించండి.

ఈ కూపన్ కత్తిరించండి. మీ పేరు, చిరునామా ఇంగ్లీషులో వ్రాసి కూపన్‌లో గల చిరునామాకు పంపండి. ఆపైన మీకు ప్రత్యేకమైన ఓ డిస్కౌంట్ వౌచర్ లభిస్తుంది. ఆ డిస్కౌంట్ వౌచరను మీ డీలర్ వద్దకు తీసుకువెళితే, అతను మీకు హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్‌ను మామూలు ఖరీదుకన్న రూ. 1.50 తక్కువకు ఇస్తాడు.

ఈ ప్రత్యేకమైన తగ్గింపు సౌకర్యం కొద్ది కాలానికే పరిమితం. అందుకే త్వరపడండి.
నేడే మీ కూపన్ పోస్ట్ చేయండి.

COUPON

To
Halo Veil of Love Talc D.O.
C/o Colgate-Palmolive (India) Pvt. Ltd.
12-A Ritchie Street, Madras 600 002.

APW


Dear Sirs,
I would like to have my Halo Veil of Love Talc discount voucher sent to:

Name ____________________

Address ____________________

____

HT.G.2 TL



ప్రాసోము

తాళ్లూరి నాగేశ్వరరావు

''మళ్లెప్పుడొస్తావురా అబ్బాయ్ ?'' అన్నాడు వెంకట్రామయ్య ఆల్ మరా తలుపులు తాళంచెవితో తీస్తూ.

''పరీక్షలైనాకనే నాన్నా !'' అన్నాడు రాంమ్మోహన్ సూట్ కేస్‌లో రెండు మెడికల్ బుక్స్ దోపుతూ.

''దేవుడి దయవల్ల పరీక్ష గట్టెక్కితే–''

''మన ఆర్థిక చిక్కులు తొలగిపోతాయ్ ! ... అంతేగానాన్నా ! తప్పకుండాను. ఫస్టు క్లాసులో ప్యాసవుతాను నాన్నా ! ప్రొఫెసర్లందరూ అలాగే ఆశీర్వదించారు. నీ కోర్కె, నాపట్టుదలా, కృషీ–అంతా దానికే నాన్నా ! నువ్వు నిశ్చింతగా ఉండు'' అన్నాడు రాంమ్మోహన్ సూట్‌కేసును పట్టుకొని.

ఆమాటలకు వెంకట్రామయ్యకు కొండంత ధైర్యం వచ్చింది. మనస్సులో మిక్కుటంగా మురిసిపోయాడు.

వెంకట్రామయ్య తల్లి వెంకటసుబ్బమ్మ అప్పుడే దీపం వెలిగించి నట్టింట పెట్టింది.

ఆల్ మరాలో తోలుసంచీలో దాచిన పన్నెండు పదిరూపాయల నోట్లనూ ఆరు అయిదు రూపాల నోట్లను తీసి, లెక్కపెట్టి, రాంమ్మోహన్ చేతిలో ఉంచాడు వెంకట్రామయ్య బరువుగా.

ఎందుకో రాంమ్మోహన్ చేతులు వొణికాయి ఆ డబ్బు అందుకోవటానికి. తండ్రి మొహం కేసి సూటిగా చూడలేకపోయాడు. తన చదువు కోసం తండ్రి ఎంత శ్రమపడుతున్నాడు ? తన మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు ?

''మినుములు అమ్మిన డబ్బులో ఇదే మిగిలిందిరా అబ్బాయ్! ఉన్న ఎకరం పొలానికి ఇంకా తాశీలు కట్టనేలేదు ... ఎట్టాగో కడతాన్లే తల తాకట్టు పెట్టైనా ! ముందు నీ చదువైపోతే, ఆనక సర్దుబాటు చేసుకోవచ్చు.'' అన్నాడు వెంకట్రామయ్య ఆల్ మరా తలుపులు మూస్తూ.

రాంమ్మోహన్ ఏం మాట్లాడలేదు, మనసులో మెరమెరలాడి పోవడం మినహాయించి. సూట్ కేస్ అందుకున్నాడు. నాయనమ్మతో 'వెళ్లొస్తాన్నాయనమ్మా ?' అని చెప్పాడు.

''బస్సుస్టాండ్‌దాకా నేనూ వస్తాన్లేరా!'' అన్నాడు వెంకట్రామయ్య.


రాంమ్మోహన్ గుంటూరు మెడికల్ కాలేజీలో ఫైనల్ ఇయర్ మెడిసిన్ చదువుతున్నాడు. నాలుగురోజులు సెలవలువస్తే, ఇంటికొచ్చాడు. సెలవలు అయిపోవడంతో మళ్లీ బయలుదేరాడు.


తండ్రీ, కొడుకూ తల చావట్లోకి వచ్చే సరికే, షావుకారు రామశేషయ్య కమతగాడు యమభటుడిలా ఎదురైనాడు. వాడ్ని చూడగానే వెంకట్రామయ్య గుండె గత్తురపడిపోయింది.

'ఎంకట్రామయ్యగోరూ ! మా అయ్యగోరు అరజంటుగా రమ్మంటుండారండీ !''


''వస్తాన్లే ! నువ్వెళ్లరా!'' అన్నాడు వెంకట్రామయ్యమొహంపక్కకుతిప్పి, ఈసడింపుగా.

ఆ మధ్యాహ్నం ఓ సారి కబురుచేశాడు







Crusher




Defibering Machine



Turbo Cleaner



Revolving Screener



Fibre Baling Press

రామశేషయ్య. పొలాన్నుంచి వస్తూ వెళ్దామనుకున్నాడు. కానీ, తీరా పొలంనుంచి బయల్దేరేసరికే బారెడు పొద్దుకంటె లేదు. ఆదరాబాదరా ఇంటి కొచ్చాడు — అబ్బాయి వెళ్లేవేళ మించుకుపోతున్నదని. ఇంతలో మళ్లీ కబురు— కొంపలు ముంచుకుపోతూన్నట్టు! వాళ్ల అవసరం వాళ్లది! ఎంక్కి ప్రాణసంకటమైతే మటుకు పిల్లి చెలగాట మాడకుండా వుంటుందా?

మునిచీకటి ముదరడంతో వీధి దీపాలు ఒక్కసారిగా వెలిగాయి.

"నాన్నా! రామశేషయ్య ఎందుకు కబురంపుతా?" అన్నాడు రాంమ్మోహన్ త్రోవలో.

"ఆఁ! ప్రోనోటు వాయిదా కొచ్చిందిలే!"

"డబ్బుకు వత్తిడి పెడుతున్నాడా?"

"అవునా అబ్బాయ్!... ఎన్నాళ్లని వూరుకుంటాడు? ఆ నోటు రాసి పన్నెండేళ్లయింది. నాలుగు సార్లు తిరగరాశాను. అయిదోసారి వాయాలి. మీ అమ్మకు జబ్బుచేసి నప్పుడు, మదనపల్లి శానిటోరియంలో చేర్పడానికి చేసిన బాకీ అప్పుడు వెయ్యిరూపాయలు. ఇప్పుడు వడ్డీలతో, అంతా కల్సి తడిసి మోపెడైంది. దాదాపుపదమూడు వేలై, గుండెమీద బండగా తయారైందిరా! ఇహ, ఆబాకీ నువ్వు తీర్చాల్సిందే! నావల్లకాదు. నారెక్కల కష్టమంతా, నీచదువుకు తోడైంది. అప్పు తీర్చడానికి మెసులుబాటు కాలేదు. పాపంలా పెరిగి పోయిందిరా అబ్బాయ్!"

"ఇంకో మూణ్ణెల్లు ఓపికపట్టునాన్నా! ఆబాకీని తీర్చే బాధ్యత నాది, నాకు ఉద్యోగమొస్తే, ఈబాకీ ఓ లెక్కలోదికాదు"

గుంటూరు బస్సు వచ్చేవరకూ, బస్సు స్టాండ్‌లో తండ్రీ, కొడుకూ ఆ బాకీని గురించి మాట్లాడు కొంటూనే ఉన్నారు. తండ్రికి కొడుకూ, కొడుక్కి తండ్రీ పరస్పరం ధైర్యాలు చెప్పుకుంటూనే వున్నారు— భవిష్యత్తుమీద ఆశను లగ్నంచేసి.

కొడుకును బస్సు ఎక్కించి, నేరుగా షావుకారు రామశేషయ్య ఇంటికి వెళ్లాడు వెంకట్రామయ్య. డాబా వసారాలో పడక కుర్చీలో కూర్చుని గుమాస్తాతో మంత్రాంగం జరుపుతున్నాడు రామశేషయ్య.

నిశ్శబ్దంగా బెంచీమీద కూర్చున్నాడు వెంకట్రామయ్య.

ప్రోనోటు

"అబ్బాయి వెళ్లాడేమిటి?" అన్నాడు రామశేషయ్య చుట్ట ముట్టిస్తూ.

"ఆఁ!... బస్సెక్కించి ఇటు వస్తున్నా. సాయంత్రమే వద్దామనుకున్నా గానీ, పొలాన పని తెమిలిందికాదు." అన్నాడు వెంకట్రామయ్య సంజాయిషీగా.


"ఈయేటితో అయిపోతుందిగా చదువు?"

"ఆఁ!..."

"మరెక్కడైనా సంబంధాలు చూస్తున్నావా వెంకట్రామయ్యా?"

"ఊహూఁ!...ఇంకా ఏంఅనుకోవటంలా!"

"అనుకొనేదేమిటి వెంకట్రామయ్యగారూ!



అదృష్టం తలుపు తడుతూ అదేవొచ్చి పడుతుంది. కుర్రవాడు బుద్ధిమంతుడు. చక్కనివాడు. కొంత్ర తక్కువైనా చదువు గొప్పది. ఫస్టుక్లాసులో ప్యాసవుతాడు. తండ్రి కష్టాలకు తరుణోపాయం చూపగల తనయుడు. మీరు 'ఊఁ!' అనండి. మూడు నిముషాల్లో ముల్లోకాలూ మెచ్చే సంబంధం తెస్తాను" అన్నాడు గుమాస్తా ఛంక లెగురవేస్తూ.

"ఇప్పుడు వాడి పెళ్లికి తొందరేమొచ్చిందిలే! షావుకారుగారూ! ఈసారి కూడా మీరు మన్నించాలి. ఒక ఏడాది గడువు విస్సించండి. మీ ప్రోనోటు బాకీ అణాపైసలతో సహా తప్పకుండా తీరుస్తాను. మా అబ్బాయి ఎక్కివస్తే, మీ అప్పు తీర్చడం కష్టంకాదు."

అన్నాడు వెంకట్రామయ్య ప్రాధేయపూర్వకంగా.

రామశేషయ్య మాట్లాడలేదు. ఇరుకైన భ్రుకుటి ముడిచి కొన్ని క్షణాలపాటు ఆలోచించాడు. షావుకారుగారు ఏమంటాడోనని వెంకట్రామయ్య బెంబేలు పడిపోయాడు.

"మళ్లీ ప్రోనోటు తిరగ రాయించమంటారా? ఓ సంవత్సరం గడువు అడుగుతున్నాడుగా వెంకట్రామయ్య!" అన్నాడు గుమాస్తా గడుసు బుర్రతో.

షావుకారుగారి మొహంకేసి ఆత్రుతగా చూశాడు వెంకట్రామయ్య.

"రాయించు" అన్నాడు రామశేషయ్య గుమాస్తాతో.

గుండెమీద కుంపటి తొలగినట్టుగా నిట్టూర్పు విడిచాడు వెంకట్రామయ్య.

వెంటనే డస్కులోంచి ప్రోనోటుతీసి, అంతకుముందే కట్టిన వడ్డీ లెక్కను మరోసారి చూసి, మొత్తం పదమూడు వేల మూడొందల అరవైక ప్రోనోటు వ్రాసి, వెంకట్రామయ్యచేత సంతకం పెట్టించాడు గుమాస్తా. నమస్కారంచేసి లేవబోయాడు వెంకట్రామయ్య 'కూర్చో? తొందరేముంది?' అన్నట్టు చేత్తో సైగ చేశాడు రామశేషయ్య.

"వెంకట్రామయ్యా! నువ్వు ఏమీ అనుకోనంటే ఓ సలహా చెబుతాను." అన్నాడు రామశేషయ్య తాపీగా.

"చెప్పండి"

"నీఅప్పు కొటప్ప కొండంతైంది. నీకున్న భూస్థితి తిండిగింజలకు సరిపోయేదే! ఉన్న పొలం పోకడ పెడితే అన్నానికి అడుక్కోవల్సిందే! ఇక మీ అబ్బాయి ప్యాసై, ఉద్యోగం చేసి, తీర్చాలన్నా ఇప్పుడిప్పుడే సాధ్యపడేదికాదు. ఈరోజుల్లో ఏముంది? ఎంత చెట్టుకంతగాలి అన్నట్టు— ఎన్నిరాళ్లు తెచ్చుకొన్నా, ఖర్చులు అంతకు రెండింతలుగా ఉన్నాయి. ఉద్యోగాలుచేసి, ఊళ్లేలి ప్రోనోటు బాకీ తీర్చడమనేది ఇసుకతో త్రాడు పేనినట్టే! ఏమంటావ్? కాబట్టి—"

"చెప్పండి"

"మీ అబ్బాయికి వెంటనే పెళ్లి చేసేయ్! పాతికో, ముప్పైవేలో కట్నం వస్తుంది. ఇటు నా ప్రోనోటు బాకీ తీరుతుంది, అటు పదీ పరకా మిగిల్తే డబ్బు అక్కరకొస్తుంది.

ఏమంటావ్ ? " అన్నాడు రామశేషయ్య చుట్ట అవతల పారవేస్తూ.

"అయ్యగారి సలహా అద్భుతంగా వుంది" అన్నాడు గుమాస్తా వంత పలుకుతూ.

వెంకట్రామయ్యకు గుప్పు కుత్తుక పడిపోయింది.

"నా సలహాలో తప్పేలేమైనా వుందా ?... ఆలోచిస్తున్నావేమిటి వెంకట్రామయ్యా !" అన్నాడు రామశేషయ్య ఉత్కంఠంగా.

"ఏం లేదు ! అబ్బాయిని అడగాలిగా !"

"అంత పిరికిగా మాట్లాడతారేం వెంకట్రామయ్యగారూ! మీరడిగితే మీ అబ్బాయి కాదంటాడా ? పరిస్థితుల ననుసరించి ప్రవర్తించడమే బ్రతకనేర్చినవాళ్ల పద్ధతి. మీ అబ్బాయి చదువుకోసం అప్పుచేశావుగానీ, మరో తప్పు చేశావా ? నిర్భయంగా అడగొచ్చు; ఒప్పించవచ్చు ! సంబంధం కూడా వేరే వెతకనక్కర్లేదు. మీ కాళ్ల దగ్గిరే కాచుక్కూచుంది మీరు 'ఊఁ!' అనడమే తరువాయి మూడోనాటికి ముడివేయవచ్చు' అన్నాడు గుమస్తా గుక్క తిప్పుకోకుండా.

" ఎక్కడా ? "

"మరెక్కడో కాదు. ఇక్కడే ! షావుకారుగారి మూడో అమ్మాయి పుత్తడి బొమ్మ. సంసారపక్షంగా చదువుకుంది. కట్నం అడగక్కర్లేదు నీ ప్రోనోటు బాకీ పోగా, పాతికేముప్పై వేలు రొక్కంకూడా వస్తుంది. బస్తీలో సొంతంగా హాస్పటల్ పెట్టుకున్నా డబ్బు సాయం చేస్తారు. ఊళ్లో అండ వుంటుంది. ఈ సంబంధం చేసుకుంటే మీ కుటుంబం పరువు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆయన పిల్చి పిల్లనిస్తానంటే, నోట్లో నువ్వుగింజ నాన్పుతావేం ? ఊఁ! అను వెంకట్రామయ్యా!" అన్నాడు గుమాస్తా గడికాళ్లు వేస్తూ.

వెంకట్రామయ్య నిలువు కళ్ళతో కూర్చుండిపోయాడు. కర్తవ్యం తోచలేదు ఒళ్లంతా చిరు చెమట పోసింది. మనస్సులో ఆలోచనలు పోవడంలేదు. నోటిమీద కాయ పడకుండా గుమాస్తా వాగుతున్నాడు; అరిచేతిలో వైకుంఠం చూపెడుతున్నాడు; భవిష్యత్తు బంగారు పంట అంటున్నాడు. షావుకారుగారితో వియ్యమందడం తనలాంటి బక్క రైతుకు వాస్తవంగా మహాభాగ్యమే ! పెద్ద కూతుర్ని కారంచేడులో ఒక షావుకారు కొడుక్కి లక్షరూపాయల కట్నంతో ఇచ్చాడు.

ప్రోనోటు

రెండో కూతుర్ని మోరంపూడి మునసబు పెద్దకొడుక్కి ఇచ్చాడు భారీ కట్నం కానుకలతో, నిజంగా వాళ్లసరసన నిలబడే స్తోమత, తాహతూ తనకు లేదు. ఒకరకంగా ఇది అబ్బాయి అదృష్టమే ! పూర్వజన్మలో చేసుకొన్న పుణ్యమే ! అయితే అబ్బాయి ఏమంటాడో !... ఏమంటాడు ? తనని కాదంటాడా ? ఇంతకాలం తాను పడిన కాయకష్టమంతా వాడి క్షేమం కోసమేగదా ! తనమాట కాదంటాడా ? వాడల్లాంటి వాడు కాదు ...

షావుకారు రామశేషయ్య నిమ్మకు నీరెత్తినట్టుగా కూర్చున్నాడు-గుమాస్తాకు వకాల్తా ఇచ్చి


మనస్సులో నిర్ణయం చేసుకొన్న తర్వాత, షావుకారు కేసి ముసి ముసి నవ్వులతో చూశాడు వెంకట్రామయ్య. ఆవలిస్తే పేగులు లెక్కించడంలో అందెవేసిన చేయి గుమాస్తా. వెంకట్రామయ్య నిర్ణయాన్ని పాములాగా వాసన పట్టాడు.

"మీ సమ్మతిని కూడా మీనోటిద్వారా వెల్లడించండిసార్ !" అన్నాడు గుమాస్తా షావుకారుతో.

"ప్రత్యేకంగా చెప్పేదేముంది ? వెంకట్రామయ్య ఒప్పుకొంటే, నేను కాదంటానా?" అన్నాడు రామశేషయ్య గంభీరంగా.

"మీతో వియ్యమందడం కంటె నాకు కావల్సిందేముంది రామశేషయ్యగారూ ! నిజంగా ఇది మా అబ్బాయి అదృష్టమే !" అన్నాడు వెంకట్రామయ్య.

"శుభస్య శీఘ్రం" అన్నాడు గుమాస్తా.



తర్వాత పదిహేను రోజులకు వెంకట్రామయ్యగారి అబ్బాయి రాంమ్మోహన్‌కూ, షావుకారు రామశేషయ్యగారి మూడో అమ్మాయి రాజేశ్వరికి అవూళ్లోనే వైభవంగా పెళ్లి జరిగింది. ఆ పెళ్లికి రాంమ్మోహన్ ఒకపట్టాన ఒప్పుకోలేదు. చదువు పూర్తి అయి, ఉద్యోగంలో చేరితేగాని పెళ్లిచేసుకోనని మకురుపట్టు పట్టాడు. అయితే, తండ్రి అదురూ, బెదురూపెట్టి, కొడుకును అంకెకు తీసుకొచ్చాడు. తండ్రిమీద గల భయమూ, భక్తితో రాంమ్మోహన్ పెళ్లికి ఒప్పుకున్నాడు.

కాని, పెళ్లిజరిగినా 'ఫలానా కట్నం' అని షావుకారు రామశేషయ్య నగదు రూపంలో వెంకట్రామయ్యకు ఏమీ ముట్టజెప్పలేదు. 'ముప్పైవేలు ఇస్తే మటుకు నువ్వెక్కడ దాస్తావు వెంకట్రామయ్యా ! ఈరోజుల్లో అంత డబ్బును కాపాడ్డానిక్కూడా అనుభవమూ, తెలివితేటలూ కావాలి. అబ్బాయి చదువు పూర్తి అయ్యాక, హాస్పటల్ పెడితే అక్కర కొస్తుంది అందాకా దానిమీద వడ్డీలు నేనే పెంచుతాను." అన్నాడు రామశేషయ్య ఓసారి.

వెంకట్రామయ్యకు నోట్లో నీళ్లు లేక ఎదురు మాట్లాడలేదు: ఇంకా ప్రోనోటు సంగతి ప్రత్యేకంగా ఏం ఎత్తుతాడు ?

పోతే, ఆ పెళ్లితో బరువూ బాధ్యతా తొలగి, ఒళ్లంతా తేలిక పడింది వెంకట్రామయ్యకు. అయితే—

ఈ వ్యవహారంలో ఎవరు తెలివిగా వ్యవహరించారు ? ఎవరిని అదృష్టం వరించింది ? మొదలైన ప్రశ్నలకు ఊళ్లోవాళ్లు తలా ఓ రకంగా సమాధానాలు చెప్పుకో సాగారు. లక్షలకు లక్షలు ఆస్తిగల షావుకారూ, అంతస్తుల ముందు అంతఃకరణలను ఖాతరు చేయని ఆ పెద్ద మనిషి, సామాజిక హోదా కోసం పడిచచ్చే రామశేషయ్య — ఏ కిటుకూ లేకుండా తల పిల్లను పేదరైతు కొడుక్కి ఇచ్చాడా ? ఇందులో ఏదో అంతర్యముంది ? అనుకున్నారు కొంతమంది. ఆ అంతర్యం తెల్సినవాళ్లు పెళ్లి అయ్యేదాకా గుట్టు చప్పుడు కానివ్వలేదు. తర్వాత అగుబ్బుగా చెప్పుకోసాగారు. అదేమంటే.

షావుకారుగారి మూడో అమ్మాయి రాజేశ్వరికి గత మూడేళ్లుగా మూర్ఛల జబ్బు ఉందనీ; దాన్ని నయం చేయించడానికి గాను ఆ పిల్లను హైదరాబాద్‌లో మేనమామ ఇంట్లో పెట్టారనీ. ఎంతమంది డాక్టర్లకు చూపెట్టినా, ఎన్ని మందులిచ్చినా, ఎంత

ఇంతకు పూర్వం ఎన్నడూ లభించని సదుపాయం!

సింగర్ సమకూర్చే మరో సదవకాశం

మీయొక్క

మెరిట్*

కుట్టు మెషీన్

ఖరీదును

3 నెలలలో చెల్లించవచ్చు

అంతేకాదు, లిస్ట్ ప్రైస్‌కు మించి ఓ పైసా కూడా చెల్లించఖ్ఖర్లేదు!

"ఇది నిజంగా విచిత్రమే"

సింగర్ వాయిదాలలో కొనే సదుపాయాన్ని సమకూరుస్తోంది.— అదనంగా ఏ మాత్రం చెల్లించే పని లేకుండా.





"నేనెంత ఆదా చేయగలనో ఊహించండి!"

దీని ఖరీదును 3 నెలలలో చెల్లించి వేస్తే మీరు ఎంత ఆదా చేయగలరో ఆలోచించండి. మీరు లిస్ట్ ప్రైస్‌కు మించి ఏమీ చెల్లించఖ్ఖర్లేదు. దీని ఖరీదును మీరు తిరిగి ఎంత త్వరగా రాబట్టగలరో ఆలోచిస్తే మీకే ఆశ్చర్యం వేస్తుంది. ఆపైన, ముందు ముందింక అంతా ఆదాయే మరి!

"అదనంగా ఓ పైసా కూడా చెల్లించఖ్ఖర్లేదు!"

మామూలుగా వాయిదా పద్ధతిలో కొంటే, ధర కొంచెం ఎక్కువగానే పడుతుంది. ఎందువలన?

మీరు చెల్లించే అదనపు సొమ్ము మీకా సౌకర్యాన్ని కల్పించేందుకు కంపెనీకయ్యే ఖర్చు మాత్రమే. అయినా పరవాలేదు. ఎందుకంటే, మీ మెరిట్ కుట్టు మెషీన్ ఖరీదును చెల్లించడంతోపాటు ఆదా కూడా చేస్తారు మరి! (ఇక మీ బట్టలకు కుట్టు కూలి చెల్లించే పని ఉండదుగా).






"ఇది చిరకాలం మన్నుతుంది!"

అవును నిజమే మరి! అయితే సింగర్ సమకూర్చే సదుపాయం కొద్ది కాలానికే పరిమితం. అందుకే త్వరపడండి. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని మీరూ వెంటనే కొనుక్కోండి. మీకు దగ్గరలోని సింగర్ షాపునుగాని డీలర్‌నుగాని సంప్రదించండి.

ప్రపంచానికే మేము కుట్టు పనినేర్పాము. ఇది లోక విదితమే.



సింగర్

* సింగర్ కంపెనీవారి ట్రేడ్‌మార్క్.

సింగర్ సూయింగ్ మెషీన్ కం. 207, డి. ఎన్. రోడ్, బొంబాయి 400 001.

CHAITRA-SM-79 TEL

డబ్బు ఖర్చుపెట్టినా అది నయం కాలేదనీ; పెళ్లి చేస్తేగానీ ఆ జబ్బు తిరుగుముఖం పట్టదని కొంతమంది సలహాలిచ్చారనీ;ఆమేరకు పెళ్లి చేయడం జరిగిందనీ, ఈ విష యాలు వెంకట్రామయ్యకు తెలియ డానికి రెండు నెలలూ, రాంమోహన్‌కు

ప్రో నో టు

తెలియడానికి మూడునెలలూ పట్టింది.

"రామశేషయ్య ఎంతమోసంచేశాడురా?" అన్నాడు వెంకట్రామయ్య కసిగా.

"ఆయన చేసిన మోసమేముంది నాన్నా ! నుదుట వ్రాయనిదే నోరు పలకదు. నువ్వు మాట ఇచ్చావు. నేను శిరసావహించాను. ఇప్పుడు అఘోరించి లాభమేముంది ? పెద్ద డాక్టర్లతో మాట్లాడి, ఆజబ్బును నేను నయం చేయిస్తాను. నువ్వు దిగులుపడకు" అన్నాడు రాంమోహన్.

మామగారింట్లో రాంమ్మోహన్ రెండు పొర్లు ప్రత్యక్షంగానే చూశాడు రాజేశ్వరికి పెద్దఎత్తున ఫిట్స్ రావడం. గుంటూరులో పెద్ద డాక్టర్లతో మాట్లాడి భార్య జబ్బు నయం చేయించడానికి వెంటనే ప్రయత్నాలు చేస్తానని రాంమ్మోహన మామగారితో అన్నాడు. ఎంతడబ్బు అయినా ఖర్చుపెడతా నని రామశేషయ్య అన్నాడు.

కాని-,

ఉగాది పండుగ వెళ్లిన మరునాడు రాంమ్మోహన్ అటు గుంటూరు వెళ్లగానే, మేడమెట్లపైన ఫిట్స్ వచ్చి పడిపోయి, కొద్దినిముషాల్లోనే రాజేశ్వరి మరణించింది అంతా ఘొల్లుమన్నారు.

ఆపైన రెండేళ్లకు రాంమ్మోహన్ మెరిట్ స్కాలర్‌షిప్‌మీద మెడిసిన్‌లో ఉన్నత విద్యకు అమెరికా వెళ్లాడు.

వెంకట్రామయ్య ఉన్న ఎకరంలోనే మామూలుగా వ్యవసాయం చేసుకొంటున్నాడు నిశ్చింతగా. ఒకరోజు సాయంకాలం షావుకారు రామశేషయ్య కబురు పెట్టగా, ఆయనింటికి వెళ్లాడు వెంకట్రామయ్య ఎందుకోనని.

డాబావసారాలో పడకకుర్చీలో రామశేషయ్య పడుకొని, చుట్ట కాల్చుకుంటూ దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. పక్కన గుమాస్తా కూడికలు, తీసివేతలతో కుస్తీ పడుతున్నాడు. వెంకట్రామయ్య నిశ్శబ్దంగా బెంచీమీద కూర్చున్నాడు.

"ఎందుకూ కబురంపావు ?" అన్నాడు వెంకట్రామయ్య పొడిగా దగ్గి.

"ఆఁ!... ఏంలేదు? ఆ ప్రోనోటు బాకీ అల్లాగే వుంది. వాయిదా దగ్గరకు వచ్చింది. పైకం ఇస్తావా, మళ్లీ ప్రోనోటురాస్తావా?" అన్నాడు షావుకారు రామశేషయ్య ఎదురుగ్గా గేటుపక్కనవున్న మందారచెట్టు పువ్వులమీద పడే ఎర్రని సాయంకాలపు ఎండనుచూస్తూ.

వెంకట్రామయ్య గుండె చెదిరిపోయింది. 'ఏ ప్రోనోటు ?' అనబోయాడు. కాని ఆ మాట గొంతులోంచి పెకలి బయటకురాలేదు.

దాదాపుమూడేళ్ల క్రితం వెంకట్రామయ్య పదమూడువేల మూడొందల అరవైరూపాయలకు వ్రాసిన ప్రోనోటును షావుకారు రామశేషయ్యకు అందించాడు గుమాస్తా.

నోరెండిపోయి, ఆ నోటు కేసి చూస్తూ ఉండిపోయాడు వెంకట్రామయ్య నిలువు కన్నులతో.

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

వి. ఏ ఆర్ పొద్దుటూరు.

యువతీయువకుల మధ్య కలిగే ప్రేమకు కారకులు ఎవరంటారు ?

వయస్సు!

డి. ఆర్. ఆర్. విజయవాడ.

అనుభవం విలువ ఎంత?

అనుభవం దారి చూపాలే గాని— దారికి అడ్డు నిలవకూడదు. అప్పుడే దానికి విలువ.

లత. ప్రకాశరెడ్డి పేట.

మీ అభిమానులలో నేనొకత్తెని. మీరు అహంభావులని నా స్నేహితురాలు . .

స్వయంశక్తిమీద పైకొచ్చిన ఎవరికేనా కాస్తంత అహంభావం ఉంటుంది— లతా. . . . నా రాతలు నేనే రాసుకుంటాను! . .

వి. ఎస్ ఎస్. ఎడపల్లి.

జీవితంలో సుఖసంతోషాలు ఎప్పుడు కల్గుతాయి?

ఆశ తక్కువ ఉన్నప్పుడు. . . . కాని ఆశకెప్పుడు అంతు ఉండదుకదా, అంచేత సంపూర్ణ సుఖసంతోషాలు ఎప్పుడు కలగవు!

ఎన్. ఆర్. ఎమ్. ద్రోణాచలం.

ప్రపంచంలో స్త్రీకి ఉన్నతస్థానం ఉందని చాలామంది స్త్రీలు తను భర్తలను బానిసలుగా చూడడం నూటికి తొంభయితొమ్మిది పాళ్ళు— నేను చూశాను.

ఎప్పుడొచ్చారు ప్రపంచ పర్యటన నుంచి?!

జి. జి. ఆర్. ఇజ్జవరం.

మీ వ్యాసాలు, కథలు చదివితే ఏ మూలనైనా రవ్వంత వరకట్నంపై వ్రాసి ఉంటుంది. మీ స్వవిషయంలో అలా జరిపించారా ?

పిచ్చి నాన్నా— స్వవిషయంలో ఏమాత్రం అలా జరిగినా దొంగకి తేలు కుట్టినట్టు— కిక్కురు మనకుండా వూరుకోనా?!

కె. ఆర్. దేవుదళ (శ్రీకాకుళం జిల్లా)

ఏమండీ, ప్రేమ గుడ్డిది అంటారు. ఎంతవరకు నిజం?

నూటికి నూరు పాళ్ళు— న్యాయంలాగే ప్రేమ కూడా పుట్టు గుడ్డి.

సి. హేచ్. బి. కడప.

రెండక్షరభ్యాసాలు నేర్చినంత మాత్రాన తమ్ముతామే మరచిపోతారు ఆడవాళ్లు ఎందుకో ?

ఇదెక్కడి అక్షరాభ్యాసం తమ్ముడూ—ఆడదానికి రెండు పుట్టుకలున్నాయి. ఒక జన్మెత్తినప్పుడు రెండోది జన్మనిచ్చినప్పుడు అక్షరాభ్యాసం మీకూ— మాకూ ఒకటే.

ఆర్. ఆర్. ఆర్. బెంగుళూరు.

దాంపత్య జీవితంపై మీ అభిప్రాయం ?

ఇచ్చి పుచ్చుకొనేది—దాంపత్య జీవితం. 'మనిద్దరం కలిసి' అన్న భావన లేని సంసారాలు— దాంపత్యాలు కావు—కేప్టివ్ రేప్.

పి. ఆర్. బి. రాజమండి.

మీ హాబీలు ఏమిటి ?

కుట్లూ అల్లికలూ కావు. వంటా వార్పూ అంతకంటేకాదు. హస్క్! బాతా కానీ!

కె. జె. ఆర్ హైద్రాబాదు.

డ్యూటీకీ బ్యూటీకీ చుక్కెదురు. అవునా!

అవును సార్, డ్యూటీలైను తిన్నన! బ్యూటీలైను వంపున!! డ్యూటీలైను ఫాలోకండి. బ్యూటీ వెంటపడి అదే వస్తుంది.

కె. జె. ఎన్. ఎమ్. హైదాబాదు.


వంద పువ్వులు వికసించనివ్వండి. వందఆలోచనలు ఆలోచించనివ్వండి. ఏమంటారు కెరాగారు ..

వద్దండానికి నేనెవరండి.

ఐ. ఆర్. ఆర్. విశాఖపట్నం.

...ప్రేమించి పెళ్లి చేసుకోవాలంటే చాలా కష్టాల నెదుర్కోవాలి. ముఖ్యంగా ఇందువలన చదువుకి ఆటంకం కల్గుతుందని భయపడుతున్నాను...

ఇంకా ఏదో ముద్దు గడవదని భయపడుతున్నా నంటావేమో ననుకున్నాను: తమ్ముడూ—ప్రేమించడానికొక్క 'కోతి' లాంటి మనసుంటే చాలదు—



ప్రశ్నావళి

ఆ ప్రేమ దిన దిన గండం దీర్ఘాయుష్షుగా బ్రతక డానికి బువ్వకావాలి. బువ్వ సంపాదించాలంటే— అటుపొలం పుట్రా వుండాలి లేదా డిగ్రీ కాగితం ఉద్యోగం యిస్తుందేమోనన్న ఆశ ఇంకా చావలేదు కనుక అదేనా వుండాలి. పోషించడానికేనా, పోషింప బడడానికేనా సిద్ధం కాని వాడు—ప్రేమించకూడదు:

పి. వి. కె. రాయచూరు.

పెళ్లి చేసుకోవాలంటే భయం వేస్తోంది. మీ లాంటి గయ్యాళి దొరుకుతుందేమోనని

భయపడకు తంబీ అందరికీ అంత అదృష్టం దొరకదు.

కె. యు. ఎస్. ఆర్. తెనాలి.

పొగడ్తలను ఎంత ఆనందంగా స్వీకరిస్తారు మీరు! ఎంత నిదానంగా ఆలోచించి చురకలంటిస్తారు— మీ మీద వచ్చే విసుర్లకు! జిందాబాద్ రామలక్ష్మిగారు,

థ్యాంక్యూ మై డియర్ సన్.... ఎంత ఆడదాన్నే అయినా— మనిషిని కూడా కదా!

డి. ఆర్. ఎస్. హైదరాబాదు.

మాట నేర్పు ఎలా వస్తుందండీ కె. రా. గారూ

మాట నేర్పరి తనానికి పదునైన నాలుక వుంటే చాలదు తమ్ముడూ, నిజాయితీ, మంచి తెలివి, సహృదయత, చతురత కూడా పుష్కలంగా వుండాలి.

జి. ఆర్. కె. పేరూరు ప్రాజెక్టు.

ప్రేమించినవారు దూరం అయితే పిచ్చివాళ్ళు కావడం.

సహజం అంటారు. అదే సహజం అయితే- ఈ రోజుల్లో ఆస్పత్రులలో రోగులకే చోటు వుండడంలేదు. ఇక పిచ్చాసుపత్రిలు పొంగి పొరలేవి కదా!!

వి. వి. వి. ఆల్. బండి ఆత్మకూరు.

ఎంతో చేయూత నిచ్చి పురుషులతో సమానంగా తీసుకెళ్తామన్నా వెనుకంజవేస్తున్న స్త్రీలపై మీ అభిప్రాయం.

మీ చేయూతకింద ఏ ఇనుప సంకెళ్లువున్నాయో... మీ కర్థంకాదు. కాళ్లకి బరువులు బిగించి 'ఎగురు భరవాలేద'న్నట్టుంది మీ చేయూత!

ఎన్. జి. ఎన్. రేపల్లె.

చెడిన స్త్రీ పతిత అంటారు. మరి చెడిన పురుషుడు?

భ్రష్టుడు! పతితుడు ఎప్పుడూ వినలేదా!

బి. ఎన్. ఆర్. పిఠాపురం.

నిజమైన గౌరవం ఎలా వస్తుంది? డబ్బు వల్లా? హోదావల్లా?

నిజమైన గౌరవం ఉన్నత స్థానం వల్ల రాదు. అది లేకపోవడంవల్ల పోదు. మనిషి దైనందిన ప్రవర్తనే— అతగాని గౌరవాగౌరవాలకి— బాట వేస్తుంది.

డాక్టర్ సలహాలు

జి. పి. ఆర్— టాటానగర్

నాకుమార్తెకు 2 సంవత్సరములు. పుట్టినపుడు బొడ్డు కోయటంలో కొంత అశ్రద్ధ జరిగిన పిదప బొడ్డు కాయలాపెరిగి ఇప్పుడు నిమ్మకాయంత పెరిగినది. దీనికి ఆపరేషన్ అవుసరమా? లేక తనంతతాను వయస్సుతో తగ్గిపోవునా?

'బొడ్డు' కోసే సమయంలో రాగల అవాంతరాల వల్ల ఇలా ఏర్పడటం, కొంతవరకు మాత్రమే! ఈ రోగాన్ని "అంబెలికల్ హెర్నియా" అంటారు. 'కడుపు'మీది గోడలలోని చిన్నరంధ్రం ద్వారా, ప్రేవులు బయటికి చొచ్చుకొని రావటమే ఈ రోగానికి, కారణం. ఆపరేషన్ చేయటం అనేది, ఇలా వున్న ప్రదేశం పరిమాణం మీద ఆధారపడి వుంటుంది. చిటికినవేలు ఈ రంధ్రంలో ప్రవేశించితే ఆపరేషన్ చేయటం అవసరం అని చెప్పవచ్చు. ఇలా కాకపోతే ప్రకృతి సిద్ధంగా తగ్గిపోయే అవకాశం ఉన్నది.

కె. జె. బి— కర్నూలు.

1968 వ సంవత్సరంలో మా స్నేహితుడికి అకస్మాత్తుగా కుడికాలుకి నెప్పివచ్చినది. 6 రోజుల తర్వాత పాదము మొత్తము నల్లబడి మోకాలివరకు స్పర్శలేకుండా ఉన్నది. డాక్టర్లు, దీనిని "ఎంబాలిక్ గాంగ్రీన్"అని నెల తర్వాత మోకాలు క్రిందభాగం తీసివేశారు.

ఈ వ్యాధి ఎందువల్ల వస్తుంది?

రక్తము కొన్ని కారణాలవల్ల గడ్డకట్టి, అలా కట్టినది రక్తముతోపాటు ప్రవహించటంవల్ల, కొన్ని రక్తనాళములలో అడ్డుపడే అవకాశం ఉన్నది. అలా జరిగినప్పుడు, ఆ రక్తనాళము సరఫరాచేసే ప్రదేశాల లోకి రక్తం చేరక, ఆ భాగం కృళ్లిపోవటాన్ని గాంగ్రీన్ అంటారు. దీనికి హాస్పిటల్‌లో చేసిన చికిత్సయే సరి అయినది.

వి. ఆర్. ఆర్— బొంబాయి.

నాకు 'హిర్సుటిజం'వుంది. దానివల్ల నాకు అందరితో కలసి తిరగాలంటే చాలా కష్టంగా వుంది. ఈ మధ్య పరీక్ష చేయించుకొంటే 'ఒ వేరియన్ ట్యూమర్' వుందని ఆపరేషన్ చెయ్యాలన్నారు. దీనికి నాకు ఏర్పడ్డ మగలక్షణాలకీ సంబంధము ఉన్నదా! ఆపరేషన్ చేస్తే తగ్గుతుందా?

హార్మోనుల ఉత్పత్తిలో కొన్ని మార్పులు ఏర్పడటంవల్ల ఇలా జరుగుతుంది. అడ్రినల్ గ్రంధులు ఎక్కువగా పనిచేయటం, పిట్యూటరీ గ్రంధి ఎక్కువగా హార్మోనులను ఉత్పత్తి చేయటం, స్త్రీల జననేంద్రియ గ్రంధులు రోగగ్రస్తమవటంవల్ల ఈ మార్పులువస్తాయి. ఆపరేషన్ చేస్తే మామూలుగా అవటానికి అవకాశం చాలా ఎక్కువ.

కె. వి. అనంతపూర్.

నోటికి కేన్సర్ వస్తే కనిపెట్టడం ఎలాగ? పూర్తిగా నయం చేయవచ్చునా?

'కేన్సర్' అనే 'పుట్టకురుపు' పేరుకు తగి

నట్టుగా 'పుట్ట' లాగా బాగా పెరిగిన తర్వాత కనపడుతుంది. ప్రథమ దశలలో 'పుండు' ఏర్పడటం— ఎన్ని మందులు వాడినా మానక పోవటం, ఆ ప్రదేశం గట్టిగా వుండటం, అడపాదడపా నెత్తురు రావటం— ఈ రోగానికి వుండే కొన్ని లక్షణాలు. నోటిలో ఏ ప్రదేశంలో నైనా ఇలా ఏర్పడవచ్చును.

డాక్టర్ సలహాలు

అలా ఉన్నప్పుడు వైద్యులు ఆ చోటు నుంచి చిన్న ముక్క తీసి (బయాప్సీ) పరీక్షించటం వల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది.

రోగ నిర్ణయం జరిగిన తర్వాత— ఎక్స్—రే థెరపీ లేక శస్త్ర చికిత్స అవసరాన్ని బట్టి వైద్యులు నిర్ణయిస్తారు. పూర్తిగా నయమవటం రోగం ఉన్న కాలపరిమితి, ప్రదేశం, చికిత్స మొదట వాటి మీద ఆధారపడి ఉంటుంది.

—డా. కె. వెంకటేశ్వరరావు

* ఉత్తరాలు *

కథలు

నేను దీపావళి కథల పోటీలో మూడవ స్థానం గెలుచుకున్న "గృహవిక్రయం" రచయితను. 17—1—75 పత్రికలో మీరు ప్రచురించిన ఫలితాలు, ఫొటోలతో వేసిన పరిచయాలు చదువుకొని చాలా సంతోషించాను. మా స్వగ్రామం అమలాపురం తాలూకాకు చెందిన వక్కలంక. అంతేకాక నావ్యవహారిక నామాన్ని ఎ. యస్. ఆర్. శర్మగా అచ్చువేశారు. కాని అది ఎ. ఆర్. ఎస్. శర్మ. వ్యాసరచన విజేతలకు నా అభినందనలు తెలుప గోరుతున్నాను.

అయ్యలసోమయాజుల రామకృష్ణశర్మ, (మాంఫీర్.)

* * *

"తీరని ఋణం"కథ చదివాక నా మనసు బాధతో పరితపించిపోయింది. ముఖ్యంగా, దేశంలో దరిద్రానికి ప్రతినిధిగా "వాడి" వర్ణన ఎంతో సమంజసంగా(బా)వుంది.

వేదుల జగన్నాథస్వామి, (భువనేశ్వర్.)

* * *

"పేరులోన ఏమి గలదు?" వ్యాసాన్ని చక్కని శైలిలో, చిక్కని ఉదాహరణలతోబాటు మంచి హాస్యాన్ని కూడా మేళవించి మాకు అందించారు. ఇనపోతే పాండవ మధ్యముడయిన భీమసేనుని దేవుని గా కొలిచి, ఆరాధిస్తారు నేపాల్ ప్రజలు అన్న విషయం మీ పత్రికలోని వ్యాసం చదివిన తరువాతనే తెలిసింది.

బులుసు కామేశ్వరావు, గుంటూరు—2

* * *

"బాబీ! బాబోయ్" కథ కడుపుబ్బ చెక్కలయ్యేలా నవ్వించింది. కథకుడి కథ బాగానే ఉంది. తరువాత 'కన్నీళ్ళు' కథ నాకెంతగానో నచ్చింది. గాని కథ చివరిలోనే రచయిత చిన్న లోపం చేశారు. ఎంతో గాఢంగా హీరోను ప్రేమించిన పార్వతి మరొకరిని వివాహం చేసుకున్నప్పటికి, తన పాత ప్రియుడికి శీలాన్ని అర్పించడానికి సిద్ధపడ్డావె. ఆఖరిని హీరోకు ఉత్తరం వ్రాసేక, చివరిలో నీ సోదరి అని రచయిత సంబోధించటం అంత సబబుగా లేదు. వారిద్దరూ స్నేహితులుగా విడిపోయి ఉండేటట్లయితే చాలా బాగుండేది. ఇటువంటి పొరపాటు మీ పత్రికలో దొర్లకూడదని నాయొక్క ప్రార్థన. సీరియల్స్ మాత్రం దీర్ఘకాలం గలవి ప్రచురించమని కోరుచున్నాను.

ఎ. వి. కృష్ణారావు, బి. కామ్ (అనకాపల్లి)

* * *

ముచ్చటయిన మూడు కథలు ఆణి ముత్యాలు "చిగురించిన జీవితం" సీరియల్ ఇంట్రెస్ట్‌గా ఆహ్లాదకరంగా ఉంది. 'సినిమా' విషయాలకు మీకు మీరే ప్రసిద్ధదిట్ట. పత్రికలలో కథలు పడాలంటే ఎంతకష్టమో మీ (మా) పత్రికలో ఆఖరుకు ఉత్తరాలు కూడా ప్రచురితం కావటం దేవుడు వరమిచ్చినట్టే లెక్క.

పత్తి శివప్రసాద్ "రవిశ్రీ" —నిర్మల్.

మినీ ఇంటర్వ్యూ

7.2.75 వారపత్రిక మినీ ఇంటర్వ్యూలో "తెలుగుసినిమాలు ఒట్టిబోర్!హీరో హీరోయిన్లు మరీముసలాళ్ళు ! హిందీలో కొత్తకొత్త తారలు వస్తున్నారు.! హిందీ సినిమాల్లో పాటలు ఎక్కువ బాగుంటాయి!"అని అంటున్న గీతగారు హిందీ సినిమాలు చూడడానికి అలవాటు పడిపోయి, అసలు తెలుగు సినిమాలు ఎప్పుడూ చూడలేనట్లుంది. గీతగారు 'పాటల'కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కన్పిస్తుంది. సినిమాలను దృష్టిలో నుంచుకొని ఒక్కసారివెనక్కి తిరిగిచూస్తే ఆ అభిప్రాయం వెళ్ళబుచ్చలేవు అని అన్పిస్తుంది.

జి. యోగీశ్వరరావు, (సెమింగూడా.)

★ అవీ - ఇవీ - అన్నీ ★

"ఓ తల్లి కథ"

శ్రీ భీమర శెట్టి నాగరాజు (విశాఖపట్నం) శ్రీ కె. యస్. యన్.రెడ్డి బ్రదర్స్ (అగనంపూడి) నిర్మాతలుగా "ఓ తల్లి కథ" అనే సామాజిక సాంఘిక చిత్రాన్ని త్వరలో ప్రారంభించ నున్నారు. విశాఖపట్టణం అనకాపల్లి, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, పరిసరప్రాంతాల్లో భారీ ఎత్తునపనిర్మించే యీ చిత్రానికి శ్రీ మానాపురం అప్పారావు, శ్రీ బి. హరినారాయణ మొదలగు ప్రముఖ దర్శకుల వద్ద సుమారు 10 సంవత్సరాలు శిక్షణ పొందిన, శ్రీ వి. రాజు కథ—స్క్రీన్‌ప్లే —వ్రాయటమే గాక, దర్శకత్వం కూడా వహిస్తున్నారు.

అనేక నాటక, నాటికలు రాసి, కేంద్ర ప్రభుత్వ బహుమతులు పొంది—"ఉత్తమ ఇల్లాలు"—'చిన్ననాటి కలలు' చిత్రాలకు సంభాషణలు—కథ సమకూర్చిన యువరచయిత శ్రీ భీశెట్టి లక్ష్మణరావు యీ చిత్రానికి కథాసంవిధానం, మాటలు రాస్తున్నారు. నిర్వహణ : బి. సింహాచలం.

వేదనాలహరి

శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి రచించిన "వేదనాలహరి" మా కార్యాలయం చేరింది. 34 పేజీలు. వెల : రెండు రూపాయలు. ప్రతులకు : రచయిత,బురుజుపేట,గద్వాల,మహబూబ్‌నగర్ జిల్లా.

శ్రీ కళ

కాకినాడ శ్రీ కళాసమాజం వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వెలువరించిన "శ్రీ కళ" ప్రత్యేక సంచిక మా కార్యాలయం చేరింది. 68 పేజీలు. ఉచిత ప్రతులకు, వివరములకు : మేనేజర్, శ్రీ కళాసమాజం. బుద్ధవరపువారివీధి, కాకినాడ—1.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

కీర్తిశేషుడైన పి. జి. వుడ్‌హవుస్

కొంతమంది రచనలు వారున్నంతకాలం కూడా వుండవు. ఎంతటి మహానుభావులైనా మనం ఎంత కోరుకున్నా మహారచయితలు కూడా మృత్యువాత తప్పించుకోలేరు. అయితే వారి రచనలు, అందులోని పాత్రలు సజీవమూర్తులై, మృత్యుంజయంగా, తర తరాల పాఠకుల నానందపరుస్తుంటాయి. 60 సంవత్సరాలు పోయిగా కోట్లకొలది పాఠకులను నవ్వించే పాత్రలను సృష్టిచేసి 93 వ ఏట కూడా "వట్టిపో"కుండా వున్న పి. జి. వుడ్‌హవుస్ అమెరికన్ పౌరసత్వం తీసుకున్నప్పటికీ, బ్రిటిష్ దేశం ఆయన్ను తనవాడిగానే స్తుతిస్తూ ఈమధ్యనే 'సర్' బిరుదాన్నిచ్చి తన్ను తాను సత్కరించుకున్నంత సంబరపడిపోయింది. ఆయన ఫిబ్రవరి 15 న, న్యూయార్క్‌లో సొంతంగా కట్టుకున్న యింట్లో భౌతికకాయాన్ని వదిలిపోయారు. అప్పటికి ఆయన రాస్తున్న 96 వ పుస్తకం మాత్రం అసంపూర్తిగా వుండిపోయింది. దాన్నెవరూ బహుశా పూర్తిచేయలేరుకూడా...వుడ్‌హవుస్‌లా ఆనందాన్ని పంచగలవాళ్లు చాలా తక్కువ మంది వుంటారు. ఆయన జీవితం, రచయితగా, జర్నలిస్టుగా సంపూర్ణమైంది. ఆ ఒక్క చివరి కథతప్ప ఆయన రాసిన కథలు అన్నీ పరిపూర్ణమైనవే నని అనుకోవటంలో తప్పులేదు.

(ఒ. వి.)

ఎక్కువ వాళ్లకు. ఈ సంగతి తెలియక నీలాటి ఆడపిల్లలంతా యువకులు కాస్త చనువుగా మాట్లాడేసరికి వాళ్లు తమని ఎంతగానో ప్రేమిస్తున్నారని భ్రమపడతారు. ఆ భ్రమలో కాలు జారటం, తరువాత జీవితాంతం చింతించటం జరుగుతుంది. ఇంకా ఆ రకంగా నువ్వు అదృష్టవంతురాలివి. కాలు జారకముందే కనువిప్పు కలిగింది" అన్నది శ్యామల.

"నువ్వు నిజంగా దేవతవు వదినా! ఇంక ఎన్నడూ నీ యిష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించను. ఆఖరికి నాపెళ్లి విషయంలో కూడా పూర్తి బాధ్యత నీదే! నువ్వు చేసుకోమన్నవాడిని—ఆఖరికి కుంటివాడైనా, గుడ్డివాడైనా సరే—కాదనకుండా చేసుకుంటాను" అంది లక్ష్మి.

"కుంటివాడినీ, గుడ్డివాడినీ చేసుకోవలసిన ఖర్మ నీకేం పట్టిందమ్మా? అన్ని విధాలా నీకు తగినవాడిని — రాజుకంటె ఉత్తముడిని యిచ్చి పెళ్లి చేస్తాము. సరేనా?" అన్నది శ్యామల.

ఎన్ని సమస్యలున్నా, ఎన్ని బాధలున్నా బాబు పెంపకంలో అన్నిటినీ మర్చిపోవటానికి ప్రయత్నించేది శ్యామల. వాడి బోసినవ్వులలో, తప్పటడుగులలో, ముద్దుమాటలలో, చిలిపిచేష్టలలో లీనమై ప్రపంచాన్నే విస్మరించింది. కాని బాబు పెద్దవుతున్న కొలదీ అతనుకూడా ఒక పెద్ద సమస్యగా తయారవసాగేడు.

వాడికి ఊహ తెలుస్తున్న కొలదీ తల్లిలో ఏదో ఒక పెద్దలోపమున్నట్లు తెలియసాగింది. తనలోటి పిల్లలందరికీ అమ్మతోపాటు నాన్నకూడా ఉండటం తనకి నాన్న లేకపోవటం వాడికెంతో బాధగాఉండేది.

ఒకరోజున "అమ్మా! నాన్నయేడి? పక్కింటి శేషుకి, ఎదురింటి డుంబుకి అందరికీ నాన్నలున్నారు. మరి నా నాన్న ఏడి?" అనడిగేసరికి శ్యామల అవాక్కయి పోయింది.

ఆమె సమాధానం చెప్పకపోవటం చూసి బాబు కాసేపు ఆలోచించి "నాన్న చచ్చిపోయేడా?" అనడిగేడు.

ఆమాట వినగానే శ్యామల ప్రాణం విలవిలలాడిపోయింది.

"తప్పు బాబూ! అలాటి మాటలనకూడదు. ముందు చెంపలు వేసుకో" అంది.

బాబు చెంపలు వేసుకున్న తరువాత "ఇప్పుడు చెప్పు. నాన్నఏడి?" అని మళ్లీ అడిగాడు.

"నాన్న ఊరువెళ్లేరు బాబూ! త్వరలో వచ్చేస్తారు" అని చెప్పింది.

కొన్నాళ్ల బాబు ఆ విషయం ఎత్తలేదు.

అహం — అనురాగం

(30వ పేజీ తరువాయి)

కాని ఒకసారి హఠాత్తుగా "నాన్న యింకా రాలేదే?" అనడిగేడు.

"వస్తారు బాబూ! తప్పకుండా వస్తారు. నువ్వు మాటిమాటికీ అలా అడిగితే రానేరారు. తెలిసిందా" అని వాడిని మందలించింది.

బాబును స్కూల్లో చేర్పించటానికి తీసుకువెళ్లింది ఒకనాడు శ్యామల.

టీచరు బాబును దగ్గరకు తీసుకుని "నీ పేరేమిటి బాబూ?" అనడిగితే.

"బాబు?" అని సమాధాన మిచ్చేడు.

"మీఅమ్మ పేరేమిటి?"

"శ్యామల"

"మీ నాన్న పేరు?"

"నాకు తెలియదు."

"రవి" శ్యామలే సమాధాన మిచ్చింది.

"మీ అమ్మ పేరు తెలుసుకాని, నాన్నపేరు తెలియదా?" అని టీచర్ నవ్వుతూ అడిగేసరికి.

"నాకు నాన్న లేడు" అని సమాధానమిచ్చేడు బాబు. శ్యామల గతుక్కుమన్నది. "తప్పు బాబూ! అలా అనకు." అని ఆమె యింకా యేమో అనబోతుండగానే బాబు అందుకుని "నాన్నని నేనెప్పుడూ చూడలేదు. నాన్న మాయింట్లో ఉండడు" అని చెప్పేడు.

శ్యామల "వాళ్ల నాన్నగారు చాలారోజులనుండి ఊళ్లో లేరండీ. అందుచేత బాబు అలా అంటున్నాడు" అంది. టీచర్ శ్యామలనీ, బాబునీ ఎగాదిగా చూసి ముఖం చిట్లించుకుంది. "చూడండీ! ఇది మర్యాదస్తుల పిల్లలకోసం నడిపిస్తున్న స్కూలు. తండ్రి ఎవరో తెలియని పిల్లలకు యిందులో స్థానం లేదు. మీరింక వెళ్లవచ్చు" అని చెప్పింది.

ఆ తరువాత యింటికి ఎలా వెళ్లిందో శ్యామలకే తెలియదు. ఇంటికి వెళ్తూనే బాబును బడబడ బాదింది. వాడు తల్లి కోపానికి కారణం తెలియక ఆమెదెబ్బలబాధకు తట్టుకోలేక "అమ్మా! నన్ను కొట్టకే. నాకు నొప్పిపుడుతోందే" అని ఏడిచేసరికి శ్యామల ఏడుస్తూ బాబును దగ్గరకి తీసుకుని గుండె కదుముకుంది.

రఘు ఐ. ఎ. ఎస్ పరీక్షలు వ్రాసిన తరువాత ఒకరోజు శ్యామల దగ్గరకు వచ్చి "వదినా! నీకొక విషయం చెప్పాలి" అన్నాడు తలవంచుకుని.

శ్యామల అతని ముఖంవంక పరిశీలనగా చూసింది. కొందరు చిన్నతనంలో ఎంత దుడుకుగా ఉంటారో వయసువచ్చిన తరువాత అంత సౌమ్యంగా ఉంటారు. రఘు అలాటివాడే! నాలుగైదేళ్లక్రితం ఉన్న పెడసరితనం యిప్పుడతనిలో యేమాత్రంలేదు. పైగా ఎంతో హుందాగా దర్జాగా ఉన్నాడు. 'అప్పుడే అతనికి కలెక్టరు కళ వచ్చింది' అనుకున్నది మనసులో.

"ఏమిటి బాబూ? చెప్పు. నాదగ్గర నీకు సంకోచమెందుకు?" అన్నది.

"నేను మా స్నేహితుడి చెల్లెలు రాధని రిజిస్టర్ మేరేజి చేసుకున్నాను" అన్నాడు.


"ఏమిటి? నాకు చెప్పకుండానా? నువ్వంత యిష్టపడిన అమ్మాయిని నేను కాదంటానా రఘూ? నామీద నీకామాత్రం నమ్మకంలేదా? ముందుగా నాకు చెప్పినట్లయితే నీ పెళ్లి చెడగొడతా ననుకున్నావా? నేనంతటి నీచురాలినని నువ్వుకూడా భావిస్తున్నావా?" అన్నది బాధగా శ్యామల.

"క్షమించు వదినా! నువ్వు పెళ్లి చెడగొడతావనే ఉద్దేశ్యం నాకు ఏమాత్రం లేదు. కాని వాళ్లది మన కులం కాదు. మా పెళ్లి ఆమె తల్లిదండ్రులకు ఏమాత్రం యిష్టం లేదు. ఆమెకు నామీద మనసుందని తెలిసి ఎలాగైనా ఆమెను బలవంతంగా తమ కులంవాడి కిచ్చి పెళ్లి చెయ్యాలని వాళ్లు మంకుపట్టు పట్టేరు. ఆ సంగతి తెలిసి ఆమె అన్నయ్యతో కలసి మా రూముకి వచ్చేసింది. నీకు చెప్పి, అట్టహాసంగా పెళ్లి ప్రయత్నాలు చేసేమంటే వాళ్లు వచ్చి రభస చెయ్యవచ్చునన్న భయంతో నా స్నేహితుడు మాకు రిజిస్ట్రార్ ఆఫీసులో పెళ్లి జరిపేడు. రిజల్ట్సు రాగానే నాకు తప్పక ఉద్యోగానికి ఆర్డర్సు వస్తాయి. అందాకా నువ్వు రాధని నీ దగ్గర..."

"నువ్వు అంతగా చెప్పాలా రఘూ? నేనే అడుగుదా మనుకుంటున్నాను నాకు చెల్లెలిని ఎప్పుడు తీసుకువస్తావు? అని. సరే అడగకుండానే తీసుకువచ్చేవు. ఇంక నాకు యింటి పని సగం తగ్గుతుంది" అన్నది శ్యామల.

ఆ రాత్రే రాధని యింటికి తీసుకువచ్చేడు రఘు. అందం, ఆకర్షణ, చదువు, సంస్కారం అన్నీ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నట్లు ఆమె ముఖం ఒక విచిత్రమైన కాంతితో మెరిసిపోతోంది. రఘు ఎంత వివేకవంతుడో అతనెన్నుకున్న భార్యని చూస్తేనే తెలిసిపోతోంది అనుకుంది శ్యామల.

[ఇంకా ఉంది]


"పశ్చాత్తాపంతో
పరితప్తమైన మగువకు
మగని అనురాగ
హృదయమే ఆలయం"
SV
శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్సు
పుట్టింటి గౌరవం
కథ - నిర్మాత:
ఎన్.వి.సుబ్బరాజు
స్క్రీన్‌ప్లే దర్శకత్వం:
పి.చంద్రశేఖరరెడ్డి B.A.,
మాటలు: మోదుకూరి జాన్సన్ B.A.B.L. * సంగీతం: సత్యం • ఫొటోగ్రఫీ: వి.వి.ఆర్.చౌదరి
కళ: బి.చలం • ఎడిటింగ్: నాయని మహేశ్వరరావు • అన్నపూర్ణా ఫిలిమ్సు
RamaRao Arts
ANNAPURNA